# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 322 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, మంగళవారం 06-01-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,





దమ్ముంటే జడ్పీ ఎన్నికలు పెట్టాలి.. సీఎం రేవంత్ రెడ్డికి ఎర్రబెల్లి దయాకర్‌రావు సవాలు



పార్టీ కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికి అవకాశాలు: నాగబాబు

## పీవోకేని భారత్‌లో విలీనం చేయాలి

పాక్ ఆక్రమించిన భాగాలుంద
ఇండియాలో విలీనం కావాలన్న బ్లాక్‌మన్

1992లోనే ఆర్టికల్ 370ని రద్దు
చేయాల్సి ఉందని వ్యాఖ్య

పీవోకేలో పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని
ప్రోత్సహిస్తోందని మండిపాటు



బ్రిటన్ కన్జర్వేటివ్ పార్టీ సీనియర్ ఎంపీ బాబ్ బ్లాక్‌మన్ జమ్మూకశ్మీర్ విషయంలో భారత్‌కు పూర్తి మద్దతు ప్రకటిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. జైపూర్‌లోని కాన్‌స్టిట్యూషనల్ క్లబ్‌లో జరిగిన హై-టీ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, పాకిస్థాన్ జమ్మూ కశ్మీర్ నుంచి ఆక్రమించిన ప్రాంతాల మిగతా 2లో

## సహకరించకపోతే టారిఫ్‌ల మోత

రష్యా చమురు విషయంలో
భారత్‌కు ట్రంప్ హెచ్చరిక

భారత్‌తో వాణిజ్య చర్చలతో
ఈ అంశాన్ని ముడిపెట్టిన ట్రంప్

మోదీ హామీ ఇచ్చారన్న వాదనను గతంలోనేఖండించిన భారత్



భారత్‌తో వాణిజ్య సంబంధాల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా చమురు విషయంలో సహకరించకపోతే, భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై టారిఫ్‌లు పెంచే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఓ బహిరంగ సభలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ తన కథనంలో పేర్కొంది.రష్యా చమురు విషయంలో భారత్ మాకు సహాయం చేయకపోతే, మేము వారిపై టారిఫ్‌లు పెంచగలం మిగతా 2లో

### పోలవరం-నల్లమల్లసాగర్ ప్రాజెక్ట్‌పై

## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు..

**మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకుని అవకాశం**

పోలవరం-నల్లమల్లసాగర్ ప్రాజెక్ట్ విషయంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు.

ప్రాజెక్ట్‌పై మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునేందుకు ప్రయత్నించండి అంటూ ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సూచించారు.




పోలవరం-నల్లమల్లసాగర్ ప్రాజెక్ట్ విషయంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

### పునరావాసం, భూసేకరణ కోసం

## సుమారు రూ.960 కోట్ల ఖర్చు

**కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సహకారం, కృషి నాకు గుర్తుంది'**

విశాఖపట్నంలో కొత్తగా నిర్మించిన భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో తొలి విమానం ల్యాండింగ్ కావడంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

విమానాశ్రయం ఏర్పాటు కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే అనుమతులు సాధించడంతో పాటు ప్రధాన పనుల్లో గణనీయమైన భాగం అప్పుడే పూర్తయిందన్నారు.



విశాఖపట్నంలో కొత్తగా నిర్మించిన భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో తొలి విమానం ల్యాండింగ్ కావడంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మిగతా 2లో

## మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ రెచ్చగొడుతున్న బీఆర్ఎస్ నేతలు



- ఆంధ్రప్రదేశ్ నీళ్ల దోపిడి చేస్తుందంటూ మళ్లీ తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలపై పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి మండిపడ్డారు.
- నీళ్ల వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు.
- కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించిన తర్వాతే తెలంగాణకు నీళ్లు వచ్చినట్లు మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారంటూ వ్యంగ్యంగా అన్నారు.

ఆంధ్రప్రదేశ్ నీళ్ల దోపిడి చేస్తుందంటూ మళ్లీ తెలంగాణ సెంటిమెంట్‌ను మిగతా 2లో

### నల్లమల సాగర్ లింక్‌ను

## ఆపాల్సిందే

- గోదావరి నీటి వాటాలో తెలంగాణ ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది.
- గోదావరిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టు విస్తరణ పనులను అడ్డుకునేందుకు న్యాయపోరాటాన్ని ఉధృతం చేసింది.
- ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్ విచారణకు రానుంది.
- ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ముంబైలో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.
- సుప్రీంకోర్టులో ప్రభుత్వం తరపున గట్టిగా వాదనలు వినిపించాలని, ఏపీ సర్కారు నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న పనులను కోర్టుకు వివరించాలని న్యాయ నిపుణులకు సీఎం సూచించారు.
- ఇరిగేషన్ శాఖ అధికారులు కూడా అవసరమైన అన్ని సాంకేతిక ఆధారాలతో సిద్ధంగా ఉండాలన్నారు.
- పోలవరం నుంచి బనకచర్ల లేదా నల్లమల సాగర్‌కు లింక్ చేసేందుకు ఏపీ చేపడుతున్న అనుమతుల్లేని విస్తరణ పనులను తక్షణమే నిలిపివేయాలని రిట్ పిటిషన్‌లో ప్రభుత్వం కోరింది.

**సుప్రీంకోర్టులో సమర్థ వాదనలు వినిపించండి**

**సీడబ్ల్యూసీ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఏపీ డీపీఆర్ తయారు చేస్తోంది**

**ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవు**

**పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథరిటీని ఆదేశించాలి**




గోదావరి నీటి వాటాలో తెలంగాణ ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. గోదావరిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టు విస్తరణ పనులను అడ్డుకునేందుకు మిగతా 2లో

### ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో అందరూ

## కలిసికట్టుగా పనిచేశారు

మండలిలో కవిత కంటతడి

అవమానించి పార్టీలో నుంచి గెంటేశారంటూ భావోద్వేగం

బీఆర్ఎస్ లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని ఆరోపణ

అవినీతిని ప్రశ్నించినందుకు తనను వేధించారని మండిపడ్డ కవిత



ఉద్యమ ద్రోహులంతా బీఆర్ఎస్ పార్టీలో చేరారంటూ ఎమ్మెల్సీ కవిత సంచలనాత్మక వ్యాఖ్యలు చేశారు. శాసన మండలిలో ప్రసంగించిన అనంతరం ఆమె గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లి నివాళు లర్పించారు.అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో అందరూ కలిసికట్టుగా పనిచేశారని, అధికారం వచ్చాక అసలైన ఉద్యమకారులను బీఆర్ఎస్ నుంచి అన్యాయంగా బయటకు పంపారని విమర్శించారు. తనపై కొందరు కక్షకట్టి కట్టడి చేశారని, రాజకీయంగా ఎదగకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిదిన్నరేళ్లలో 14 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టి అందులో రూ.12 లక్షల కోట్లు ఖర్చు చేస్తే 1.89 లక్షల కోట్లు కేవలం నీటి పారుదల రంగానికి వినియోగించారని ఫైర్ అయ్యారు. పదేళ్లు అధికారంలో ఉండి మిగతా 2లో

## రైతులు వ్యాపారులుగా మారాలి



- వ్యవసాయం చేస్తున్నాం.. పంట పండిస్తున్నాం అన్నంత వరకే కాదు.. రైతులు వ్యాపారులుగా మారాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు రైతులకు పిలుపునిచ్చారు.
- గుంటూరు జిల్లాలోని వట్టిచెరుకూరులో సోమవారం జరిగిన రైతు నేస్తం ఫౌండేషన్ దశమ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు. మిగతా 2లో

### ఏపీ ప్రయోజనాలను

## చంద్రబాబు తాకట్టు పెట్టారు'




- రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేయడం ద్వారా.. సీఎం చంద్రబాబు రాయలసీమకు మరణశాసనం రాస్తున్నారని వైఎస్సార్‌సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్ రెడ్డి ధ్వజమెత్తారు.
- తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి మాటలతో చంద్రబాబు ద్రోహం బయటపడిందని ఆయన తేల్చి చెప్పారు.

హైదరాబాద్: రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేయడం ద్వారా.. సీఎం చంద్రబాబు రాయలసీమకు మిగతా 2లో

### తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు వద్దు...

## సమైక్యత అవసరం

- తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు.
- దీనికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు.
- తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలంటే... మనలో ఐకమత్యంగా ఉండాలని చెప్పుకొచ్చారు.
- తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలున్నా... తెలుగే మాతృభాష అని తెలిపారు.
- రెండు రాష్ట్రాలు కలిసి ఉంటే ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.
- ఎన్టీఆర్ సీఎం అయ్యాకే... సాగర్ జలాలను ఉపయోగించుకునేలా ఎస్ఎల్బీసీ, ఎస్ఎర్బీసీ ప్రాజెక్టులు తెచ్చారని ప్రస్తావించారు.
- గుంటూరు జిల్లాలో జరిగిన తెలుగు మహాసభలో పాల్గొని ప్రసంగించారు సీఎం చంద్రబాబు.కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను తాను పూర్తి చేశానని స్పష్టం చేశారు.

**దేశంలో ఏ భాష ఎక్కువా, తక్కువ కాదు**

**రెండు రాష్ట్రాలు కలిసి ఉంటే ఎన్నో సమస్యలకు పరిష్కారం**

**ప్రపంచంలో తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలి**

తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రపంచంలో తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలని వ్యాఖ్యానించారు. దీనికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. తెలుగు జాతి నెంబర్ వన్‌గా



ఉండాలంటే... మిగతా 2లో

### భోగాపురం ఎయిర్‌పోర్టుకు కర్త, కర్మ, క్రియ చంద్రబాబే...

### జగన్ ఆ క్రెడిట్ కొట్టేయాలనుకోవడం హాస్యాస్పదం




- భోగాపురం క్రెడిట్ జగన్‌ది కాదు.. చంద్రబాబుదన్న టీడీపీ ఎంపీ
- భోగాపురంపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని వైసీపీకి సవాల్
- గతంలో ఎగతాళి చేసి ఇప్పుడు క్రెడిట్ కోసం పాకులాడుతున్నారని ఎద్దేవా
- అవినీతి, విధ్వంసమే జగన్‌కు ఉన్న క్రెడిట్ అని తీవ్ర వ్యాఖ్యలు మిగతా 2లో

అఖండ భూమి

మంగళవారం 06-01-2026

# నల్లమల సాగర్ లింక్‌ను ఆపాల్సిందే

న్యాయపోరాటాన్ని ఉధృతం చేసింది. ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్ విచారణకు రానుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం ముంబైలో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సుప్రీంకోర్టులో ప్రభుత్వం తరపున గట్టిగా వాదనలు వినిపించాలని, ఏపీ సర్కారు నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న పనులను కోర్టుకు వివరించాలని న్యాయ నిపుణులకు సీఎం సూచించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు కూడా అవసరమైన అన్ని సాంకేతిక ఆధారాలతో సిద్ధంగా ఉండాలన్నారు. కాగా, పోలవరం నుంచి బనకచర్ల లేదా నల్లమల సాగర్‌కు లింక్ చేసేందుకు ఏపీ చేపడుతున్న అనుమతుల్లేని విస్తరణ పనులను తక్షణమే నిలిపివేయాలని రిట్ పిటిషన్‌లో ప్రభుత్వం కోరింది. మొదట ఆమోదించిన డిజైన్ మేరకు మాత్రమే పోలవరం పనులు ఉండాలని, స్వరూపాన్ని మార్చి విస్తరణ పనులు చేపట్టడం చట్టవిరుద్ధమని స్పష్టం చేసింది. తెలంగాణ అభ్యంతరాలను పట్టించుకోకుండా నల్లమల సాగర్ 'ప్రీ ఫీజిబిలిటీ' రిపోర్టులను కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సరికాదని పేర్కొంది. కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ), గోదావరి బోర్డుకు దీనిపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరింది. సీడబ్ల్యూసీ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఏపీ డీపీఆర్ తయారు చేస్తోందని, దీనికి ఎలాంటి పర్యావరణ అనుమతులు ఇవ్వకూడదని, అలాగే కేంద్రం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం అందకుండా ఆదేశాలివ్వాలని సుప్రీంకోర్టును అభ్యర్థించింది. కాగా, ముంబైలో సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్నారు.నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై విచారణ ప్రారంభమైంది. తెలంగాణ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపిస్తున్నారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేనందున ప్రాజెక్టు పనులు ఆపాలని.. ఆ మేరకు ఆర్డర్స్ ఇవ్వాలని సుప్రీంకోర్టును తెలంగాణ ప్రభుత్వం కోరింది. పోలవరం ప్రాజెక్టు నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ లేదా నల్లమల సాగర్ జలాశయానికి లింక్ చేసేలా గోదావరిపై ఏపీ ప్రాజెక్టు చేపడుతోందని ఆరోపించింది. ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని, పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథరిటీని ఆదేశించాలని సుప్రీం ధర్మాసనాన్ని టి సర్కార్ అభ్యర్థించింది.కేంద్రం అనుమతించిన మేరకే పోలవరం ప్రాజెక్టు స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్ట విరుద్ధమని పిటీషఅబశ్రీశ్రీన్‌లో తెలంగాణ సర్కార్ పేర్కొంది. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమలసాగర్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సమంజసం కాదని తెలంగాణ వాదించింది. ఈ ప్రాజెక్టుపై తదుపరి చర్యలు చేపట్టరాదంటూ జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జల సంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రిట్ పిటిషన్‌లో తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థించింది.బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టును నిలిపివేయాలని పిటిషన్‌లో కోరింది. గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా నల్లమల్ల సాగర్‌కు తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును ప్రతిపాదించిందని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది. ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని ఇదివరకే కేంద్ర జలశక్తి శాఖకు, జల వనరుల సంఘానికి తెలంగాణ ప్రభుత్వం లేఖ కూడా రాసింది. అయినప్పటికీ పోలవరం-నల్లమలసాగర్ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింక్ ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని సుప్రీంకోర్టును టీ సర్కార్ కోరింది.

## పీవోకేని భారత్‌లో విలీనం చేయాలి

(పీవోకే)ను భారత్‌లో విలీనం చేయాలని స్పష్టం చేశారు. గతంలోనూ పాకిస్తాన్ ఆక్రమణను వ్యతిరేకించానని, ఎప్పటికీ వ్యతిరేకిస్తూనే ఉంటానని ఆయన అన్నారు.ఆర్టికల్ 370ని మోదీ ప్రభుత్వం రద్దు చేయడాన్ని కూడా ఆయన సమర్థించారు. దీన్ని ఇప్పుడు కాకుండా 1992లోనే చేపట్టాల్సిందని అభిప్రాయపడ్డారు. కశ్మీరీ పండితుల వలసల సమయంలోనే ఈ నిర్ణయం తీసుకొని ఉంటే బాగుండేదని ఆయన పేర్కొన్నారు. పీవోకేలో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని, ఇది సరైన చర్య కాదని హెచ్చరించారు.గతేడాది పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన బ్లాక్‌మన్, ఆ దాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను సమర్థించారు. కొన్నేళ్లుగా జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు మెరుగుపడుతున్నాయని, శాంతి నెలకొన్నట్లు భావిస్తున్నానని, కానీ పహల్గాం దాడితో ఉగ్ర సమస్య మళ్లీ వెలుగులోకి వచ్చిందని ఆయన అన్నారు. సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని విస్తరిస్తే ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనకు దారి తీస్తుందని పాకిస్తాన్‌ను హెచ్చరించారు. బాబ్ బ్లాక్‌మన్ గతంలోనూ కశ్మీర్ విషయంలో భారత్ అనుకూలంగా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## సహకరించకపోతే టారిఫ్‌ల మోత

అని ట్రంప్ అన్నట్లు రాయిటర్స్ తెలిపింది. ఇరు దేశాల మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలతో ఈ అంశాన్ని ఆయన ముడిపెట్టారు. ట్రంప్ తాజా వ్యాఖ్యలతో భారత్-రష్యా ఇంధన సంబంధాల చుట్టూ నెలకొన్న ఉద్రిక్తతలు మళ్లీ తెరపైకి వచ్చాయి.గతంలో కూడా రష్యా నుంచి చమురు కొనుగోలును నిలిపివేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ తనకు హామీ ఇచ్చారని ట్రంప్ ప్రకటించారు. అయితే, ట్రంప్ వాదనలను భారత ప్రభుత్వం అప్పట్లోనే తోసిపుచ్చింది. ప్రధాని మోదీ, ట్రంప్ మధ్య అలాంటి చర్చ ఏదీ జరగలేదని స్పష్టం చేసింది. ఇప్పుడు మరోసారి ట్రంప్ ఇదే అంశాన్ని ప్రస్తావించడం గమనార్హం.

## మళ్లీ తెలంగాణ సెంటిమెంట్
## రెచ్చగొడుతున్న బీఆర్ఎస్ నేతలు

రెచ్చగొడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలపై పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తూర్పు జగ్గారెడ్డి మాట్లాడుతూ నీళ్ల వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన తర్వాతే తెలంగాణకు నీళ్లు వచ్చినట్లు మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారంటూ వ్యంగ్యంగా అన్నారు. కాళేశ్వరం వల్లే తెలంగాణ ప్రజలు నీళ్లు తాగుతున్నారని ప్రచారం చేశారని బీఆర్ఎస్ అగ్రనేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మీ పాలనలో అసలు ఎన్ని ప్రాజెక్టులు నిర్మించారని బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. కృష్ణా జలాలపై సీఎం రేవంత్, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వాస్తవాలు మాట్లాడారని పేర్కొన్నారు. మాజీ ప్రధాని నెహ్రూ హయాంలో నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్మాణం జరిగిందని జగ్గారెడ్డి గుర్తు చేశారు. ఇక సింగూరు, మంజీరా డ్యామ్‌లు సైతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిర్మించారని వివరించారు.హైదరాబాద్ మహానగర ప్రజలకు సింగూరు, మంజీరా డ్యామ్‌ల ద్వారా తాగునీరు అందుతుందని జగ్గారెడ్డి తెలిపారు. సింగూరు, మంజీరా డ్యామ్ నీళ్లు తాగలేదని చెప్పగలరా? అంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. 2014లో కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టులు పూర్తి చేయాలని.. నాటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంపత్ కోరితే వారిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. కృష్ణానదిపై పెండింగ్ ప్రాజెక్టులు నిర్మించాలని ఆ పదేళ్లలో మీకు గుర్తు రాలేదా? అంటూ బీఆర్ఎస్ అగ్రనేతల్లో ఒకరైన హరీశ్ రావును టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి బల్ల గుద్ది మరీ ప్రశ్నించారు.

## రైతులు వ్యాపారులుగా మారాలి

వ్యవసాయం చేస్తున్నాం.. పంట పండిస్తున్నాం అన్నంత వరకే కాదు.. రైతులు వ్యాపారులుగా మారాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు రైతులకు పిలుపునిచ్చారు.గుంటూరు జిల్లాలోని వట్టిచెరుకూరులో సోమవారం జరిగిన రైతు నేస్తం ఫౌండేషన్ దశమ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత పది సంవత్సరాలుగా రైతు నేస్తం ఫౌండేషన్ ను విజయవంతంగా నిర్వహిస్తున్న యడ్లపల్లి వెంకటేశ్వర రావుకు, కార్యక్రమానికి విచ్చేసిన అన్నదాతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ ఇదే వేదిక నుంచి విత్తన మొక్కలను కూడా పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇక్కడి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి, వారు అనుసరిస్తున్న సంప్రదాయ ప్రకృతిసేద్యం పద్ధతులను తెలుసుకుని ఆనందించానని పేర్కొన్నారు. సంప్రదాయ వ్యవసాయ పద్ధతులను ఆధునిక మార్గంలో రైతుల వద్దకు చేర్చి అవగాహన కల్పించడంతో పాటు, ఏటా రైతునేస్తం అవార్డులతో ప్రోత్సహిస్తున్న వెంకటేశ్వరరావు అభినందనీయులు అన్నారు. 2023ను ప్రపంచం సిరిధాన్యాల ఏడాదిగా గుర్తించిందని గుర్తు చేశారు. అంతకు ముందు నుంచే రైతు నేస్తం, సిరిధాన్యాల పట్ల అవగాహన కల్పించేందుకు చేసిన కృషి ఈ సందర్భంగా ప్రస్తావనీయమైనదని అన్నారు.

## భోగాపురం ఎయిర్‌పోర్టుకు కర్త, కర్మ, క్రియ చంద్రబాబే...
## జగన్ ఆ క్రెడిట్ కొట్టేయాలనుకోవడం హాస్యాస్పదం

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి కర్త, కర్మ, క్రియ అన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబేనని, అలాంటిది ఆ క్రెడిట్ తనదేనని జగన్ చెప్పుకోవడం అత్యంత హాస్యాస్పదంగా ఉందని విజయనగరం టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్రంగా విమర్శించారు. కేవలం కొబ్బరికాయ కొట్టగానే క్రెడిట్ వచ్చేయదని జగన్ గ్రహించాలని హితవు పలికారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014-19 మధ్య చంద్రబాబు భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేస్తే, ఆ తర్వాత ఐదేళ్లపాటు జగన్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును పూర్తిగా మూలన పడేసిందని అప్పలనాయుడు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం 18 నెలల్లోనే ప్రధాని మోదీ సహకారంతో 95 శాతం పనులు పూర్తి చేసిందని, జనవరి 4న తొలి విమానం ల్యాండ్ అయిందని గుర్తుచేశారు. మరో ఐదారు నెలల్లో, జూన్ నాటికి విమానాశ్రయాన్ని పూర్తిస్థాయిలో ప్రజలకు అంకితం చేయనున్న తరుణంలో, జగన్ ట్వీట్ చేసి క్రెడిట్ తీసుకోవాలని చూడటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయంపై గూడుపువలస, భోగాపురం, పులివెందుల లేదా రాష్ట్రంలో ఎక్కడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, వైసీపీ నేతలు సిద్ధమా? అని ఆయన సవాల్ విసిరారు. ఎవరి హయాంలో అనుమతులు వచ్చాయి, ఎవరు పనులను ఆటంకపరిచారో తేల్చుకుందామన్నారు.

## ఏపీ ప్రయోజనాలను చంద్రబాబు తాకట్టు పెట్టారు'

మరణశాసనం రాస్తున్నారని వైఎస్సార్‌సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి మాటలతో చంద్రబాబు ద్రోహం బయటపడిందని ఆయన తేల్చి చెప్పారు. హైదరాబాద్ లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.. కేవలం స్వప్రయోజనాల కోసమే రాయలసీమ లిఫ్ట్ స్కీమ్‌కి చంద్రబాబు మంగళం పాడారని మండిపడ్డారు. శాసనసభ సాక్షిగా తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలే ఇందుకు నిదర్శనమని తేల్చిచెప్పారు. చంద్రబాబు తప్పుకి నిష్కృతి లేదని ధ్వజమెత్తారు. కేవలం స్వప్రయోజనాల కోసమే పర్యావరణ అనుమతులు లేవన్న సాకుతో చంద్రబాబే రాయలసీమ లిఫ్ట ఇరిగేషన్ స్కీమ్ నిలిపివేశాడని స్పష్టం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న ప్రతిసారీ ఏపీకి నీటి గండమేనన్న శ్రీకాంత్ రెడ్డి, ఏపీ ప్రజల ప్రయోజనాలను కాపాడ్డంలో విఫలమయ్యారని తేల్చి చెప్పారు. తక్షణమే రాయలసీమ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన ఆయన.. రాయలసీమను ఎడారిగా మార్చే కుట్రకు పాల్పడవద్దని హెచ్చరించారు. రాయలసీమ ప్రాంత అభివృద్ధిపై చంద్రబాబు మొదటి నుంచీ వ్యతిరేకత కనబరుస్తున్నాడు.

## దమ్ముంటే జడ్పీ ఎన్నికలు పెట్టాలి..
## సీఎం రేవంత్ రెడ్డికి ఎర్రబెల్లి దయాకర్‌రావు సవాలు

దమ్ముంటే జిల్లా పరిషత్ ఎన్నికలు పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సవాలు విసిరారు. అప్పుడే కేసీఆర్ పాలన బాగుందో, రేవంత్ పాలన బాగుందో తేలిపోతుందని స్పష్టం చేశారు.జనగామలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో పెంబర్తి నుంచి జనగామ చౌరస్తా మీదుగా సూర్యాపేట రోడ్డులోని భ్రమరాంబ కన్వెన్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తారు. అనంతరం కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లతో కేటీఆర్ ఆత్మీయ సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏర్పాట్లను సోమవారం నాడు ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 50 శాతానికిపైగా సర్పంచ్‌లను గెలుచుకున్నామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల డైవర్షన్ కోసమే కేసీఆర్, హరీశ్‌రావుపై విమర్శలు చేస్తున్నారని ఎర్రబెల్లి దయాకర్‌రావు మండిపడ్డారు.

## పార్టీ కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికి అవకాశాలు: నాగబాబు

గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టిన గొప్ప నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అని ఎమ్మెల్సీ నాగబాబు అభివర్ణించారు. రాష్ట్రంలో 24వ స్థానంలో ఉన్న పంచాయతీరాజ్ శాఖను పవన్ కల్యాణ్.. మొదటి స్థానంలోకి తీసుకు వచ్చారని వివరించారు. పార్టీ కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికి అవకాశాలు వస్తాయని జనసేన ఎమ్మెల్సీ, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి. నాగబాబు స్పష్టం చేశారు. సోమవారం రాజధాని అమరావతిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎన్ఆర్ఐ జనసేన శ్రేణులతో నాగబాబు వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ.. గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టిన గొప్ప నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అని అభివర్ణించారు.రాష్ట్రంలో 24వ స్థానంలో ఉన్న పంచాయతీరాజ్ శాఖను పవన్ కల్యాణ్.. మొదటి స్థానంలోకి తీసుకు వచ్చారని వివరించారు. కూటమి కలకాలం కలిసి ఉండాలని ప్రజలు భావిస్తు?న్నారని తెలిపారు. అందరం కలిసిమెలిసి రాష్ట్రాభివృద్ధి కోసం పని చేద్దామంటూ ప్రజలకు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగబాబు పిలుపునిచ్చారు.

# తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు వద్దు... సమైక్యత అవసరం

మనలో ఐకమత్యంగా ఉండాలని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలున్నా... తెలుగే మాతృభాష అని తెలిపారు. రెండు రాష్ట్రాలు కలిసి ఉంటే ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ సీఎం అయ్యాకే... సాగర్ జలాలను ఉపయోగించుకునేలా ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులు తెచ్చారని ప్రస్తావించారు. గుంటూరు జిల్లాలో జరిగిన తెలుగు మహాసభలో పాల్గొని ప్రసంగించారు సీఎం చంద్రబాబు.కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను తాను పూర్తి చేశానని స్పష్టం చేశారు. కృష్ణా డెల్టా మోడరైజేషన్ పేరుతో నీటిని పొదుపు చేసి... ఆ నీటిని తెలంగాణకు కేటాయించి బీమా లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేశామని వెల్లడించారు. గోదావరి నదిపై గుత్ప, అలీసాగర్, దేవాదుల ఎత్తిపోతల వంటి పథకాలను చేపట్టామని వివరించారు. ఆంధ్ర ప్రాంతంలో చాగల్‌నాడు, పుష్కర, తాటిపూడి వంటి లిఫ్ట్ ప్రాజెక్టులు తీసుకువచ్చామని తెలిపారు. పట్టిసీమ ప్రాజెక్టుతో కృష్ణా డెల్టాకు నీరిచ్చామని అన్నారు. విభజన తర్వాత కేంద్ర ప్రభుత్వం పోలవరానికి ప్రత్యేక నిధులిచ్చిందని వివరించారు, ప్రత్యేక చట్టం రూపొందించిందని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.గతేడాది సుమారు కృష్ణా, గోదావరి నదుల నుంచి 6,282 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి నీళ్లు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. గోదావరి నీళ్లను తెలంగాణ వాడుకున్నా తాను ఏనాడు అడ్డు చెప్పలేదని స్పష్టం చేశారు. విభజన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా అభ్యంతరం చెప్పలేదని అన్నారు. ప్రతి ఏడాది గోదావరి నుంచి సముద్రంలోకి మూడువేల టీఎంసీల నీళ్లు వృథగా పోతున్నాయని చెప్పుకొచ్చారు. కృష్ణా-గోదావరి నదులు అనుసంధానం జరుగుతుందని వెల్లడించారు. ఏపీలోని నదులన్నింటినీ అనుసంధానించాలని సూచించారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని అన్నారు. ఇది రాజకీయ వేదిక కాదు కాబట్టి... అన్ని మాట్లాడటం లేదని అన్నారు..ఐక్యత గురించే తాను మాట్లాడతానని చెప్పుకొచ్చారు. నీటి విషయంలోనైనా, సహకారం విషయంలోనైనా తెలుగువారంతా కలిసి ఉండాలని సూచించారు సీఎం చంద్రబాబు.కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినప్పుడు తాను అడ్డుపడలేదని అన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు కాదు.. సమైక్యత అవసరమని చెప్పుకొచ్చారు. నీటి విషయంతో పాటు ఇతర అంశాల్లో తెలుగువారు కలిసే ఉండాలని సూచించారు. గంగా-కావేరి కలవాలని.. దేశంలో నీటి సమస్య పూర్తిగా తీరాలని.. అదే తన కోరిక అని చెప్పుకొచ్చారు. గోదావరి-పెన్నా నదుల అనుసంధానం కావాలని అన్నారు. గోదావరి నీటిని తెలంగాణ వాడుకుంటే ఎప్పుడూ అడ్డుచెప్పలేదని వ్యాఖ్యానించారు. కృష్ణా డెల్టా అభివృద్ధి పేరుతో నీటిని తెలంగాణకు అందించామని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో తన హయాంలో.. తెలంగాణలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు చేపట్టామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.మాతృభాష మన మూలాలకు, మన సంస్కృతికి ప్రతీక అని, ప్రపంచంతో పోటీ పడేందుకు ఆంగ్లం అవసరమే అయినప్పటికీ మాతృభాషను విస్మరిస్తే మన ఉనికినే కోల్పోయినట్లు అవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజమండ్రిలో తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన ప్రకటన చేశారు. గుంటూరులోని శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక నగరంలో మూడు రోజులుగా జరుగుతున్న మూడో ప్రపంచ తెలుగు మహాసభల ముగింపు వేడుకల్లో సోమవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "సంక్రాంతి కంటే ముందు వచ్చిన పండుగ ఈ ప్రపంచ తెలుగు మహాసభలు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు పేరును ఈ వేదికకు పెట్టడం చాలా సంతోషంగా ఉంది" అని పేర్కొన్నారు. తెలుగు భాషకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, దేశంలో వందలాది భాషలు ఉన్నప్పటికీ ప్రాచీన హోదా పొందిన ఆరు భాషల్లో తెలుగు ఒకటని గుర్తుచేశారు. హిందీ, బెంగాలీ, మరాఠీ తర్వాత దేశంలో అత్యధికంగా మాట్లాడే నాలుగో భాష తెలుగు అని, ప్రపంచవ్యాప్తంగా సుమారు 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారని వివరించారు. ఈ మహాసభలకు దాదాపు 40 దేశాల నుంచి ప్రతినిధులు హాజరుకావడం తెలుగు భాష గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. ఆధునిక తెలుగు భాషకు పితామహుడైన గిడుగు వెంకట రామ్మూర్తి సేవలను తెలుగు జాతి ఎప్పటికీ మరువలేదని చంద్రబాబు కొనియాడారు.

# పోలవరం-నల్లమల్లసాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు..

ప్రాజెక్ట్‌పై మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునేందుకు ప్రయత్నించండి అంటూ ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సూచించారు. అనంతరం, కేసు తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా చేశారు. కాగా, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుపై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోరారు. ఈ ప్రాజెక్టుతో గోదావరిలో తమ వాటా తగ్గుతుందని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్ట్‌కు సంబంధించి మూడు పరిష్కారాలను సుప్రీంకోర్టు సూచించింది.

1. సమగ్ర విచారణ కోసం సివిల్ సూట్ ఫైల్ చేయమని సూచన
2. కేంద్ర ప్రభుత్వ కమిటీకి తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనలను పరిశీలించి, అవసరమైతే ప్రాజెక్టును ఆపే నిర్ణయాధికారాన్ని ఇస్తాం.
3. మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకుని అవకాశం ఇచ్చారు.

జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు..

అంతకుముందు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు ప్లానింగ్ దశలోనే ఉంది కదా?. ప్లానింగ్ డాక్యుమెంటేషన్ ప్రిపరేషన్‌కి ఏపీ నిధులే వృధా అవుతాయి కదా?. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీ ఏర్పాటు చేసింది. ఈ పిటిషన్ విచారణ అర్హతను పరిశీలిస్తున్నాం. సివిల్ సూట్ ఫైల్ చేస్తేనే సమగ్రంగా విచారణ జరపవచ్చు. ప్రాజెక్టు ఆపాలన్న మీ అభ్యర్థనను కేంద్ర ప్రభుత్వ కమిటీ పరిశీలించేలా చూడమని ఆదేశాలు ఇస్తాం. అలాగే మధ్యవర్తిత్వం ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకునే ప్రయత్నం చేయండి అని అన్నారు.

ఏకపక్షంగా నిర్మాణం..

అనంతరం, తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింగ్వి వాదనలు వినిపిస్తూ..'వరద జలాల పేరుతో మాకు కేటాయించిన నీటి వాటాను తరలించుకునే ప్రయత్నం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏకపక్షంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారు. ప్రాజెక్టుపై వెంటనే సుప్రీంకోర్టు స్టే ఇవ్వాలి. గోదావరిలో తెలంగాణకు 968 టీఎంసీల నీటి వాటా ఉంది. పోలవరం-నల్లమల్లసాగర్ ప్రాజెక్టుతో మా వాటా తగ్గుతుంది. ఈ ప్రాజెక్టును ఆపాలని కేంద్ర జల సంఘం ఇచ్చిన ఆదేశాలను ఏపీ పట్టించుకోవడం లేదు. సీడబ్ల్యూసీ చైర్మన్ నేతృత్వంలో ఇటీవల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి ప్రాజెక్టును ఆపే అధికారం లేదు. సుప్రీంకోర్టు వెంటనే జోక్యం చేసుకొని ఈ ప్రాజెక్టును ఆపాలన్నారు.

రాష్ట్ర ప్రాజెక్ట్ మాత్రమే..

మరోవైపు.. ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ..'పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టులో మేము నిబంధనలు ఉల్లంఘించలేదు. కేవలం మేము ప్లాన్ రెడీ చేసుకుంటున్నాం. సముద్ర జలాలు వృథ అవుతున్నాయి. వాటిని రాయలసీమకి అందించాలనుకుంటున్నాం. ఇది రాష్ట్ర ప్రాజెక్టు మాత్రమే జాతీయ ప్రాజెక్టు కాదు. మా రాష్ట్ర అవసరాలపైన ప్లానింగ్ చేసుకునే అధికారం ఉంది. మేము పీఎఫ్ఆర్, డీపీఆర్‌లను తయారు చేస్తున్నాము అని తెలిపారు.ఈ క్రమంలో సుప్రీంకోర్టు సూచించిన పరిష్కారాలపై తెలంగాణ ప్రభుత్వం నిర్ణయాన్ని తెలుసుకునేందుకు సమయం ఇవ్వాలని అభిషేక్ సింఘ్వీ కోరారు. అనంతరం, కేసు తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా చేశారు. సంబంధించినది కాదని క్లారిటీ ఇచ్చారు. పోలవరం- నల్లమల్ల ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి తామే లేఖ రాశామని ప్రస్తావించారు. తమ అభిప్రాయాన్ని జీఆర్ఎంబీ కూడా సమర్థించిందని గుర్తుచేశారు. ఇవాళ(సోమవారం) అసెంబ్లీ మీడియా పాయింట్‌లో చిట్ చాట్ చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.పోలవరం- నల్లమల్ల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టులో తెలంగాణ వాదనలను బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సూచించామని పేర్కొన్నారు. ఈ కేసును వచ్చే సోమవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసిందని తెలిపారు. రిట్ పిటిషన్‌లో కాదని.. సూట్ పిటిషన్‌లో రావాలని తమకు సుప్రీంకోర్టు సూచించిందని అన్నారు.

# పునరావాసం, భూసేకరణ కోసం సుమారు రూ.960 కోట్ల ఖర్చు

విమానాశ్రయం ఏర్పాటు కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే అనుమతులు సాధించడంతో పాటు ప్రధాన పనుల్లో గణనీయమైన భాగం అప్పుడే పూర్తయిందన్నారు. 'విశాఖపట్నంలో కొత్తగా నిర్మించిన భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో తొలి విమానం ల్యాండింగ్ కావడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మార్గంలో ఒక మైలు రాయి.విజన్ వైజాగ్ లక్ష్యాన్ని సాధించే దిశగా కీలక అడుగు పడింది. మా పాలనా కాలంలో వేగవంతమైన అనుముతులు సాధించడమే కాదు.. ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం భూములు ఇచ్చిన వారి పునరావాసం కోసం, భూసేకరణ కోసం సుమారు రూ.960 కోట్లు ఖర్చు చేశాం. తద్వారా ఈ ప్రాజెక్టుకు బలమైన పునాది వేశాం. ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రధాన పనుల్లో గణనీయమైన భాగం అప్పుడే పూర్తయింది.ఆ రోజు మేం చేసిన కృషి.. ఇవాళ్టి ఈ కీలక మైలు రాయిని చేరుకునేందుకు ముఖ్య కారణంగా నిలిచింది. ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణంలో అసాధారణ కృషి చేసిన జీఎంఆర్ గ్రూప్‌కు నా హృదయ పూర్వక అభినందనలు. అలాగే, విశాఖపట్నం పోర్టును భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంతో అనుసంధానించే భోగాపురం ఎయిర్‌పోర్ట్ బైపాస్ జాతీయ రహదారి ప్రాజెక్ట్‌కు 2023 మార్చిలో ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సహకారం, కృషి నాకు గుర్తుంది' అని వైఎస్ జగన్ ఆదివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. విశాఖపట్నంలో కొత్తగా నిర్మించిన భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో తొలి విమానం ల్యాండింగ్ కావడంపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ హర్షం వ్యక్తం చేశారు. విమానాశ్రయం ఏర్పాటు కోసం వైఎస్సార్‌సీపీ హయాంలోనే అనుమతులు సాధించడం, ప్రధాన పనుల్లో గణనీయమైన భాగం అప్పుడే పూర్తఅబశ్రీశ్రీయిందని చెప్పుకొచ్చారు.వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా..'విశాఖపట్నంలో కొత్తగా నిర్మించిన భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో తొలివిమానం ల్యాండింగ్ కావఅబశ్రీశ్రీడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మార్గంలో ఒకమైలురాయి.లక్ష్యాన్ని సాధించే దిశగా కీలక అడుగు పడింది. ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణంలో అసాధారణ కృషి చేసిన +వీ= గ్రూప్‌కు నా హృదయపూర్వక అభినందనలు. మా పాలనా కాలంలో వేగవంతమైన అనుమతులు సాధించడమే కాదు, ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం భూములు ఇచ్చిన వారి పునరావాసం కోసం, భూసేకరణ కోసం సుమారు రూ. 960 కోట్లు ఖర్చు చేయడం ద్వారా ఈ ప్రాజెక్టుకు బలమైన పునాది వేశాం.ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రధాన పనుల్లో గణనీయమైన భాగం అప్పుడే పూర్తఅబశ్రీశ్రీయింది. ఆ రోజు మేం చేసిన కృషి ఇవాళ్టి ఈ కీలక మైలురాయిని చేరుకునేందుకు ముఖ్య కారణంగా నిలిచింది. అలాగే, విశాఖపట్నం పోర్టును భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంతో అనుసంధానించే భోగాపురం ఎయిర్‌పోర్ట్ బైపాస్ జాతీయ రహదారి ప్రాజెక్ట్‌కు 2023 మార్చిలో ఆమోదం ఇచ్చిన శ్రీ నితిన్ గడ్కరీ గారి కృషి, సహకారం నాకు ఎంతో గుర్తుంది' అని పోస్టు చేశారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న ఆయన.. క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత్ భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 2036 ఒలింపిక్స్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడమే లక్ష్యంగా భారత్ ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని వెల్లడించారు.

# ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో అందరూ కలిసికట్టుగా పనిచేశారు

ఎందుకు నిరుపేదలకు ఇళ్లు ఇవ్వలేకపోయారో బీఆర్ఎస్ పెద్దలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే తనను అవమానకరంగా పార్టీ నుంచి బహిష్కరించారని కవిత ఆరోపించారు.పార్టీలో ఉన్న ఎంతోమంది ఆశలు అడియాశలు అయ్యాయని తెలిపారు. ౿ఇవాళ అన్ని బంధనాలు తెంచుకుని బయటకు వస్తున్నాను. ఇది కేవలం నా ఆత్మగౌరవం కోసం జరుగుతున్న పోరాటం కాదు౿ అని ఆమె అన్నారు. తనలాగే తెలంగాణ ఆడబిడ్డలకు రోషం ఎక్కువని, యువత కోసం కొత్త రాజకీయ వేదిక రాబోతోందని చెప్పారు. వామపక్ష నేతలు, మావోయిస్టు సాను భూతిపరులు, ప్రజాస్వామ్యవాదులు తమతో పనిచేయాలనుకునే వారందరికీ ఃతెలంగాణ జాగృతిః ఆహ్వానం పలుకుతోందని తెలిపారు. తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారబోతోందని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో జాగృతి కూడా పోటీలో ఉంటుందని, ప్రజల పక్షన మళ్లీ సభలో అడుగుపెడతామని చెప్పారు. మహిళల హక్కుల కోసం తనను ఆశీర్వదించాలని కవిత గన్‌పార్క్ వేదికగా సంచలన ప్రకటన చేయడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కంటతడి పెట్టుకున్నారు. ఇవాళ శాసనమండలిలో మాట్లాడిన ఆమె అన్ని ఆలోచించే రాజీనామా నిర్ణయం తీసుకున్నానని దయచేసి తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామాను ఆమోదించాలని మండలి చైర్మన్ గుత్తాసుఖేందర్?ను మరోసారి కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకు బీఆర్ఎస్ లో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని అనేక ఆంక్షల మధ్య పని చేయాల్సి వచ్చిందని భావోద్వేగానికి గురయ్యారు. బీఆర్ఎస్?లో ప్రశ్నిస్తున్న తనను అణగదొక్కారని తన రాజకీయ ప్రస్తానాన్ని వివరిస్తూ నిండు సభలోనే కన్నీరు పెట్టుకున్నారు. బీఆర్ఎస్ ఏ నాడు నాకు మద్దతుగా నిలవలేదని, బీఆర్ఎస్ చానల్, పేపర్ ఏనాడు నాకు సపోర్ట్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేను రాజకీయాల్లోకి వస్తానని అనుకోలేదని, ఏనాడు టికెట్ కోసం అడుక్కోలేదన్నారు. బీఆర్ఎస్ వస్తే రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని పని చేశానన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలకు బీఆర్ఎస్ గండి కొట్టిందని సంచలన ఆరోపణలు చేశారు. వ్యక్తిగా వెళ్లి తిరుగులేని శక్తిగా వస్తానని శపథం చేశారు."బీఆర్ఎస్ పార్టీలో ఏ బాధ్యత అప్పజెప్పినా చిత్తశుద్ధితో నిర్వర్తించా.. పార్టీలో, ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ప్రశ్నించినందుకు నన్ను దారుణంగా అవమానించి బయటకుపంపించారు" అంటూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శాసనమండలిలో కంటతడి పెట్టారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చుట్టూ ఉన్న కొంతమంది నాయకులు తనను ఎన్నో సందర్భాలలో అవమానించారని చెప్పారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా ఇచ్చినా చైర్మన్ ఆమోదం తెలపకపోవడంతో మండలి వేదికగా తన ఆవేదన వెల్లడించేందుకు సభకు వచ్చానని ఆమె పేర్కొన్నారు.శాసనమండలిలో కవిత మాట్లాడుతూ... 2014లో జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించామని చెప్పారు. ఆ తర్వాత నుంచి తనపై ఆంక్షలు మొదలయ్యాయని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేకపోతే రాష్ట్రంలో ఎలా ఉంటుందని ప్రశ్నించారు. పార్టీలో అవినీతిని ప్రశ్నిస్తే తనపై కక్షగట్టారని ఆరోపించారు. ఈడీ, సీబీఐలతో పోరాడేటప్పుడు పార్టీ తనకు అండగా నిలవలేదని, కేసీఆర్‌పై కక్షతో బీజేపీ తనను జైలులో పెట్టించినా పార్టీ ఆదుకోలేదని కవిత విమర్శించారు."అమరువీరుల స్తూపం మొదలు కలెక్టరేట్ల వరకు.. అన్నింటా అవినీతి జరిగింది.

# మాధవ్ నగరంలో వికసిత్ భారత్ జి రామ్ జి గ్రామీణ ఉపాధి హామీ పథకం

గ్రామసభ లో పాల్గొన్న సర్పంచ్ సోముల చింతల్లి



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల మాధవ నగరం గ్రామపంచాయతీలో సోమవారం వికసిత్ భారత్ జి రాంజీ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభ స్థానిక రామాలయం వద్ద నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ సోముల చిన్న తల్లి జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు గుడివాడ కృష్ణ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ఉపాధి హామీ పథకం గురించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో నూతన చట్టం తీసుకుని వచ్చి గతంలో వంద రోజులు పని దినాలని 125 రోజులకు పెంచుతూ వేతనదారులకు రోజువారి వేతనం కూడా పెంపుకు మార్గదర్శకాలు జారీ చేసి రైతులకు అనుసంధానం చేసి రైతులకు ఉపయోగపడే విధంగా చట్టాలలో మార్పు తీసుకురావడం ఎంతో ఆనందదాయకంగా ఉందని ప్రతి ఒక్క వేతనదారుడు యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు స్వచ్ఛ సంక్రాంత్రి ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే రాష్ట్రం దేశం పరిశుభ్రంగా ఉంటుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శివలంక మల్లేశ్వరరావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూలిసెట్టి దివాణం కూలిసెట్టి జోగిరాజు మాకిరెడ్డి కొండబాబు దళిత మోర్చా టిడిపి సీనియర్ నాయకులు బొడ్డు ప్రవీణ్ కుమార్ మేడిశెట్టి శివ గ్రామపంచాయతీ కార్యదర్శి వి ఆర్ పి అప్పలనర్స గ్రామ ప్రజలు మహిళలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నూతన సీఐని కలిసిన ప్రజా సంఘాల నాయకులు?





**శ్రీశైలం జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం ప్రాజెక్టు 2వ పట్టణ సీఐగా బాధ్యతలు చేపట్టిన గంటా సుబ్బారావును ప్రజా సంఘా నాయకులు, రిపోర్టర్స్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలవాతో సత్కరించి, శ్రీశైల దేవస్థానం క్యాలెండరు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డప్ప, ~ాxఖజ (ఎ64) జనరల్ సెక్రటరీ, ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు లక్ష్మయ్య, ,ఖజ× జిల్లా అధ్యక్షుడు,ఆశీర్వాదం, రిపోర్టర్స్ విజయ్ రాయల్, రిపోర్టర్ అఖండ భూమి మల్లారెడ్డి,తదితరులు ఉన్నారు.

# పాస్టర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం





**దోర్నాల జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల అడ్డరోడ్డులోని సెంట్రల్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ నందు దోర్నాల మండల పాస్టర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. దోర్నాల మండల క్రిస్టియన్ ఇవాంజిలిస్ట్స్ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ నూతన అధ్యక్షుడిగా పాస్టర్ బుట్టి పాల్ స్పర్జన్ ను పాస్టర్స్ యూనియన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

గౌరవ అధ్యక్షులు – సింగా యేసుదానం
ఉపాధ్యక్షుడు – చాట్ల ఇర్మియా
కార్యదర్శి – మేడిపల్లి అశోక్ కుమార్
ఉప కార్యదర్శి – బరిగల ప్రసాద్ రావ్
కోశాధికారి – యలకపాటి రంజిత్ రాజ్
రికార్డ్ రైటర్ – చాట్ల రాజు

సలహాదారులుగా_. రూబెన్, బేతం యోహాను, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా దిండి డేవిడ్ రాజు, సింగా సురేష్ బాబు, పూర్ణకంటి యోహానును పాస్టర్స్ యూనియన్ లోని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ పాస్టర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నికలో పూర్ణకంటి జేమ్స్,చాట్ల గంగయ్య, సింగా రాజేష్, యలకపాటి ప్రేమన్న, సింగా ఏసన్న, బూదాల సుబ్బయ్య, కాకర్ల రాజయ్య మరియు సేవకులు పాల్గొనడం జరిగింది.

# వికసిత్ భారత్ జి రామ్ జి గ్రామీణ ఉపాధి హామీ పథకం

మెరుగైన హామీ గ్రామ సభలో పాల్గొన్న

నర్సీపట్నం జనసేన ఇన్చార్జి సూర్యచంద్ర

తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ నందిపల్లి వెంకటరమణ



**జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల మర్రిపాలెం గ్రామపంచాయతీ లో సోమవారం వికసిత్ భారత్ జి రాంజీ గ్రామీణ ఉపాధి హామీ పథకం మెరుగైన హామీ గ్రామసభ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సూర్యచంద్ర కరక సత్యనారాయణ నందిపల్లి వెంకటరమణ జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ఉపాధి హామీ పథకం పై కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాలపై మార్పులపై ప్రజలకు వివరిస్తూ గతంలో 100 రోజులు పని దినాలు ఉండగా ఇప్పుడు దానిని 125 రోజులకి పెంచడం జరిగిందని వేతనదారులకు వేతనాల పెంపుతో పాటు వేతనదారులకు అనేక సంక్షమ అభివృద్ధి పనులకు బాటలో వేసే విధంగా చట్టం తీసుకు వచ్చిందని మార్చి నెల నుండి ఇది అమలులోకి వస్తుందని ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినాగం చేసుకొని ఉండాలని రైతులకు ఉపయోగపడే విధంగా మార్పులు తీసుకురావడం జరిగిందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ఎస్ శ్రీనివాసరావు ఏపీవో కొండజీ పి ఆర్ జె ఈ వెంకటేశ్వరమ్మ మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు మరియు జిల్లా మహిళా అధ్యక్షురాలు అయిన కోరిపల్లి మనీ ఏపిఎం ఎం కనకరాజు ఏఈ చంద్రమౌళి అల్లు స్వామి నాయుడు మాజీ సర్పంచ్ రంభ సత్యనారాయణ తెలుగుదేశం సీనియర్ నాయకులు పోతల అప్పలనాయుడు రైతులు మహిళలు ఉపాధి హామీ జాబ్ కార్డుదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# యల్లమిల్లి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి నూతన వస్త్రాలు పంపిణీ చేసిన సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ





**కాకినాడ జిల్లా గండేపల్లి జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (యల్లమిల్లి సీఎం) నూతన వస్త్రాలు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్లను స్ఫూర్తిగా తీసుకుని ఈ సేవా కార్యక్రమం చేపట్టాలని ముఖ్యంగా మనం ఏ రుగ్మతలు అనారోగ్య సమస్యలు లేకుండా గ్రామంలో జీవిస్తున్నామంటే దానికి కారణం పారిశుద్ధి సిబ్బంది చేస్తున్న కార్యక్రమాన్ని ఉదయాన్నే లేచి గ్రామంలో ఉన్న దుమ్ము, చెత్త, శుభ్రం చేసి గ్రామంలో డ్రైనేజీలు, రోడ్లను పరిశుభ్రంగా ఉంచుతూ గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న వీరు కరోనా సమయంలో వీరి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన సేవలను ఆయన కొనియాడారు. వీరందరూ సంతోషంతో కుటుంబ సభ్యులందరితో కలిసి సంక్రాంతి జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సత్యనారాయణ, పంచాయతీ గుమస్తా సత్తిబాబు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పోరాడి సాధించుకున్న చట్టం ముద్దు... సవరణలు చేసిన చట్టంవద్దు.... వ్యవసాయ కార్మికుల సంఘం...



**నందికొట్కూరు జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** 2005 కన్నా ముందు పేదలో శ్రామికులు కష్టజీవులు తిండైనా పెట్టాలి పనైనా చూపాలి అని పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఉద్యమించడంతో 2005లో వామపక్షల బలంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చేయడం జరిగిందని ఇది పేదలకు ఒక వరం లాంటిదని పేదరికం నిర్మూలించేందుకు తోడ్పడు అయిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం కర్ణ, శ్రీనివాసులు తెలిపారు. సోమవారం రోజు జూపాడు బంగ్లా మండలం తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎంపీడీవో గోపికృష్ణయ్య గారికి వినతి పత్రం సమర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ. బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయకుండా రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా యువత యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా అన్ని ప్రభుత్వ రంగాలు ప్రవేట్ కరణ చేస్తూ కార్పొరేట్ వ్యక్తులకు ఓడియన్ కాస్తుంది అని వారు మండిపడ్డారు బిజెపి కేంద్రంలో అధికారం చేపట్టిన నాటి నుంచి ఈరోజు వరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరు గారు నిధులుతగ్గిస్తూ ఆంక్షలు విధిస్తూఏకంగా మహా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పాటర్మెంటులో సవరిస్తూ గాంధీని చంపిన వ్యక్తి జి రామ్ జి పేరు చట్టంలో మార్పు చేస్తూ పేదలకు శ్రామికులకు కష్టజీవులకు ఉన్న హక్కులను కాలరాస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు 2005న పార్లమెంటులో చేసిన చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని ప్రతి జాబు కార్డు ఉన్న కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలని పెరిగిన ధరలకు అనుకూలంగా 700 రోజు వేతనం ఇవ్వాలని పనుల దగ్గర అన్ని వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకునే బాధ్యత కార్మికులపై కష్టజీవులపై శ్రామికులపై ఉందని పాలరమెంటులో నూతన చట్టాం రద్దు చేసే వరకు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలనీవారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నల్లబోతుల శీను,గోవిందుల,మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని క్రమబద్ధీకరణ తగదు.... సిపిఐ



**నందికొట్కూరు జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని క్రమంగా నిర్వహించడం చేస్తూ గ్రామీణ పేదలు ,కష్ట జీవులు ఉపాధిని దెబ్బతీయడానికి చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రఘురాం మూర్తి ,సిపిఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక మిడుతూరు మండలంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు ఉపాధి కూలీలతో కలిసి సిపిఐ మరియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా అనంతరం తహసిల్దార్ టీ శ్రీనివాసులు గారికి వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచేందుకే మహాత్మా గాంధీ పేరు తొలగింపు అని ఇది జాతిపితను అవమానించడమేనని వారున్నారు గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి మహాత్మా గాంధీ పేరుని కొనసాగించాలని మోడీ ప్రభుత్వం చట్టాలు ,పథకాల పేర్ల మార్పుపై పెట్టే శ్రద్ధ దేశ ప్రగతి పై పెట్టాలన్నారు పథకాల పేర్ల మార్పు వల్ల అనవసర ఖర్చు తప్ప ప్రయోజనం లేదన్నారు ఉపాధి హామీ చట్టం ద్వారా ఏళ్ల తరబడి వ్యవసాయ కూలీలు ,కష్ట జీవులు గ్రామీణ కార్మికులు చేతివృత్తిదారులు ఉపాధి పొందుతున్నారు ఇది వారికి చట్టబద్ధమైన హక్కుగా మారింది కేంద్రం ఇటువంటి చట్టానికి పేరు మార్చి నిధుల కొరత ద్వారా నిర్వీర్యం చేయడానికి చేస్తున్న ప్రయత్నాలపై కష్టజీవులు వ్యవసాయకూలీల లో ఆందోళననెలకొందనీ వారు తెలిపారు గతంలో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి దానికి వికసిత్ భారత్- గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (వి.భి-జి రామ్ జీc) పథకాన్ని తీసుకొచ్చి గ్రామీణ పేదలను రోడ్డున పడేసిన చేశారు ఈ కొత్త పథకం గ్రామీణ పేదలు వ్యవసాయ కూలీల శ్రమను కార్పొరేట్లకు దోచుకునేందుకు ఉపయోగపడుతుందని ఇప్పుడు ఈ ఉపాధి పథకం కేంద్రం దయ దాక్షిణ్యాలపై మారిందని తెలిపారు తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారులి.ఈ ధర్నా కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నాయకులు రామకృష్ణ,ఏపీ వ్యవసాయ కార్మికసంఘం నాయకులు వి.బాబు,రమణయ్య,ఓబులేష్,వెంకటలక్ష్మమ్మ,రమణ రెడ్డి,వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# కితాబు రోడ్డు నిర్మాణానికి పారేస్టు అనుమతులు మంజూరు చేసి ఆదుకోండి

కితాబు ఆదివాసీ గిరిజనులు కలెక్టర్ కు వినతి.




**కొయ్యూరు, అల్లూరు జిల్లా జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** దశాబ్ద కాలంగా రోడ్డు సౌకర్యం లేక నరక యాతన పడుతున్న కితాబు కు ఎట్టకేలకు గత జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు చేసినా కేవలం పారేస్ట్ అనుమతుల్లేనీ కారణంగా నిలిచిపోయిన కితాబు రోడ్లు కు అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ వెలగలపాలెం సర్పంచ్ ఇడవాడ రత్నకుమారి, టిడిపి నాయకుడు సత్యనారాయణ కల్పించాలంటూ ఆ గ్రామస్తులు అనకాపల్లి జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణ కు స్వయంగా కితాబు రోడ్డు సమస్య వివరించి వినతి పత్రం అందజేశారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం లో ఉన్న వెలగలపాలెం పంచాయితీ శివారు ఎతైన కొండపై ఉన్న కితాబు గ్రామం ప్రధాన రోడ్డు కు 4కిలోమీటర్ల దూరాన ఉందని పేర్కొన్నారు.ఈ కితాబు గ్రామం ఉన్న ప్రదేశం (కొండ పరిధి) అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం అటవీ సెక్షన్ పరిధి లో ఉండటంతో ఈ రోడ్డు నిర్మాణానికి అడ్డంకి అయ్యిందని ఈ వినతి పత్రంలో తెలియజేసారు. కితాబు గ్రామంలో దాదాపు 25 ఇళ్లు ఉండగా సుమారు వంద మంది వరకు ఆదివాసీ గిరిజనులు నివాసం ఏర్పరచుకుని గత 20ఏళ్లుగా జీవనం సాగిస్తున్నారనీ తెలిపారు.ఈ గ్రామం ఎత్తున కొండలపై ఉండటంతో ఇక్కడ ఉండే గర్భిణీ స్త్రీలు,నెలలు నిండి ప్రసవ సమయంలో హాస్పటల్ కు వెళ్ళాలన్నా సరైన రోడ్డు లేక నానా అవస్థలు పడటమే కాక గర్భిణీ స్త్రీలు పురిటినొప్పులతో మార్గమధ్యలో మరణించిన సందర్భాలూ ఉన్నాయని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. మా కితాబు లో మూడేళ్ళ క్రితం రోడ్డులేక ముగ్గురు చిన్నారులు ఇక్కడే వైద్యం అందించేందుకు విల్లేక ( రోడ్డు మార్గం లేక) కితాబులోనే మరణించిన వార్తలు నేపథ్యంలో అప్పటి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్వయంగా కితాబు గ్రామాన్ని సందర్శించి ఇక్కడ ఆశివాసీల భాధలు సూచిన కలెక్టర్ రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయలను మంజూరు చేసినట్టు ఈ వినతి పత్రం లో తెలిపారు. కేవలం పారేస్టు అనుమతులు లేనికారణంగా నిధులుండి నిర్మాణం అనుమతులు లేక నిలిచిపోయినట్టు పేర్కొన్నారు. తమ వినతి పై జిల్లా కలెక్టర్ సానుకులంగాస్పందించి తక్షణమే పారేస్టు(క్లియరెన్స్ )అనుమతులు మంజూరు చేయాల్సిందిగా అక్కడే ఉన్న ఆ శాఖ అధికార్లు ఆదేశించినట్టు వెలగలపాలెం సర్పంచ్ ఇడవాడ సత్యనారాయణ రత్నకుమారి లు తెలిపారు. కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన వారిలో కితాబు గ్రామస్తులు ప్రభాకర్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నందికొట్కూరులో మౌలిక సమస్యల పరిష్కారానికి సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ ధర్నా



మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళనా

కమిషనర్‌కు వినతిపత్రం.....

**నందికొట్కూరు జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు మున్సిపాలిటీ పట్టణ ప్రజల మౌలిక సమస్యల పరిష్కారం కోసం సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి చెరుకు చెర్ల గాబ్రియల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నందికొట్కూరు మున్సిపాలిటీలో 29 వార్డులు ఉండగా సుమారు 70 వేల మంది జనాభా నివసిస్తున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, ఓసీ వర్గాలకు చెందిన ప్రజల్లో సుమారు 70 శాతం మంది వ్యవసాయ కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, చిన్న రైతులు, పేద ప్రజలేనని చెప్పారు. మున్సిపాలిటీ ఏర్పాటైనప్పటి నుంచి పన్నుల భారం పెరుగుతున్నదే తప్ప, ఆశించిన స్థాయిలో పట్టణాభివృద్ధి జరగలేదని విమర్శించారు. గతంలో పట్టణంలో అమలులో ఉన్న ఉపాధి హామీ పథకం రద్దు కావడంతో కూలీలకు ఉపాధి లేక వలసలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా త్రాగునీటి నాణ్యత అత్యంత దారుణంగా ఉందని, బోర్ల ద్వారా ఉప్పు నీరు సరఫరా కావడంతో చర్మవ్యాధులు, అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. నిత్యావసర ధరలు, ఇంటి పన్ను, నీటి పన్నుల భారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేసి సమ్మర్ స్టోరేజ్ విధానంలో స్వచ్ఛమైన త్రాగునీరు అందించడంతో పాటు పట్టణ సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు ఎస్.బేబీ, బి.లక్ష్మదేవి, ఎస్.ముత్తు, జాబి, మల్లమ్మ, మణికుమారి, జిల్లా నాయకులు _.సామన్న, మాదన్న, వేల్పుల ఏసన్న, లింగాల శ్రీనివాసులు, షికారి మధు, ఎస్.మహబూబ్ బాషా, ఎస్.ముజుఫ్ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకాకినిలో వర్క్ బోర్డు భూమి ఇండస్ట్రీ పార్క్ కేటాయింపు జీవో రద్దు చేయాలి

జీవో ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా

ముస్లిం మైనారిటీల ఆందోళనలు: వైఎస్ఆర్సీపీ

మైనారిటీ నేతల హెచ్చరిక.....




**నందికొట్కూరు జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం చిన్నకాకిని గ్రామంలో ఉన్న 71.57 ఎకరాల వర్క్ బోర్డు భూమిని ఇండస్ట్రియల్ పార్క్‌కు కేటాయిస్తూ చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ముస్లిం మైనారిటీ నేతలు డిమాండ్ చేశారు. నేషనల్ హైవేఉ16కు కేవలం 1.7 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోట్ల రూపాయల విలువైన వర్క్ బోర్డు భూమిని ఇండస్ట్రీ పేరుతో ధారాదత్తం చేయడం అన్యాయమని వారు మండిపడ్డారు. మైనారిటీల సంక్షమం కోసం కేటాయించిన వర్క్ బోర్డు స్థలాన్ని పరిశ్రమలకు కేటాయించడం తగదని స్పష్టం చేశారు. ఈ జీవోను తక్షణమే రద్దు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ముస్లిం మైనారిటీలతో కలిసి పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ అంశాన్ని పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుళ్లి, నియోజకవర్గ నేత యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, సమన్వయకర్త డా. సుదీర్ దారా, రాష్ట్ర మైనారిటీ అధ్యక్షుడు ఖాదర్ బాష ఆధ్వర్యంలో జీవో రద్దు అయ్యే వరకు ఉద్యమ ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు. మైనారిటీలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ వైఎస్ఆర్సీపీ అని, 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన మహానేత డా. వైఎస్ రాజశేఖర రెడ్డి అడుగుజాడల్లోనే పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మైనారిటీలకు అండగా నిలుస్తున్నారని రాష్ట్ర మైనారిటీ సెక్రటరీ అబ్దుల్ జబ్బార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్సీపి ట్రేడింగ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మోమిన్ మన్సూర్, టౌన్ ప్రెసిడెంట్ మన్సూర్ అహ్మద్, వైస్ ఎంపీపీ నభీరసూల్, కౌన్సిలర్లు నాయబ్, రవూఫ్, మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ భాష, లడ్డు, ఉస్మాన్, రహంతుల్లా, ఉసేన్, వలి, రషీద్, ఆశం, మాబూ, గురొద్దీన్, షఫీ, రియాజ్ తదితర వైఎస్ఆర్సీపీ ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.



# పీర్‌సాహెబ్‌పేట ఎన్ఆర్‌జీఎస్ గ్రామసభలో రాజకీయ వాగ్వాదం

**నందికొట్కూరు జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా మిడ్తూరు మండలం పీర్‌సాహెబ్‌పేట గ్రామంలో సోమవారం ఎన్ఆర్‌జీఎస్‌కు సంబంధించిన గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభను ఎన్ఆర్‌జీఎస్ ఏపీవో నాగమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామసభకు ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వరమ్మ హాజరు కాలేదని, అలాగే సమావేశానికి ఎంతమంది హాజరవుతున్నారనే అంశంపై గ్రామసభలో ఎంపీ వర్గానికి చెందిన సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ వడ్డే విష్ణు ఏపీవోను ప్రశ్నించారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే వర్గానికి చెందిన సోమ సుందర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి ఎన్ఆర్‌జీఎస్ పనులకు సంబంధించి ఎలాంటి అవకతవకలు జరగలేదని స్పష్టం చేస్తూ, పాత సమస్యలను లేవనెత్తారు. ఈ నేపథ్యంలో గ్రామసభలో ఎంపీ, ఎమ్మెల్యే ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో మిడ్తూరు ఎస్సై జోక్యం చేసుకొని ఇరువర్గాలను నచ్చజెప్పడంతో సమస్య సర్దుమణిగింది. అనంతరం గ్రామసభ పట్టుమని గంటలోనే రసాభాసగా ముగిసింది.

# దేవస్థానం పరిపాలనభవనంలోశివసేవకులతో సమావేశం





**శ్రీశైలం జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానములో స్వచ్ఛంద సేవను అందిస్తున్న శివసేవకుల బృందాల నిర్వాహకులతో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో స్వచ్ఛందసేవకు సంబంధించి పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శివసేవకుల స్వచ్ఛందసేవను దేవస్థానం మరింత విస్తృతంగా వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. స్వచ్ఛందసేవకు ఆసక్తిగల వారు ఆన్‌లైన్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చునన్నారు. ఈ ఆన్‌లైన్ విధానంలో బృందాలుగా లేదా వ్యక్తిగతంగా కూడా స్వచ్ఛందసేవకు నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. శివసేవకులు సేవను నిర్వహించు సమయంలో దేవస్థానమే తాత్కాలిక గుర్తింపుకార్డులను అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సేవాసమయంలో శివసేవకులకు గుర్తింపు కోసమై దేవస్థానం అధికార చిహ్నంలోగో, తో స్కార్ఫ్‌ను అందజేస్తుందన్నారు. శివసేవకులలో తగు అవగాహన పొందేందుకుగాను దేవస్థానం కరదీపికను,ఫ్లాట్ సైజు పుస్తకాన్ని, కూడా అందజేస్తుందన్నారు. అదేవిధంగా సమయానుకూలంగా శివసేవకులకు దేవస్థానం అవగాహన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తుందన్నారు. ఇంకా వారుమాట్లాడుతూ శివసేవకులు క్యూకాంప్లెక్సు, క్యూలైన్ల నిర్వహణ, ఆలయ ప్రాంగణం, అన్నప్రసాదవితరణ, కల్యాణకట్ట మొదలైనచోట్ల స్వచ్ఛందసేవను అందించాలన్నారు. స్వచ్ఛందసేవకులందరు కూడా అంకితభావంతో భక్తులకు సేవలు అందించాలన్నారు. ముఖ్యంగా యాత్రికులతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. ప్రతి యాత్రికుడిని కూడా దేవస్థానానికి వచ్చిన అతిథిగా భావించాలన్నారు. అదేవిధంగా శివసేవకులు వారికి కేటాయించిన ప్రదేశాలలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సేవలను అందజేయాలన్నారు. శివసేవకులందరు కూడా సమయపాలన పాటించడం ఎంతైనాఅవసరమన్నారు. సేవా సమయంలో భక్తులు అడిగే సమాచారాన్ని కూడా సేవకులు ఓపికతో తెలియజేయాలన్నారు. ఈ సాధారణ సమాచారాన్ని దేవస్థానమే శివసేవకులకు సమకూరుస్తుందన్నారు. దేవస్థాన అధికారులు, సిబ్బంది అందరు కూడా శివసేవకులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారన్నారు. దేవస్థానం అధికారులతో తగు సమన్వయం చేసుకుంటూ స్వచ్ఛందసేవకులు స్వచ్ఛందసేవలు అందించాలన్నారు. ఈ సమావేశంలో శివసేవకుల విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి _. వెంకటేశ్వరరావు, పర్యవేక్షకురాలు టి.హిమబిందు తదితర సిబ్బంది, స్వచ్ఛందసేవా సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

# జగన్ అవినీతితో పతనమైన విద్యుత్ రంగానికి చంద్రబాబు ఊపిరిపోశారు : ప్రత్తిపాటి

రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా జగన్ ప్రజలపై మోపిన ట్రూ అప్ భారాన్ని చంద్రబాబు ట్రూ డౌన్ గా మార్చారు.

ప్రజల కిచ్చిన మాటప్రకారం 18 నెలల్లో పైసా భారం మోపకుండా గత పాలకులు వేసిన భారాన్ని కొంత తగ్గించారు.

యూనిట్ పై 13 పైసల తగ్గింపుతో, ప్రజలకు రూ.4,498 కోట్ల భారం నుంచి ఉపశమనం కల్పించారు.

వైసీపీ హయాంలో యూనిట్ విద్యుత్ రూ.5.19కి కొనుగోలు చేస్తే కూటమిప్రభుత్వం రూ.4.70 పైసలే వెచ్చిస్తోంది.

కమీషన్ల కక్కుర్తితో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థపై రూ.1.29 లక్షలకోట్ల అప్పులభారం పడింది



**చిలకలూరిపేట జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** “ జగన్ అవినీతితో చీకట్ల పాలైన రాష్ట్ర విద్యుత్ రంగాన్ని చంద్రబాబు కేవలం 18 నెలల్లోనే గాడిన పెట్టారు. వైసీపీప్రభుత్వ అవినీతిగాలికోసి పతనావస్థకు చేరిన రాష్ట్ర విద్యుత్ వ్యవస్థకు చంద్రబాబు అందించిన చికిత్సే ఊపిరిపోసింది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిననాడు ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పూర్తిగా తగ్గిస్తానని వాగ్దానం చేసిన జగన్.. ఐదేళ్లలో ఏకంగా 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32వేలకోట్ల భారం మోపాడు. రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ సంస్థల పనితీరును నీరుగార్చాడు, కమీషన్ల కక్కుర్తితో విద్యుత్ కొనుగోళ్లు, నిర్వహణలో అర్హత లేని సంస్థలకు కాంట్రాక్టులు అప్పగించాడు. జెన్ కో వంటి ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేట్ పరం చేసే ప్రయత్న చేశాడు. మూర?పు నిర్ణయాలతో, సొంత ఆదాయమే లక్ష్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థపై రూ.1.29 లక్షలకోట్ల అప్పులభారం వేశాడు. కరోనా కాలంలోనూ పేద, మధ్యతరగతి వర్గాలపై విద్యుత్ ఛార్జీల భారం మోపాడు. వాడకం తగ్గినా ఫిక్స్ డ్ ఛార్జీలు, స్లాబ్ ల మార్పు పేరుతో దోచుకున్నాడు.

**చంద్రబాబు నిర్ణయం చారిత్రాత్మకం..**

కూటమిప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపడుతూనే ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. విద్యుత్ ఛార్జీలు పైసా కూడా పెంచబోమన్న మాటకు కట్టుబడటంతో పాటు.. నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ ను ప్రజలకు, పారిశ్రామిక అవసరాలకు అందిస్తున్నారు. ప్రజలికిచ్చిన మాటకు కట్టుబడిన చంద్రబాబు..వైసీపీ ప్రభుత్వం వారిపై మోపిన రూ.4,498కోట్ల ట్రూ అప్ ఛార్జీల భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని ప్రకటించడం ద్వారా చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు.

**ఆక్వా రైతులకు రాయితీలు..**

1999లో ఏపీఈఆర్సీ ఏర్పాటైన నాటినుంచి ప్రజలపై ట్రూ అప్ ఛార్జీలు తప్ప.. ట్రూ డౌన్ లు లేవు. కానీ నేడు చంద్రబాబు తొలిసారి ప్రజలకు ట్రూ డౌన్ ను పరిచయం చేశారు. నవంబర్ నుంచి వినియోగించే విద్యుత్ ఛార్జీల్లో యూనిట్ కు 13 పైసలు తగ్గిస్తూ ట్రూ డౌన్ ను రాష్ట్రప్రజలకు సంక్రాంతి కానుకగా అమల్లోకి తీసుకొచ్చారు. అదే విధంగా పారిశ్రామిక, వ్యవసాయరంగానికి విద్యుత్ రాయితీలు అందించారు. జగన్ ప్రభుత్వం ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.3.50పైసలకు అందిస్తే, కూటమిప్రభుత్వం దానిలో రూ.1.50పైసలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. యూనిట్ రూ.2లకే ఆక్వారైతులకు అందిస్తోంది. జగన్ కమీషన్ల కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా యూనిట్ విద్యుత్ ను రూ.5.19 పైసలకు కొనుగోలు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడ్డాక యూనిట్ రూ.4.70పై.ల కొనుగోలుకు చేస్తోంది. భవిష్యత్ అవసరాల దృష్ట్యా అధికంగా రెన్యుబుల్ఎనర్జీ ఉత్పత్తికి ప్రాధాన్యమిస్తూనే, సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తిని కూటమిప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. సోలార్ పవర్ ను ప్రోత్సహించే క్రమంలో ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్ టాప్ లు అందిస్తోంది. బీసీలకు కేంద్రమిచ్చే సబ్సిడీకి అదనంగా రూ.20 వేలు చెల్లిస్తోంది.” అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# వెంకట భాగ్యలక్ష్మ రైస్ మిల్లును తనిఖీ చేసిన కాలుష్య నియంత్రణ మండలి ఎనలిస్టులు

## రోడ్డును ఆక్రమించుకున్న పట్టించుకొని అధికారులు.



**చిలకలూరిపేట జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** స్థానిక సిఆర్ క్లబ్ రోడ్డు మలుపులో ఉన్న వెంకట భాగ్యలక్ష్మ రైస్ మిల్ నుంచి వచ్చే దుమ్ము, ధూళి వలన స్థానికంగా నివాసం ఉండేవారు ఇబ్బందు పడుతున్నారని మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రత్తిపాటి ప్రజా దర్బార్ లో స్థానికులు ఫిర్యాదు చేశారు. గ్రీవెన్స్ లో ఫిర్యాదు నమోదు కావడంతో సంబంధిత అధికారులు కాలుష్య నియంత్రణ మండలి పొల్యూషన్ బోర్డ్ అధికారులకు ఈ ఫిర్యాదును బదిలీ చేశారు. కాగా సోమవారం గుంటూరు నుంచి ఈ సమస్యను విచారించేందుకు కాలుష్య నియంత్రణ మండలి ఎనలిస్టులైన ఎడ్లపల్లి అనిల్, లాలిత్య తదితరులు వెంకట భాగ్యలక్ష్మ రైస్ మిల్ వద్దకు చేరుకొని ముందుగా స్థానికులతో సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైస్ మిల్ లోపలికి వెళ్లి రైస్ మిల్ యజమానితో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు అనుమతి పత్రాలను రైస్ మిల్ యజమాని వారినీ కోరారు. అంతేకాకుండా రైస్ మిల్లు ను పరిశీలించి కొన్ని సూచనలు కూడా వారు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైస్ మిల్లుకు సంబంధించిన పత్రాలు పరిశీలించిన తర్వాతనే తగ రిపోర్టు ఇవ్వటం జరుగుతుందని, ఆ పత్రాలు రైస్ మిల్ యజమాని రెండు రోజుల్లో పొల్యూషన్ బోర్డుకు అందజేస్తామని చెప్పడం జరిగిందని, సంబంధిత పత్రాలు పరిశీలించి రిపోర్ట్ తయారుచేసి ఉన్నత అధికారులకు సమర్పించడం జరుగుతుందని వారు తెలిపారు.

**స్థానికులు ఆవేదన ...**

కాలుష్య నియంత్రణ మండలి ఎనలిస్టులతో స్థానికులు వారి గోడు వెళ్ళబోసుకున్నారు. చిన్నపిల్లలకు ఎలర్జీ, దగ్గు, ఆయాసం వస్తున్నాయని, గృహాలన్నీ దుమ్ము దులితో నిండిపోతున్నాయని, మున్సిపల్ అధికారులకు, ఎన్నిసార్లు విన్నవించిన సమస్య పరిష్కారం కాలేదని, రైస్ మిల్ యజమాని రోడ్ కూడా ఆక్రమించి వ్యాపారం చేస్తున్నప్పటికీ అడిగిన అధికారులు కూడా లేరని, తనకున్న పలుకుబడితో అధికారులు మభ్యపెడుతున్నారని, లక్షలు వెచ్చించి గృహాలు నిర్మించుకున్నామని, కానీ ఇంటిలో నివాసం ఉండలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రైస్ మిల్లుకు పొట్టు గది వేరేగా ఉండేదని, దానిని ఇతరులకు విక్రయించడంతోసమస్యలు మొదలయ్యాయని కాలుష్య నియంత్రణ మండలి దీనిపై పూర్తిగా విచారణ చేసి మాకు న్యాయం చేయాలని స్థానికులు వారిని కోరారు.

# దేవస్థానానికివచ్చేవాహనదారులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు: సున్నిపెంట,సీఐ?







**శ్రీశైలం జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై వెళ్లే వాహనదారులనుఇబ్బందులకు గురి చేస్తున్నారని సోషల్ మీడియాలో ట్రాన్స్ జెండర్ ల పదజాలలు అసభ్యకరంగా ఉండటంతోసోషల్ మీడియాలో హల్చల్ అవడంతో సున్నిపెంట ట్రాంజెండర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి న సున్నిపెంట సర్కిల్ ఇన్స్పెక్టర్ గంట సుబ్బారావు వీరు మీడియాకు తెలుపుతూ దేవస్థానానికి వచ్చే వాహనాల పై డబ్బుల పేరుతో దౌర్జన్యాలకు పాల్పడితే పోలీస్ శాఖ చూస్తూ ఊరుకోదని ఎవరైనా డబ్బులు ఇస్తే తీసుకోవాలని లేదంటే వారిని వదిలివేయాలని అంతేకాకుండా లింగాల గట్టు బ్రిడ్జి పైనే మీరు ఏదైనా ఉంటే అక్కడే చూసుకోవాలని సుండి పెంట ,చెక్పోస్ట్ దాటితే ఒప్పుకునే ఇదే లేదని ఆయన వారిని హెచ్చరించారు. పోలీస్ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు సీఐ సోమవారం హిజ్రాలకు కౌన్సెలింగ్ఈ, సందర్భంగా మీయొక్క ప్రతి ఆధార్. కార్డు మాకు ఇవ్వాలని బలవంతపు బాధ్యులు ఎవరైనా100, కు డైల్ చేస్తే చర్యలు ఉంటాయని సర్కిల్ ఇన్స్పెక్టర్ గంట సుబ్బారావు తెలిపారు,,,,

# విద్యాభివృద్ధికి విద్యాశాఖమంత్రి నారా లోకేష్ కృషి : ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు.





**అల్లవరం జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలంలో దేవగుప్తశీ లో పలు కార్యక్రమాలు పాల్గొని , విద్యా వ్యవస్థలో పలు కీలక మార్పులు తీసుకువచ్చి విద్యాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న విద్యాశాఖ మంత్రి గౌరవ నారా లోకేష్ గారికి కృతజ్ఞతలు,అని ఎమ్మెల్యే ఆనందరావు కొనియాడారు, సోమవారం అల్లవరం మండలంలో గౌరవ ఎమ్మెల్యే గారు పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. దేవగుప్తం గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో నూతనంగా నిర్మించిన బాస్కెట్ బాల్ కోర్టును మరియు సమావేశ ఆడిటోరియంను గౌరవ ఎమ్మెల్యే ఆనందరావు గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తోందని, విద్యా వ్యవస్థలో పలు కీలక మార్పులు తీసుకువచ్చి విద్యాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న విద్యాశాఖ మంత్రి గౌరవ నారా లోకేష్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ , అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు , జడ్పిటిసి కొనుకు గౌతమి , ఎంపీపీ ఇళ్ల శేషారావు ,సొసైటీ అధ్యక్షులు వేగిరాజు వెంకట్రాజు , పోతుల నాగరాజు, ముత్తా బత్తుల రాంబాబు ( ఎంపీటీసీ ), సర్పంచ్ సాధనాల వెంకట్రావు , గుంటూరి వెంకటరాజు (బాల) పోతుల నాగలక్ష్మ అప్పారావు,_ . రామకృష్ణ, ఈ, సాంబ , పచ్చిమాల ఏడుకొండలు ,పోతుమూడి సురేష్ ,మరియు కూటమి నాయకులు, ఉపాధ్యాయులు , విద్యార్థులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి : ఎంఆర్కే మూర్తి





**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్ సిహెచ్ రాంబాబు, జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** గ్రామాలలో గ్రామపంచాయతీకి సంబంధించిన స్థిరస్తులను అభివృద్ధి చేయటం ద్వారా గ్రామ పంచాయతీలకు ఆర్థిక వనరులు పుష్కలంగా లభించినట్లు అవుతుందని స్థానిక టిడిపి సీనియర్ నాయకులు, డిసి చైర్మన్ ఎంఆర్కే మూర్తి అన్నారు. సోమవారం చెరుకుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన వికసిత్ భారత్-జి రామ్ జి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమానికి డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసన్ అధ్యక్షత వహించారు. ఎం ఆర్ కే మాట్లాడుతూ చెరువులు కాలువల ద్వారా భూగర్భ నీటి జలాలను పెంపొందించుకోవచ్చు అన్నారు. అంతేగాక వీటి తవ్వకాల ద్వారా కూలీలకు ఉపాధిని కూడా కల్పించవచ్చని ఫలసాయం మొక్కలు నాటడం ద్వారా పంచాయతీకి ఆర్థిక వనరులను సమకూర్చుకోవచ్చు అన్నారు. ప్రభుత్వం స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని ప్రజలందరూ అవగాహన కలిగి సద్వినియోగం చేసుకోవడం ద్వారా మాత్రమే గ్రామాలను ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుకోవచ్చు న్నారు. అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వామ్యులైనప్పుడే అభివృద్ధిని వేగవంతంగా సాధించుకోగలుగుతామని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసన్ సూచించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ దేవరకొండ వాణి, పట్టణ అధ్యక్షుడు సొంటి సుబ్బయ్య, పంచాయతీ పాలకవర్గ సభ్యులు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడమే టిడిపి లక్ష్యం.. అన్నా క్యాంటీన్ లో ఉచిత అన్నదానం లో పాలచర్ల నాగేంద్ర చౌదరి

ఈ వారం అన్న క్యాంటీన్ దాత తిరుమల ఎలక్ట్రికల్ అధినేతలు జితేందర్ రాజ్ పురోహిత్ హితేష్ రాజ్ పురోహిత్ ఆర్థిక సహాయంతో అన్నా క్యాంటీన్ నిర్వహించబడింది.





**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** స్థానిక ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కులిఈ వారం దాత తిరుమల ఎలక్ట్రికల్ అధినేతలు జితేందర్ రాజ్ పురోహిత్ హితేష్ రాజ్ పురోహిత్ ఆర్థిక సహాయంతో అన్నా క్యాంటీన్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు ముఖ్యఅతిథిగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి అన్న క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్నాయి అన్న క్యాంటీన్ కి ఈ వారం జితేందర్ రాజ్ పురోహిత్, హితేజ్ రాజ్ పురోహిత్ ఆర్థిక సహాయంతో నిర్వహించబడిందని గత వైసిపి రాక్షస పాలనలో పేదవారి నోటికాడ అన్నం లాక్కుని విధంగా అన్నా క్యాంటీన్ రద్దు చేశారని మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్లు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమయ్యాయని జగ్గంపేటలో కూడా ప్రభుత్వ అన్న క్యాంటీన్ త్వరలోనే ప్రారంభించబడుతుందని ఎక్కడినుండో ఉపాధి కోసం వచ్చి కూడా మార్వాడీలు 6 సార్లు ఇక్కడ అన్న క్యాంటీన్ కి సహాయం అందించారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య రాష్ట్ర డైరెక్టర్ కొత్తకొండ బాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, మండపాక అప్పన్న దొర, వేములకొండ జోగారావు, దాపర్తి సీతారామయ్య,య ల్లమిల్లి సీఎం, పంచికట్ల రామకృష్ణ యాదవ్, కొత్త నాగ పండు, వాన శెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డిపై చర్యలు తీసుకోవాలి,శ్రీకృష్ణదేవరాయల కాపు సంఘం ఫిర్యాదు.






**ఆలమూరు, జనవరి 5(అఖండ భూమి న్యూస్):** కొత్తపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి కాపు సామాజిక వర్గంపై వివక్షతో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, శ్రీకృష్ణదేవరాయల కాపు సంఘం నాయకులు ఆదివారం ఉదయం ఆలమూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ముందుగా చొప్పెల్లలో డిసి చైర్మన్ మెర్ల గోపాలస్వామి ఇటుకు బట్టి వద్ద కాపు సంఘం నాయకులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, కాపు సామాజిక వర్గాన్ని అవమానించేలా చిర్ల జగ్గిరెడ్డి వ్యాఖ్యలు, ప్రవర్తన ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాపులను తక్కువగా చూడడం, తొక్కే ధోరణితో వ్యవహరించడం అన్యాయమని పేర్కొన్నారు. ఇటువంటి వివక్షత్మక వైఖరిని తక్షణమే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. కాపు సమాజానికి న్యాయం చేయాలంటే చిర్ల జగ్గిరెడ్డిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు. ప్రజాస్వామ్యంలో అన్ని వర్గాలకు సమాన గౌరవం ఉండాలన్నది మౌలిక సూత్రమని, దాన్ని ఉల్లంఘించే వ్యాఖ్యలు సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెర్ల గోపాల స్వామి, సలాది నాగేశ్వరావు,నైనాల శ్రీరామచంద్రమూర్తి, దొండపాటి సుబ్బరాజు, వక్కపట్ల లచ్చిబాబు, కొత్తపల్లి కృష్ణ, భావన శ్రీను, మానేపల్లి శ్రీను, ఎలుగుబంటి సాయిబాబు,జాంపోలు వెంకట్రావు,బళ్ళ హరికృష్ణ, సుంకర సోమేశ్వర్రాపు,మద్ది సతీష్,ఆలమూరు మండల కాపు పెద్దలు, కాపు యువత తదితరులు పాల్గొన్నారు.

# డెయిరీ ఫారం ప్రారంభోత్సవంలో పాల్గొన్న డాక్టర్ చల్లా



**ఆలమూరు, జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు వియ్యంకుడు తణుకు వేదనిధి బ్యాంక్ చైర్మన్ గడుగొయ్యల వివేకానంద స్వామి, ఎండి గడుగొయ్యల మణితేజ లు మైలవరంలో భారీ వ్యయంతో గేదెల ఫారం 36 ఎకరాలలో భారీ ప్రాజెక్ట్ 400 గేదెలు, 200 ఆవులు తో ఫారం పెట్టడం జరిగింది. దీనికి వేదపండితులు వేదమంత్రాలతో పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు,ప్రముఖ రియెల్టర్ గౌతు సుబ్రహ్మణ్యం(నాగు),చల్లా నానాజీ దంపతులు, చల్లా లక్ష్మ భూషణం దంపతులు,చల్లా వారి కుటుంబసభ్యులు,బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# సున్నిపెంట పెట్రోల్ బంక్ సమీపంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న సీఐ గంట సుబ్బారావు..!



**శ్రీశైలం జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** సున్నిపెంట వరుస రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున ఆత్మకూర్ డి.ఎస్.పి ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని డిఎస్పి ఆదేశాల మేరకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకునేందుకు సున్నిపెంట సీఐ గంట సుబ్బారావు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు హైదరాబాదు నుంచి శ్రీశైలంవచ్చే వారికి అవగాహన కల్పిస్తూ సీట్ బెల్ట్ డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి మొదలగు పేపర్లన్నీ వెహికల్ లలో ఉంచుకోవాలని పోలీసులు అనేక రకాలుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు రాష్ట్రం దాటి శ్రీశైల దేవస్థానానికి దర్శనార్థం వస్తుఉండడంతో వాహ నాలలోప్రయాణం చేసే వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని ,ఆర్టీసీ బస్సులు రోడ్డు ప్రమాదాలకు గురై పదుల సంఖ్యలో ప్రయాణీకులు మృత్యువాత పడుతుండటంతో వాహనాలను తనిఖీల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బందితో కలిసి ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు,,

## అక్రమ నిర్మాణాల తొలగింపునకు ముందస్తు హెచ్చరిక?




**సున్నిపెంట (శ్రీశైలం జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా, ఆత్మ కూరు మండలం,సుండిపెంట నందు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి ఃహామ్, పథకం,క్రింద 5.00 కోట్ల రూపాయలతో అంతర్గత సీసీ రోడ్లు మరియు సీసీ, కాలు వలు మంజారు చేయ డం జరుగుతోందని .సుండి పెంట గ్రామ ప్రజలకు అత్యంత ముఖ్యమైన ప్రధాన రోడ్లు అనగా బస్టాండు, నుండి పూర్ణానంద ఆశ్రమం,వరకు, బస్టాండు నుండి, స్టోర్ సెంటరు వరకు,,వెస్టన్ కాలనీ,ఫిల్టర్స్ హౌస్,నుండి పాలిటెక్నిక్ కళాశాల,వరకు గల రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వలన వర్షాల కారణంగా రోడ్లు దెబ్బతిన్నందున ప్రజలు తీవ్ర ఇబ్బందులకు లోనవు తున్నారు. పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ వారు పైన తెలిపిన రోడ్ల విస్తరణ మరియు డ్రైనేజీ కాలు వల నిర్మాణ చేపట్టేందుకు?సదరు డిపార్ట్మెంట్ సుండి పెంట అక్రమ నిర్మాణదారులకు మార్కింగ్ ఇవ్వడం జరిగింది. పైన తెలిపిన రోడ్లకు ఇరువైపులా గల దుకాణ దారులకు, ఇంటి యజమానులకు అధికారులు మార్కింగ్ ఇచ్చిన స్థలము వరకు ప్రభుత్వ స్థలము మీరు 10 రోజులలో మార్కు చేసిన స్థలము వరకు ఖాళీ చేసి ఇవ్వవలసినదిగా అధికారులు తెలిపారు.10 రోజులలో అక్రమ నిర్మాణం తొల గించని యెడల 13-01-2026 వ తేదీ ప్రభుత్వం వారే అక్రమ నిర్మాణాలు తొలగించడం జరుగుతుందని. అక్రమణదారులకు తెలుపడం జరిగింది అని అధికారులు తెలిపారు,,,.

## నందికొట్కూరులో సహకార సొసైటీ సిబ్బంది రిలే నిరాహార దీక్షలు



**నందికొట్కూరు, జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని కాలేజీ రోడ్డులో ఉన్న సహకార సొసైటీ బ్యాంకు ఎదుట సోమవారం సహకార సొసైటీ సిబ్బంది రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. జూపాడు బంగ్లా, మిడుతూరు, పగిడ్యాల, పీర్సరావుపేట మండలాలకు చెందిన సొసైటీ సీఈఓలు, సిబ్బంది ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. సొసైటీ సీఈఓ రబ్బానీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దీక్షల్లో 2014ఉ2024 మధ్య కాలానికి సంబంధించిన రెండు పీఆర్సీలను అమలు చేయాలని, 2024లో నియమితులైన ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగులకు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించడంతో పాటు ్పాసిటీ పే నిబంధనలు లేకుండా జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లపై స్పందించకపోతే నాలుగు రోజుల పాటు నిరసన దీక్షలను కొనసాగిస్తామని సహకార సొసైటీ సిబ్బంది హెచ్చరించారు.

## ప్రపంచ తెలుగు మహాసభలలో రియల్ హీరో కొమ్ము దానయ్యకి గొప్ప సత్కారం..



**త్రిపురాంతకం జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం కంకణాలపల్లె గ్రామానికి చెందిన సమాజపు ప్రభావితుడు ,యువ చైతన్యపు ప్రేరణకారుడు, యువ రచయిత, రియల్ హీరో కొమ్ము దానయ్య ఆంధ్ర సారస్వత పరిషత్తు ,ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో 2026 జనవరి 3,4, 5 తేదీలలో శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ, గుంటూరు -- అమరావతిలో నిర్వహించిన మూడవ ప్రపంచ తెలుగు మహాసభలలో శ్రీ జాషువా , కరుణశ్రీ వేదికపై c తెలుగు తల్లికి సహస్ర కవితా నీరాజనం ఃకవి సమ్మేళనంలో పాల్గొనిc ఒక్క అడుగు.. అనే శీర్షికతో విలువైన, విప్లవాత్మకమైన, ప్రేరణా త్మకమైన,ప్రభావితమైన భావాత్మకమైన, సందేశాత్మకమైన, సంచలనమైన, కవిత్వాన్ని కవి సమ్మేళనంలో పాల్గొని, ప్రదర్శించగా అక్కడి అందరి ప్రశంసలు అందుకొని తెలుగు కీర్తిని దశ దిశల వ్యాపించేలా చేసిన యువ రచయిత రియల్ హీరో కొమ్ము దానయ్యను అభినందిస్తూ అభినందన ప్రశంస పత్రాన్ని వివిధ ప్రముఖులు మరియు పలుమార్లు ప్రపంచ రికార్డులు అందుకున్న ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న తల్లిదండ్రులు సంతోషించారు. స్నేహితులు, పిల్లలు,యువకులు అభిమానులు రియల్ హీరో కొమ్ము దానయ్యను నువ్వు నిజంగానే రియల్ హీరో అని పొగడగా, ప్రపంచ వేదికపై కంకణాలపల్లె పేరును మారు మ్రోగేలా నిలబెట్టినందుకు గ్రామ ప్రజలందరూ..రియల్ హీరో కొమ్ము దానయ్య ను అభిమానించసాగారు.

## 3వ సారి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గా రాజనాల


మూడవసారి జిల్లా కాంగ్రెస్ కమిటీ

**( ఏలూరు జిల్లా జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** ఏలూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా మూడవసారి నియమాకమైన గౌరవనీయులు శ్రీ రాజనాల రామ్మోహన్ రావు గారు అందుకు సంబంధించి ఏలూరు జిల్లాలోని పలువురు కాంగ్రెస్ నాయకులు పెద్దలు రాజనాల రామ్మోహన్ రావు గారిని సన్మానించడం అభినందించడం జరిగింది. అభినందించిన వారిలో కొన్నా రామచంద్ర రావు గారు జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రటరీ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు మద్దుకూరి బుచ్చిరాజు గారు కొయ్యలగూడెం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ గుత్తుల సత్యనారాయణ గారు పెద్దపాడు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ రంభ కిషోర్ గారు పలువురు పెద్దలు కాంగ్రెస్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు. నియమితులైన శ్రీ రాజనాల రామ్మోహనరావు గారి ని అభినందిస్తున్న పొన్న రామచంద్రరావు గారు జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రటరీ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మద్దుకూరి బుచ్చిరాజు గారు, కొయ్యలగూడెం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ గుత్తుల సత్యనారాయణ గారు,పెదపాడు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ రంభా కిషోర్ గారు. తదితరులు పాల్గొన్నారు.

## పెదభీంపల్లిలో ఆదివాసి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం




**దేవీపట్నం, జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం పెదభీంపల్లి ఆర్అండ్ఆర్ కాలనీ కేంద్రంగా ఆదివాసి క్రికెట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆదివాసి క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మారేడుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ టీ.జీ. నరేంద్ర ప్రసాద్, రంపచోడవరం డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ జి. శివకుమార్ హాజరయ్యారు. ఉదయం 8.30 గంటలకు కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ను అధికారికంగా ప్రారంభించారు. ప్రారంభ మ్యాచ్ను పోలీస్ డిపార్ట్మెంట్ జట్టు మరియు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ జట్ల మధ్య నిర్వహించారు. ఈ మ్యాచ్కు డీఎఫ్వో జి. శివకుమార్ రిబ్బన్ కట్ చేసి ఆటను ప్రారంభించగా, ఉత్కంఠభరితంగా సాగిన పోటీలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ జట్టు విజేతగా నిలిచింది. ఈ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో పోలవరం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 46 జట్లు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రోజుకు నాలుగు మ్యాచ్ల చొప్పున ఈ టోర్నమెంట్ను నిర్వహించి, జనవరి 12, 2026 వరకు పోటీలు కొనసాగనున్నట్లు వెల్లడించారు. టోర్నమెంట్ ముగింపు రోజున విజేతగా నిలిచిన మొదటి స్థానం, రెండో స్థానం జట్లకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేయనున్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు మడకం బంగారు బాబు, కుంజం వీరస్వామి దొర, కంగల ఉదయ్ కిరణ్ దొర తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ వాలంటీర్లు, ఆదివాసి రాష్ట్ర సభ్యులు, మండల బీజేపీ నాయకులు కారం రామన్న దొర, కోండ్ల సాయిరాం రెడ్డి, యలగాడ నాగేశ్వరరావు, స్థానిక గ్రామస్తులు, క్రీడాభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్ను విజయవంతం చేశారు.

# నల్లరాయి క్వారీల మూసివేత, అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి ఉ ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆదివాసీల ధర్నా






**రంపచోడవరం, జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం పరిధిలో నరసాపురం, ఓజుబంద ప్రాంతాల్లో అక్రమంగా కొనసాగుతున్న నల్లరాయి క్వారీలను తక్షణమే మూసివేయాలని, గ్రామ వెలువేత ఘటనతో పాటు బాధితులపై దాడులకు కారణమైన అధికారులపై ఎస్సీఉఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి సంక్షమ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో రంపచోడవరం మండలం నరసాపురం, గంగవరం మండలం ఓజుబంద గ్రామాల్లో నల్లరాయి క్వారీల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత ప్రజలు పాల్గొన్నారు. అలాగే దిరిసినపల్లి గ్రామానికి చెందిన బల్లెం గంగాభవాని కుటుంబాన్ని వెలివేయడాన్ని నిరసిస్తూ, బాధితులకు అండగా నిలిచిన ఆదివాసీ నాయకులపై దాడి చేయించిన అధికారుల చర్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ, పూర్తి స్థాయి అనుమతులు లేకుండానే పీసా గ్రామ సభలను మేనేజ్ చేస్తూ నరసాపురం, ఓజుబంద గ్రామాల్లో నల్లరాయి క్వారీలను భారీ బ్లాస్టింగ్తో నిర్వహిస్తున్నారని ఆరోపించారు. క్వారీల కారణంగా ప్రజల ఇళ్లు పగిలిపోవడం, వ్యవసాయ భూములు, రహదారులు దెబ్బతినడం జరుగుతోందని, స్టోన్ క్రషర్ మిల్లుల నుంచి వెలువడే దుమ్ము, పొగ వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్రంగా నష్టపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ మైనింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేయకుండా పీజీఆర్ఎస్ దరఖాస్తులను మూసివేస్తున్నారని మండిపడ్డారు. జిల్లాలోని మైనింగ్ శాఖ మొత్తం మైనింగ్ మాఫియాతో కుమ్మక్కై ప్రజలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. క్వారీల వల్ల నష్టం జరుగుతోందని ఐటీడీఏ పీవోకు ఫిర్యాదు చేసినందుకే దిరిసినపల్లి గ్రామానికి చెందిన బల్లెం గంగాభవాని కుటుంబాన్ని గ్రామ వెలివేతకు గురిచేయడం, వారికి అండగా నిలిచిన ఆదివాసీ నాయకులపై దాడులు చేయించడం దుర్మార్గమని అన్నారు. ఈ ఘటనలపై పీజీఆర్ఎస్లో పలు మార్లు ఫిర్యాదు చేసినా, గ్రామ వెలువేతపై కేసులు నమోదు చేయకపోవడం, అలాగే రంపచోడవరం ఎమ్మార్వో, పాడేరు మైనింగ్ ఏడీపై ఎస్సీఉఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయకపోవడం అన్యాయమని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా 1/70 చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ కట్టడాలు తొలగించాలని, పోలవరం జిల్లా పేరు మార్పు చేయాలని, ముఖ్యమంత్రి హామీ మేరకు ఏజెన్సీ ఉద్యోగ నియామక చట్టాన్ని తక్షణమే అమలు చేసి 100 శాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలకే ఇవ్వాలని కోరుతూ కలెక్టర్ పీజీఆర్ఎస్లో వినతిపత్రం సమర్పించారు. తమ డిమాండ్లు నెరవేర్చే వరకు, క్వారీల వల్ల నష్టపోతున్న బాధితులకు న్యాయం జరిగే వరకు, గ్రామ వెలువేతపై కేసులు నమోదు చేసే వరకు, రంపచోడవరం ఎమ్మార్వో, మైనింగ్ ఏడీపై ఎస్సీఉఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని కుంజ శ్రీను స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు, డివిజన్ అధ్యక్షులు మోడిద నూకరాజు, చోడి ఏడుకొండలరావు, బోరగా ఎర్రమ్మ, పీత ప్రసాద్, కంగాల అబ్బాయి దొర, బల్లెం గంగాభవాని, పోడియం అరుణ కుమారి, కుంజం లక్ష్మణరావు దొరతో పాటు పెద్ద సంఖ్యలో బాధిత ప్రజలు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 78 ఫిర్యాదులు

### విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం......

### నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపీఎస్...

**నందికొట్కూరు జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 05-01-2026) నిర్వహించిన cప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 78 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.



**ఫిర్యాదులలో కొన్ని....**

1).ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి సుమారు 7,50,000/-రూపాయలు తీసుకొని డబ్బులు ఇవ్వకుండా ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేసిందని నాకు న్యాయం చేయండని ఇందిరానగర్ ఒంగోలుకు చెందిన ఓబులేసు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

2). ఎల్.ఐ.సి నందు ఏజెంట్ గా పనిచేస్తున్న బి.లక్ష్మనారాయణ నన్ను నమ్మించి 13 సంవత్సరాలకు గాను 1,87,365 కట్టించుకొని 13 సంవత్సరాల తర్వాత 1,06,271 రూపాయలు వస్తుందని ఇదే తీసుకోవాలని నన్ను బెదిరిస్తున్నాడునాకు న్యాయం చేయండని నంద్యాల సాయిబాబా నగర్ కు చెందిన కృష్ణ కుమార్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

3).నువ్వు నాతో కాపురం చేయాలంటే అదనపుకట్నం తీసుకురావాలి లేదంటే బయటికి పో అని నా భర్త నన్ను శారీరకంగా మానసికంగా నిత్యం వేధిస్తున్నాడు నాకు న్యాయం చేయండని గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన బాధితురాలు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

4). మా తల్లి గారికి సంబంధించిన రెండు ఎకరాల పొలాన్ని ఈడిగ. రామకృష్ణ కబ్జా చేసుకొని తన కొడుకు శివ గౌడు పేరు మీద ఎక్కించుకోవాలని ప్రయత్నిస్తున్నాడని నాకు న్యాయం చేయండని డోన్ కోసం చెందిన ఈ. రామకృష్ణ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

5).జేసీబీ తో నా కళ్ళల్లో చెట్లు పీకించి చేనుకు అడ్డంగా రాస్తా లేకుండా చేశారని నాకు న్యాయం చేయండని మిడ్తూరు మండలం తలముడిపి గ్రామానికి చెందిన అంకిరెడ్డి జిల్లా స్పీకి ఫిర్యాదు చేశారు.

# ముసురుమిల్లి గ్రామ సభలో అభివృద్ధిపై సమీక్ష ఉ నీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు




**రంపచోడవరం, జనవరి 05బీ (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం ముసురుమిల్లి గ్రామ సచివాలయంలో సర్పంచ్ కోసు రమేష్ బాబు అధ్యక్షతన గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి, మౌలిక వసతులు, ప్రభుత్వ పథకాల అమలుపై విస్తృతంగా చర్చించిన ఈ సభకు ఎంపీటీసీ సభ్యులు వంశీ కుంజం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వంశీ కుంజం మాట్లాడుతూ, పంచాయతీ పరిధిలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా పంచాయతీ పాలకవర్గం ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. రంపచోడవరాన్ని నూతనంగా పోలవరం జిల్లాగా ఏర్పాటు చేయడం ద్వారా అభివృద్ధికి కొత్త అవకాశాలు లభించాయని, వాటిని సద్వినియోగం చేసుకునే బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులపై సమానంగా ఉందని పేర్కొన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు నిరాటంకంగా కొనసాగాలంటే ప్రతి కుటుంబం ఇంటి పన్నులను పూర్తిస్థాయిలో చెల్లించాలని ఆయన పిలుపునిచ్చారు. పన్నుల వసూలు పెరిగితే పంచాయతీ ద్వారా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతులతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు మరింత సమర్థంగా అమలు చేయవచ్చని వివరించారు. జాతీయ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం తాజాగా "వికసిత్ భారత్ ఉ జీ రామ్ జీ"గా నామకరణం చేసిందని తెలిపారు. పేరు మార్పుతో పాటు ఉపాధి హామీ కింద పని దినాలను 100 రోజుల నుంచి 125 రోజుల వరకు పెంచడం జరిగిందని వెల్లడించారు. ఇటీవల నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశంలో ఉపాధి హామీ వేతనాలపై చర్చించగా, వచ్చే పది రోజులలో వేతనాలు చెల్లించనున్నట్లు సంబంధిత అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో చెత్తను సక్రమంగా నిర్వహించేందుకు ప్రత్యేక స్థలాన్ని గుర్తించడం జరిగిందని, ఈ అంశంపై గ్రామ సభలో సుదీర్ఘంగా చర్చించి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. ఇది గ్రామ పరిశుభ్రతకు, పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ గ్రామ సభలో పంచాయతీ ప్రజలు, వార్డు సభ్యులు, పీసా ఉపాధ్యక్షులు, పీసా కార్యదర్శులు, మాజీ సీతపల్లి గుడి చైర్మన్ బొబ్బా శేఖర్, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొని తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామాభివృద్ధి దిశగా సభ విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు



**గోకవరం, జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) డైరెక్టర్ జ్యోతుల నెహ్రూను గోకవరం మండలానికి చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు సోమవారం జగ్గంపేటలోని పార్టీ కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే నెహ్రూకు జనసేన నాయకులు జ్ఞాపికను అందజేసి, సాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, నూతన సంవత్సరం అందరికీ శుభఫలితాలు అందించాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతం కోసం జనసేన శ్రేణులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం ఆయన కూడా జనసేన నాయకులు, కార్యకర్తలకు తిరిగి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన టౌన్ యూత్ అధ్యక్షులు సుబ్బారావు, గోకవరం మండల మీడియా విభాగం అధ్యక్షులు మహిపాల పాండురాజు, సీనియర్ నాయకులు ఉంగరాల శివాజీ, విద్యా కమిటీ చైర్మన్ నక్కా రామరాజు, మల్లిడి రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సర్పంచ్, ఉప సర్పంచుల సన్మాన కార్యక్రమానికి హర్యానా మాజీ గవర్నర్ దత్తాత్రేయ, ప్రభుత్వ విప్ బీర్లను ఆహ్వానించిన కేవైసీ నాయకులు....



**హైదరాబాద్ జనవరి ఐదు. (అఖండభూమి న్యూస్):** జనవరి 11న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే తెలంగాణ కురుమ సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్, ఉప సర్పంచ్ ల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర నాయకులు హర్యానా మాజీ గవర్నర్, కురుమ కుల పెద్దన్న బండారు దత్తాత్రేయను, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కురుమ యువ చైతన్య సమితి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## కుత్బుల్లాపూర్ ట్రస్మా నూతన కమిటీ ఎన్నిక అభినందించిన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి




**కుత్బుల్లాపూర్, జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి తెలిపారు. ఆదివారం కుత్బుల్లాపూర్ మండలం పరిధి (పూర్ణిమ భవన్) లో ఏర్పాటు చేసిన ట్రస్మా మండల సర్వసభ్య సమావేశం ఎన్నికల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై కొత్తగా కొలువుదీరిన కుత్బుల్లాపూర్ మండల నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. జే నాగరాజ్ గౌడ్ ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎలక్షన్ కమిషనర్ గా నిర్వహించిన ఎన్నికలో నలుగురు సభ్యులు అధ్యక్ష పదవికి నామినేషన్ సమర్పించగా ప్రధాన కార్యదర్శిగా ఒకరు, ఆర్థిక కార్యదర్శిగా ఇద్దరు నామినేషన్ సమర్పించారు. దీనికి పెద్దలందరూ సమక్షంలో ఎన్నిక ఓటింగ్ కాకుండా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం కొరకు పోటీలో నిలిచిన నలుగురు అధ్యక్షులలో ముగ్గురు గౌరవంగా పెద్దలపై ఉన్న గౌరవంతో ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించి అధ్యక్షులుగా జీ తిరుపతిరెడ్డిని , ప్రధాన కార్యదర్శిగా నర్సిరెడ్డిని, కోశాధికారిగా డాక్టర్ టీ పవన్ కుమార్ ల ఏకగ్రీవ ఎన్నికకు సహకరించి నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికలకు సహకరించిన షబానా అఫ్రోజ్, డాక్టర్ బోసాని బాలరాజు బల్వంత్ కుమార్ లకు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ డాక్టర్ బోసాని బాలరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డేనియల్ రాజ్ వనజ అశోక్, మహబూబ్నగర్ జిల్లా నుండి విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు మెగా రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఈశ్వర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి అశోక్, మేడ్చల్ జిల్లా కోశాధికారి కే పరశురామ్ గౌడ్, మేడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు కే శ్రీనివాసచారి, సీనియర్ కరస్పాండెంట్ టీ కోటిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు మండల ప్రాథమిక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు పేరుపేరునా కృతజ్ఞత అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు జి తిరుపతిరెడ్డి ప్రధాన కార్యదర్శి కే నర్సిరెడ్డి ఆర్థిక కార్యదర్శి డాక్టర్ టీ పవన్ కుమార్ లను రాష్ట్ర , జిల్లా మండల సభ్యులు సన్మానం చేశారు.

# కేటీఆర్ వైఖరి మార్చుకోవాలి...

గాంధీ కుటుంబంపై మాట్లాడే అర్వత్త సిఆర్ కు లేదు...

ప్రభుత్వ విప్ బీర్ల...



**ఆలేరు జనవరి 5. (అఖండభూమి న్యూస్):** దేశం కోసం సర్వం త్యాగం చేసిన గాంధీ కుటుంబానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లను విమర్శించే స్థాయి బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ కు లేదని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం నాడు హైదరాబాదులోని శాసనసభ పరిధిలోని మీడియా పాయింట్ దగ్గర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశం కోసం తమ కుటుంబాన్ని పోగొట్టుకున్న సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై మాట్లాడే ముందు కేటీఆర్ తన సోదరి చేసిన ఆరోపణలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. తమ కుటుంబంలోని హరీష్ రావు, కవితలతో జరుగుతున్న విభేదాలతో విసుకు చెందిన పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఫామ్ హౌస్కే పరిమితం అయ్యారని అన్నారు. కల్వకుంట్ల కుటుంబంలో పదవుల కోసం పోటీపడుతూ, రచ్చుక్కడాన్ని జీర్ణించుకోలేక గాంధీ కుటుంబం పై అవగాహన రాహిత్యంతో కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. గాంధీ కుటుంబం వల్లనే మీ నాన్న ముఖ్యమంత్రిగా, నువ్వు (కేటీఆర్), నీ బావ హరీష్ రావు, నీ చెల్లి కవిత ఎంపీగా, ఎమ్మెల్సీగా పదవులు అనుభవించిన విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. గత పది సంవత్సరాలు తమ చేతిలో అధికారం ఉందనే అహంకారంతో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో వెనుకబాటుతనానికి గురిచేసి, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన మీ బండారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం బయటపడుతుందని అక్కస్సుతోనే కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. త్యాగాల కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. గత శాసనసభ, పార్లమెంటు, ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పినప్పటికీ కేటీఆర్ వైఖరిలో మార్పు రాలేదని చెప్పారు. హాలో కల్వకుంట్ల కుటుంబానికి త్వరలోనే ఇంటికే పరిమితం చేసేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని జోష్యం చెప్పారు....

# రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సమన్వయంతో ముందుకు సాగాలి

శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి సూచన...



**హైదరాబాద్ జనవరి ఐదు. (అఖండభూమి న్యూస్):** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్లు భవనాల శాఖ చర్యలు తీసుకోవాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రోడ్లు భవనాల శాఖ మంత్రి, రవాణా శాఖ మంత్రులకు సూచించారు. సోమవారం నాడు శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు జరిగిన అనేక సందర్భాలలో రోడ్లపై గుంతలు ఉన్న ప్రాంతాలలోనే జరుగుతున్నాయని అన్నారు. ముందుగా వెళ్లే వాహనలు రోడ్డుపై గుంతలను గమనించి, ఒక్కసారిగా తమ వాహనాల వేగాన్ని తగ్గించడంతో వెనక నుండి వస్తున్న వాహనాలు ముందు వాహనాన్ని ఢీకొట్టిన సందర్భాలు కోకొల్లలు అని గుర్తు చేశారు. రోడ్లపై ప్రమాదాల నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ బోర్డులను ఎందుకు ఏర్పాటు చేస్తలేరని నిలదీశారు. ఆర్ అండ్ బి, పోలీసు, ట్రాన్స్పోర్ట్ అధికారులు సమన్వయంతో ముందుకు సాగి రోడ్డు ప్రమాదాల నివారణ కోసం చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ప్రధానంగా రోడ్లపై ఆర్టీసీ బస్సులు, లారీలు నిలపడంతో జరిగిన ప్రమాదాలు సైతం ఉన్నాయని అన్నారు. విలువైన ప్రాణాలను, ఆస్తులను రక్షంచుకునేందుకు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు....

# తెలంగాణ తిరుపతిలో మహిళ క్యాంటీన్లను ఏర్పాటు చేయాలి



శాసనసభలో మంత్రి సీత కనుకోరిన ప్రభుత్వ విప్ బీర్ల....

**ఆలేరు జనవరి 5.(అఖండభూమి న్యూస్):** తెలంగాణ తిరుపతిగా పేరు పొందిన యాదగిరిగుట్ట దేవస్థానానికి నిత్యం వేలాది భక్తులు శ్రీ యాదగిరి లక్ష్మనరసింహ స్వామివారి దర్శనం కోసం భక్తులు నిత్యం వస్తుంటారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం నాడు శాసనసభ సమావేశాలలో భాగంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో మహిళ క్యాంటీన్లను ఏర్పాటు చేయడం వలన మహిళలు అభివృద్ధితో పాటు సమాజంలో గౌరవం పెరిగిందని చెప్పారు. తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షత్రం యాదగిరిగుట్టలో భక్తుల సౌకర్యార్థం మహిళా క్యాంటీన్లను యాదగిరిగుట్టలో ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్కను కోరారు. ఈ విధానం ద్వారా యాదగిరిగుట్ట పరిసర ప్రాంత మహిళలు ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరపున మహిళా క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుండి మహిళకు పెద్దపీట వేయడం వలన ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 70% శాతం మెజార్టీ రావడానికి ప్రధాన కారణమని అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, మహిళలను పెట్రోల్ బంకులకు యజమానులను చేయడం, ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళలకు కేటాయించడంతో సమాజంలో వారికి ఆత్మ గౌరవం పెరిగిందని చెప్పారు. గత 10ఏళ్ల పాలనకు, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనలో మహిళలు కాంగ్రెస్ పార్టీని సొంత కుటుంబం అనే ఆలోచనతో మద్దత్తు ఇవ్వటం జరిగిందని వివరించారు. గత ప్రభుత్వం విస్మరించిన వడ్డీలేని ఋణలు, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం మూడు దఫాలుగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వ విధానాలద్వారా మహిళలు ఆర్థిక బలోపేతం అవుతున్నారని తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ చీరలు మహిళ సంఘాలకే వస్తాయనే ఆలోచనలో మహిళలు ఉన్నారని అన్నారు. 18 సంవత్సరాలు నిండి 90 సంవత్సరాల వృద్ధ మహిళలకు కూడా చీరలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు .గత ప్రభుత్వం 60 రూపాయల చీరలు పంచి మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని ఆరోపించారు, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం నేతన్నలతో నెచిన విలువైన చీరను అర్హులైన మహిళలందరికీ ఇవ్వాలని కోరారు. తల్లిగారి ఇంటి నుండి మాఅన్న రేవంతన్న పంపిస్తున్న చీర కట్టుకోవాలని మహిళలు సంతోషిస్తున్నట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క మహిళా క్యాంటీన్లను యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ ద్వారా సమాచారాన్ని తీసుకుంటానని హామీ ఇచ్చారు. అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు....

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశాము

రాఘవపురం సర్పంచ్ యతీశ్వర్ గౌడ్....

**ఆత్మకూర్ ఎం జనవరి 5. (అఖండభూమి న్యూస్):** ఆదివారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను గ్రామ అభివృద్ధి కోసం నిధులు కేటాయించమని కోరుతూ మర్యాదపూర్వకంగా మాత్రమే కలిసామని యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలోని రాఘవపురం సర్పంచ్ యతీశ్వర్ గౌడ్ చెప్పారు. సోమవారం నాడు ఆయన అఖండభూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ సోమవారం నాడు అఖండభూమి న్యూస్ లో తాము కాంగ్రెస్ పార్టీలో చేరామని రావడం బాధాకరమని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం మాత్రమే గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పుర ప్రముఖులతో కలిసి ఎమ్మెల్యే ఐలయ్యను కలిశామని స్పష్టం చేశారు..

# లింక్ రోడ్డు పనులు ప్రారంభం

-15,16,35 వార్డుల్లో టియుఎఫ్ఐడిసి నిధులతో..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం 15,16,35 వార్డుల్లో టీయూఎఫ్ ఐ డి సి నిధులతో బి టి లింకు రోడ్ల పనులు సోమవారం పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, జిల్లా కార్యదర్శి పోల్కం వేణు, సీనియర్ నాయకుడు ఆకుల శ్రీను, సుంకి రంగన్న, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, కుకునూరు లింగన్న, ధోని ప్రకాష్, మనీ పరిశీలించారు. నూతన మున్సిపల్ భావన నిర్మాణానికి ఐదు కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

# విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించాలి

-మున్సిపల్ కార్యాలయం లో జరిగిన అవినీతిపై..

-2014 నుండి 2024 వరకు..

-100 కోట్ల వరకు అవినీతి పై..

-రాష్ట్రంలోనే అవినీతి మున్సిపల్ గా ఆర్మూర్ మున్సిపల్..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్: 04 (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, మున్సిపల్ కార్యాలయంలో 2014 నుండి 2024 పది సంవత్సరాల్లో సుమారు 100 కోట్ల అవినీతి జరిగిందని, అలాగే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు ఒకరిపై ఒకరు చేసుకుంటున్న ఆరోపణలపై విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన అఖండ భూమి ప్రతినిధితో మాట్లాడుతూ అక్రమంగా అసైన్డ్, ఓపెన్ ఫ్లాట్ భూములకు ఇంటి నెంబర్లను కేటాయించడమే కాకుండా గత కమిషనర్ లు, పాలకవర్గం లక్షల్లో డబ్బులు వసూలు చేశారన్నారు, ఇంతే కాకుండా బినామీల పేర్లతో అసైన్డ్ భూములను రిజిస్ట్రేషన్ సైతం చేసుకున్నట్లు తెలిసిందన్నారు. మున్సిపల్ పరిధిలో ఉన్న అసైన్డ్ భూములన్నింటికీ అక్రమంగా ఇంటి నెంబర్లను ఇచ్చారని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తీసుకోవడం లోను ఒక్కొక్కరి వద్ద లక్షల్లో



వసూలు చేసి, 10 పర్సెంట్ భూములను అమ్మి సొమ్ము చేసుకున్నారని, మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందే చెప్పుకుంటున్నారని ఆరోపించారు. 1o1 నాసిరకం వాహనాల కొనుగోలులో అవకతవకలు జరిగాయని, వాహనాల్లో పోసే డిజిల్లో, వాహనాల రిపేరు ఇంజనీరింగ్ పార్ట్స్ లోను, మున్సిపల్ మడిగే అద్దె విషయంలో, 50 లక్షలతో కొనుగోలు చేసిన నాసిరకం స్వీపింగ్ మిషన్ తదితర వాటిపై జరిగిన అవకతవకలపై విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపిస్తే ఎవరు ఎన్ని కోట్లు మెక్కారో పక్కాగా లెక్క తేలుతుందన్నారు. ఆర్మూర్ కు కమిషనర్ గా రావడానికి జం పరిస్థితులను నెలకొల్పారని అన్నారు, మొత్తానికి రాష్ట్రంలోనే అవినీతి ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంగా మార్చి ఆర్మూర్ పరువు తీశారన్నారు.

# ఐదు కోట్లతో నూతన మున్సిపల్ భవనం

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ..

-త్వరలోనే ముహూర్తం ఖరారు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఇప్పుడు ఉన్న మున్సిపల్ భవనం సిబ్బంది కార్యకలాపాలకు సైతం సరిపోవడం లేదని, వర్షాకాలం గోడల పెచ్చులు ఊడి పడుతున్నాయని, నూతన భవన నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరగా దీనికి స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 5 కోట్ల రూపాయలను మంజూరు చేయడమే కాకుండా త్వరలో ఆర్మూర్ నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు చెప్పి, తన చేతుల మీదుగా మున్సిపల్ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తానని చెప్పడం సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. నూతన మున్సిపాల్ భవన నిర్మాణానికి మార్కెట్ కమిటీలో, లేదా పాత ఎంపీడీవో కార్యాలయం ఉన్నచోట నూతన మున్సిపల్ కార్యాలయాన్ని నిర్మాణం చేయనున్నట్లు చెప్పారు. పట్టణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరనుందన్నారు. ఆర్మూర్ నియోజకవర్గ ప్రజల సంతోషంగా ఉండటమే తనకు కావాలని అఖండ భూమి ప్రతినిధికి చరవాణిలో తెలిపారు.

# శ్రీ వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో రూపొందించిన భక్తిమాల పుస్తకం ఆవిష్కరణ



**సూర్యాపేట, జనవరి 05, అఖండ భూమి న్యూస్):** భక్తులు నిత్యం భగవాన్ నామ స్మరణ చేసుకొనే విధంగా శ్రీ వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో భక్తిమాల పుస్తకం ముద్రించి ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు శ్రీ వాసవి సేవాసమితి అధ్యక్ష,కార్యదర్శులు బచ్చు పురుషోత్తం,దేవరశెట్టి నాగరాజు కోశాధికారి సోమా ప్రవీణ్ కుమార్ లు తెలిపారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత ఆలయం లో కమిటీ సభ్యులతో కలిసి పుస్తకాలను ఆవిష్కరించి భక్తులకు ఉచితంగా వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం భక్తులు పూజ గదిలో చదువుకునే విధంగా శివుడు,ఆంజనేయ స్వామి, గణపతి,అయ్యప్ప ,సాయి బాబా, సంతోషిమాత, వెంకటేశ్వర స్వామి అష్టోత్తర నామాలతో పాటు హనుమాన్ చాలీసా పారాయణం, దీపారాధన శ్లోకం, లింగాష్టకం మహాసంపదలిచ్చు మణిద్వీప వర్ణన, శ్రీ కనకధార స్తోత్రం, సిద్ది మంగళ స్తోత్రం తో పాటు సత్యనారాయణ స్వామి హారతి, శ్రీ మహాలక్ష్మ హారతులను ఈ పుస్తకంలో ముద్రించినట్లు తెలిపారు. గతంలో సంతోషిమాత పాటలు, బతుకమ్మ పాటలు పుస్తకాలు సైతం ముద్రించి భక్తులకు ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. శ్రీ వాసవి సేవాసమితినీ సూర్యాపేట జిల్లాలో మొదటి స్థాపించి ముమ్ముందు ఎన్నో సామాజిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక,సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని ఆసక్తి గలవారు సభ్యులుగా చేరి సేవలు అందించవచ్చు అని తెలిపారు. త్వరలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారము అనంతరం అనారోగ్యంతో ఉన్న పేదవారిని గుర్తించి వారికి ఉచితముగా మందులతో పాటు,పేద సరస్వతీ పుత్రులకు ఆర్థిక సహకారం అందించనున్నట్లు తెలిపారు. పుస్తక ముద్రణకు సహకరించిన భక్తులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మిరియాల సుధాకర్ ,పోతుగంటి వెంకటేశ్వర్లు, కలకోటి నరసయ్య, సవరాల సత్యనారాయణ, కొత్త మల్లికార్జున్,సహాయ కార్యదర్శులు సోమ సుమన్, కుంచపర్తి రాజు, బచ్చు శ్రీనివాస్, వీరవెల్లి విజయ శంకర్, మహంకాళి ప్రణీత్, కొండ అనిల్ కుమార్, బిక్కు మల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జర్నలిస్టుల సంక్షమమే టీడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం

- సూర్యాపేటలో భారీగా సభ్యత్వ నమోదు



**సూర్యాపేట టౌన్, జనవరి 05(అఖండ భూమి న్యూస్):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై ఉద్యమించడంతో పాటు యూనియన్ బలోపేతానికి భారీ స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కేంద్రంలో ఫెడరేషన్ సూర్యాపేట అడ్ హక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా అడ్ హక్ కమిటీ కన్వీనర్, కో కన్వీనర్లు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులు రాష్ట్రంలో గుర్తింపు పొందాల్సిన అవసరం ఉందన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో జర్నలిస్టుల సమస్యలు తీవ్రంగా నిర్లక్ష్యం చేయబడ్డాయని, ఇప్పుడు కొత్తగా ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై జర్నలిస్టుల హక్కుల కోసం న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం అని అన్నారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇల్లు,ఇంటి స్థలం, హెల్త్ కార్డు, అక్రిడిటేషన్ కార్డు లభించాలన్నదే టీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన డిమాండ్ అని, ఈ డిమాండ్ల పై ప్రభుత్వం స్పందించకపోతే, దశలవారీగా పోరాటం చేపడతామని, అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల పక్షన పోరాడేందుక టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలోపేతం అవుతుందని అన్నారు. సూర్యాపేట జిల్లాలో సభ్యత్వ నమోదు జరుగుతుందని, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాల్లో జరిగే సభ్యత్వ నమోదు సందర్భంగా జర్నలిస్టులు సభ్యత్వం తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. త్వరలో జిల్లా మహాసభ జరుగుతుందని, సభ్యులందరు మహాసభకు సమాయత్తం కావాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు తమ సభ్యత్వాలు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పాల్వాయి జానయ్య, కో కన్వీనర్లు ముషం హరిప్రసాద్, లింగాల సాయిబాబా, శ్రీరాముల కృష్ణ, నందిపాటి సైదులు, గూడపూరి ప్రభు, నజీర్ ఖాన్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన్ నిర్మించాలి

టీఎస్ జెఏ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతియుత పాదయాత్రకు మద్దతిచ్చి మాట్లాడిన- సీనియర్ పాత్రికేయులు- భూపతి రాములు గౌడ్

సుంకర బోయిన వెంకటయ్య యాదవ్

ప్రెస్ క్లబ్ భవన్ నిర్మించేంతవరకు విశ్రమించేది లేదు

టీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు- కందుకూరి యాదగిరి

సూర్యాపేట జిల్లా కేంద్రంలో శాంతియుత పాదయాత్ర నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందించిన జర్నలిస్టులు




**సూర్యాపేట, డిసెంబర్ 05, (అఖండ భూమి న్యూస్):** ఎంతో పోరాట చరిత్ర కలిగిన ఉద్యమ చరిత్ర కలిగిన సూర్యాపేట జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల ఆత్మగౌరవ ప్రతీక సొంత (ప్రెస్ క్లబ్( భవనం లేకపోవడం విచారకరమని సీనియర్ పాత్రికేయులు భూపతి రాములు గౌడ్, సుంకర బోయిన వెంకటయ్య యాదవ్ అన్నారు. సోమవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో పాత బస్టాండు నుండి పీఎస్ఆర్ సెంటర్ వాణిజ్య భవనం శంకర్ విలాస్ సెంటర్ మీదుగా గాంధీ బొమ్మ వరకు నిర్వహించిన శాంతియుత పాదయాత్రకు వారు మద్దతు నిచ్చి మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అయ్యేందుకు అసోసియేషన్లకు యూనియన్లకు అతీతంగా ఎవరు జర్నలిస్టుల సంక్షమం కోసం ఉద్యమాలకు పిలుపునిచ్చిన తాము తప్పకుండా పాల్గొంటామని తెలిపారు.ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో సొంత భవనం లేక జర్నలిస్టులు చెట్ల కింద ప్రైవేటు భవనాల కింద హొటలలో టీ స్టాల వద్ద గడపాల్సిన దుస్థితి ఏర్పడిందని సమాజానికి అక్షరాల కాంతులను నింపి ప్రజలను చైతన్య పరుస్తున్న ఫోర్త్ ఎస్టేట్ గా కొనసాగుతున్న మీడియా ప్రతినిధులకు నిలువనీయుడా లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు ఇన్సూరెన్సులు ఇవ్వాలని కోరారు. వర్కింగ్ లో ఉన్న ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు ఇచ్చి దాని ద్వారా రాష్ట్రంలో ఎక్కడికైనా ఎలాంటి చార్జీలు లేకుండా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంకా జర్నలిస్టులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని అవన్నీ పరిష్కరించే వరకు తాము దఫలవారీగా ఉద్యమం చేపడతామని తెలంగాణ సాధించుకోవడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందని ప్రభుత్వాలు నిలబడాలన్న కూలిపోవాలన్న జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉంటుందని దీన్ని గుర్తుచేసుకొని ప్రభుత్వం జర్నలిస్టులను విస్మరించకుండా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే కొనేందుకు అన్ని యూనియన్ల వారు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్జెఏ అసోసియేషన్ జర్నలిస్టులతో పాటు ఇతర యూనియన్లకు సంబంధించిన పలువురు సీనియర్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు

# సిఐటియు జాతీయ కౌన్సిల్ సభ్యులుగా కల్లూరి ఎన్నిక



**భువనగిరి జనవరి 5. (అఖండభూమి న్యూస్):** సిఐటియు జాతీయ 18వ మహాసభలు విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ ఆడిటోరియం హాలులో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరిగాయి. తెలంగాణ తెలంగాణ లోని యాదాద్రి భువనగిరి జిల్లా తరపున మహాసభలకు హాజరైన కల్లూరి మల్లేశం జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. కల్లూరి మల్లేశం విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐ రామన్నపేట డివిజన్ కార్యదర్శిగా, ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా, కేంద్ర నాయకులుగా, గొర్రెలు మేకలు పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులుగా, కార్యదర్శిగా, ఉమ్మడి నల్లగొండ జిల్లా గొర్రెల, మేకల పెంపకం దారుల సహకార సంఘం డైరెక్టర్ గా, యాదాద్రి భువనగిరి జిల్లా టీ మాస్ కన్వీనర్ గా, సిఐటియు ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులుగా, యాదాద్రి భువనగిరి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులుగా, ప్రస్తుతం జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఆయన జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ గత 27 సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై వివిధ ప్రజా సంఘాలలో పనిచేస్తున్నానని చెప్పారు. తన పనిని గుర్తించి నాయకత్వం జాతీయ కమిటీలో బాధ్యతను అప్పగించిందని తెలిపారు. రానున్న రోజులలో కార్మిక సమస్యలపై, ప్రజా సమస్యలపై ఉద్యమాలను నిర్వహిస్తూ, సిఐటియు పటిష్టత కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మిక సంఘాల ఐక్యత కోసం, ఐక్య ఉద్యమాల కోసం పనిచేస్తానని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని, నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు....

# ప్రజావాణి లో 91 దరఖాస్తులు...

జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణి లో 91 దరఖాస్తులు వివిధ శాఖలకు సంబంధించిన ఆయా దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఇస్తూ అర్జీదారుని సమస్యను క్లుప్తంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, డి డబ్ల్యు ఓ, డబుల్ బెడ్ రూమ్, వ్యవసాయం, పంచాయితీ, తదితర దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మార్కవుట్ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే భూ భారతి, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆన్నారు. అనంతరం 90 వ జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీ (డీఐపీసీ) సమావేశం సోమవారం ఐడి ఓసిలో జిల్లా డిఐపిసి చైర్మన్ , జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన, డి ఐ పి సి కమిటీ సభ్యుల సమక్షంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ టీజీఐఐ పాస్ ఆన్లైన్ ద్వారా అందిన మొత్తం 1,552 దరఖాస్తులు పరిశీలనకు రాగా, వాటిలో 1,507 దరఖాస్తులు పరిశీలించి ఆమోదించబడినవని, వివిధ కారణాల వల్ల 210 దరఖాస్తులు తిరస్కరించబడినవని అన్నారు. అదేవిధంగా టి-పి ఆర్ ఐ డి ఏ పథకం (డి.ఎస్.పి) కింద అజెండా అంశాలను కమిటీ చర్చించింది. ఈ పథకం కింద 5 దరఖాస్తులకు పెట్టుబడి రాయితీగా రూ.16,71,090/- (పదహారు లక్షల డెబ్బై ఒక వేల తొంభై రూపాయలు మాత్రమే) మంజూరు చేయబడిందన్నారు. అలాగే టి ఎస్ పి కేటగిరీ కింద 5 దరఖాస్తులకు పెట్టుబడి సబ్సిడీగా రూ.18,05,206/- (పద్దెనిమిది లక్షల ఐదు వేల రెండువందల ఆరు రూపాయలు మాత్రమే) మంజూరు చేయబడిందని ఇంకా, రెండు కోల్ అలాట్మెంట్ ప్రతిపాదనలను కమిటీ ఆమోదించి, తదుపరి చర్యల నిమిత్తం ప్రధాన కార్యాలయానికి పంపించడం జరిగిందన్నారు. ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఇండస్ట్రీ ఆఫీసర్ లాలూ, డిఐపిసి సంబంధిత శాఖల జిల్లా అధికారులు, కమిటీ సభ్యులు , తదితరుకు పాల్గొన్నారు.

# బిబిపేట అయ్యప్ప స్వాముల శబరి యాత్ర



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ జనవరి 5 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బిబిపేట శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయంలో 41 రోజుల మాల దీక్ష వేసుకొని సోమవారం 39 మంది స్వాములు చంద్రశేఖర్ గురుస్వామి , మనోజ్ పాండే ,పంతులు స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి ధరించి శబరిమలైకు తరలి వెళ్లారు. ఇరుముడి కార్యక్రమానికి వచ్చిన స్వాములందరికీ అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు స్వామి, కార్యదర్శి నాగేశ్వర్ స్వామి, కోశాధికారి పరశురామగౌడ్ స్వామి, అయ్యప్ప సేవా సంఘం భక్తులు, మాల స్వాములు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 06-01-2026

## గ్రామ సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్కు వినతిపత్రం అందజేసిన శేఖర్...



**యాదగిరిగుట్ట జనవరి 5. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపూర్ గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు కర్రె చంద్రశేఖర్ సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే లో భాగంగా ఆయన గ్రామంలోని సమస్యలను వివరిస్తూ, వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన సమస్యల పరిష్కారం కోసం నిధులను కేటాయించి, ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు జిల్లా కలెక్టర్ కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు....

## గ్రామ పరిశుభ్రత కోసం అందరూ భాగస్వాములు కావాలి.

సర్పంచ్ భాస్కర్ పిలుపు....





**రాజపేట జనవరి 5. (అఖండభూమి న్యూస్):** గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని కుర్రారం గ్రామ సర్పంచ్ బొడ్డు భాస్కర్ అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని కుర్రారం గ్రామంలో ఆయన ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు, గ్రామ పుర ప్రముఖులు, పంచాయతీ సిబ్బందితో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వీధులను శుభ్రం చేసి, చెత్తను తొలగించామని అన్నారు. వీధులలోని పిచ్చి మొక్కలను తొలగించి, గ్రామ పరిశుభ్రత కోసం ప్రజలు సహకరించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ ఉట్కూరి రవీందర్, వార్డు సభ్యులు ఎర్రగుంట ప్రభాకర్, మేడి స్వరూప, వడ్లూరి కవిత, ఎండి యూసుఫ్, మానస కృష్ణ, అంగన్వాడి టీచర్లు రోండ్ల స్వప్న, ఆశ వర్కర్ ఎర్రగుంట స్వరూప, మహిళా సంఘం అధ్యక్షురాలు వల్లూరి దీవెన, ఫీల్డ్ అసిస్టెంట్ జంగిటి మదులత, గ్రామ ప్రథమకులు గంపల ఆంజనేయులు, పాండవుల నరేందర్, బసవరాజు, వల్లూరి సంజీవ, గ్రామపంచాయతీ సిబ్బంది ఎర్రగుంట రాజు, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మోరంపల్లి బంజరు సర్పంచ్ సుభద్రకి ఘనంగా సన్మానం



**మోరంపల్లి బంజరు, జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజరు గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ బొర్రా సుభద్రను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సుభద్ర మాట్లాడుతూ... పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.అలాగే గ్రామపంచాయతీలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ముందుండి పని చేస్తానని తెలిపారు.గ్రామ అభివృద్ధి, విద్యాభివృద్ధికి సర్పంచ్ అందిస్తున్న సహకారాన్ని ప్రశంసిస్తూ ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు,విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొని సర్పంచ్ సుభద్రకు హార్దిక అభినందనలు తెలియజేశారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న బండ్రు...



**ఆలేరు జనవరి 5.(అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని మధురానగర్ లో గల తెలంగాణ మహిళ సహకార సంస్థ ఆవరణలో ఏర్పాటు చేసిన జై భవాని (ఎస్ హెచ్ జి) ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తో కలిసి రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతర గోడ ప్రతులను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి....



**హైదరాబాద్ జనవరి 5. (అఖండభూమి న్యూస్):** మేడారం సమ్మక్క, సార్లమ్మ మహా జాతర 2026 సందర్భంగా ముద్రించిన గోడప్రతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారం జాతరను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జాతరకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్పు డాక్టర్ రామచంద్రనాయక్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఆలయ పూజారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు....

## అసూయతో విషం చిమ్ముతున్నారు...



**బూర్గంపాడు, జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** పినపాక నియోజకవర్గం అభివృద్ధిని చూసి ఈర్ష్యా దేశంతో రగిలిపోతున్న మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీని మరియు స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును విమర్శిస్తున్నారని బూర్గంపాడు పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...పినపాక నియోజవర్గంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ద్వారానే అభివృద్ధి జరిగిందనేది జగమెరిగిన సత్యం అని అదేవిధంగా భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ సాధించడంలో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కృషి పినపాక నియోజకవర్గ ప్రజలు మర్చిపోలేరని అన్నారు.కిన్నెరసాని ప్రాజెక్టు నుండి కాలువల ద్వారా రైతుల పొలాలకు నీరు అందించిన ఘనత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుది అన్నారు.ప్రతి పేదవాడికి సన్నబియ్యం అందించడం,మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం,అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు,200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అభివృద్ధి పథకాలతో ప్రజల మనసును గెలుచుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో అత్యధిక సర్పంచ్ స్థానాలను ప్రజలు అందించారని ఇది చూసి ఓర్వలేకనే మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు విమర్శలు చేస్తున్నారని అన్నారు. విద్యావంతుడు రెండు పర్యాయాలు శాసనసభ్యుడిగా పనిచేసిన అనుభవం ఉండి ఇటువంటి చవకబారు విమర్శలు చేయడాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో బూర్గంపాడు సర్పంచ్ మందా నాగరాజు,సారపాక సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్,బూర్గంపాడు ఉపసర్పంచ్ గుండె వెంకన్న,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్ , బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కన్నేపల్లి శివ, నాయకులు భజన ప్రసాద్, దగ్గుపల్లి ప్రభాకర్, తిరుమల రాంబాబు, దేగల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# మనువాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

- ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గ వీటి సరళ
- సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు ముందుకు సాగాలి
- ఐద్వా జిల్లా కార్యదర్శి మందలపు జ్యోతి
- మనువాదం మహిళా హక్కు పై ఐద్వా ఆధ్వర్యంలో సెమినార్



**భద్రాచలం, జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** మనువాదం అంటే మహిళలను అణిచివేయటమేనని మహిళలకు ఏ విధమైన స్వేచ్ఛ హక్కులు లేకుండా కాలరాయటమే మన ధర్మం యొక్క నిజమైన రూపం అని అటువంటి మనువాదానికి వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్ర నాయకురాలు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్ ఆవరణలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మ అధ్యక్షతన నిర్వహించిన మనువాదం మహిళల హక్కు అనే అంశంపై నిర్వహించిన సెమినార్ లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం స్త్రీకి హక్కులను కల్పించిందని అదేవిధంగా శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిన నేపథ్యంలో మహిళలను ఇంకా అనచాలని చూడటం దుర్మార్గమని అన్నారు. ఇప్పటికీ సామాజిక మాధ్యమాలలో కొందరు పని కట్టుకొని మరి స్త్రీల వస్త్రధారణ పై అనేక రకాల విమర్శలు చేయడం సరైనది కాదని వారికి మేధావులను చెప్పుకుంటే కొంతమంది నాయకులు సైతం వత్తాసు పలకటం సబబు కాదని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళలపై మహిళల వస్త్రధారణ పై అనేక రకాలుగా దాడులను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రారంభించారని అవి ఈరోజు తారాస్థాయికి చేరాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. స్త్రీలను ఒక వ్యాపార వస్తువులుగా చూడడమే కాకుండా స్త్రీకి నటనపై ఉన్న ఆసక్తిని బలహీనతగా మలిచి స్త్రీని సమాజం దృష్టిలో ఒక తప్పుడు వ్యక్తిగా చూపించే ప్రయత్నం జరుగుతున్నాయని సరళ ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీలపై జరుగుతున్న ఈ దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు.

- సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు ముందుకు సాగాలి
- జిల్లా కార్యదర్శి మందలపు జ్యోతి

సావిత్రిబాయి పూలే వంటి మహిళలను ఆదర్శంగా తీసుకొని హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తూ మహిళలు ముందుకు సాగాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి జ్యోతి పిలుపునిచ్చారు. స్త్రీలకు విద్యాబుద్ధులను నేర్పించి ఒక శక్తివంతమైన వ్యక్తిగా సమాజంలో ముందుకు సాగే విధంగా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలేలు ప్రోత్సహించారని అన్నారు. మహిళా స్వేచ్ఛ స్వతంత్రం కోసం ఆమె ఎన్నో రకాల పోరాటం గురించి ఒడిదుడుకులను తట్టుకొని మనువాదుల చిదరింపులు అనుభవించి చివరికి విజయం సాధించారని అన్నారు. సావిత్రిబాయి పూలే చేసిన త్యాగం వల్లే నేటి సమాజంలో ఎంతోమంది మహిళలు గౌరవప్రదమైన జీవితాన్ని గడుపుతున్నారని ఎన్నో రంగాలలో రాణిస్తూ భారత ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేస్తున్నారని జ్యోతి స్పష్టం చేశారు. పురాణాలలో సత్యభామ నరకాసుర్ని చంపితే దేవతగా పూజించారని నేటి సమాజంలో ఎన్నో అగత్యాలను ఎదుర్కొంటూ తిరుగుబాటు చేస్తుంటే ఆ మహిళలను మాత్రం సామాజిక మాధ్యమాలలో కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం అయిత్వ ఎప్పుడు మహిళలకు అండగా ఉంటూ మహిళా సమస్యలపై నిరంతరాయంగా పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు.బాధింప పడ్డ ప్రతి మహిళకు ఐద్వా అండగా ఉంటుందని ఈ సందర్భంగా జ్యోతి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎన్ లీలావతి,ఎన్ లక్ష్మ,సరోజిని,చిలకమ్మ,అనసూయ, సమ్మక్క,జీవనజ్యోతి,వై పూర్ణిమ సుబ్బలక్ష్మ,రాధ నాగలక్ష్మ,డి నాగలక్ష్మ,ఝాన్సీ,వెంకటరమణ,రమణ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ రాజకీయాలే నరసింహారెడ్డిని ప్రజానాయకునిగా నిలబెట్టాయి





జీవిత ప్రజల విముక్తి కోసం పోరాడిన విప్లవ కమ్యూనిస్టు కట్ట నరసింహారెడ్డి....

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి....

**ఆలేరు జనవరి 5.(అఖండభూమి న్యూస్):** దోపిడి వ్యవస్థకు ప్రత్యామ్నాయమైన నూతన ప్రజాస్వామిక విప్లవ రాజకీయాలే కట్టా నర్సింహారెడ్డిని ప్రజానాయకునిగా గుర్తింపు తీసుకువచ్చాయని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ కట్టా నర్సింహారెడ్డి 37వ వర్ధంతి సందర్భంగా ఆయన స్మారక స్థూపం వద్ద సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ శాఖ కార్యదర్శి మారుజోడు సిద్దేశ్వర్ పార్టీ జెండాను ఎగురవేసి, అధ్యక్షత వహించారు. అనంతరం కట్టా నరసింహారెడ్డి స్మారక విగ్రహానికి పార్టీ నాయకులతోపాటు నరసింహారెడ్డి జీవిత భాగస్వామి కట్ట అరుణ, ఆయన తనయుడు, మామ మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి, పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ విప్లవ రాజకీయాలే ప్రజలను సరైన మార్గంలో నడిపించడంలో, సమాజం పట్ల బాధ్యతను, ఉన్నతమైన వ్యక్తిత్వం, ఆలోచన కలిగించే విధంగా నిలబెడతాయని అన్నారు. ఆ విధంగా నిలబడి ప్రజల కోసం పోరాడిన వారిలో కట్ట నరసింహారెడ్డి ముందు వరుసలో ఉంటారని చెప్పారు. పోరాట పందాలో, పోరుబాటలో కట్టా నర్సింహారెడ్డి ప్రజా కంటకులు, పెత్తందారులు, పోలీసు, పట్వారిలు, దోపిడి వర్గాల నుండి అనేక ఆటుపోట్లను, దాడులను ఎదుర్కొని సమర్ధవంతంగా తిప్పి కొట్టారని వివరించారు. ఆయనపై కక్ష కట్టి పోలీసుల ద్వారా చెప్పలేనని చిత్రహింసలు, జైలులో బంధించడం, భౌతికంగా నిర్మూలించడానికి అనేక ప్రయత్నాలు చేశారని తెలిపారు. విసిగిపోయి రాడికల్స్ ద్వారా హత్య చేయించారని గుర్తు చేశారు. బూర్జువ రాజకీయాలతో ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోగా, అన్ని వర్గాల ప్రజలను మరిన్ని బాధలకు గురిచేస్తాయని, ప్రోగ్రాం లోకి నెట్టివేస్తాయని ఫలితంగా దోపిడి ప్రభుత్వాలు రాజ్యమేలుతాయి అని ఆయన ఆరోపించారు. బుజ్వ పాలక విధానాలతో ప్రజల భవిష్యత్తు మొత్తం ప్రశ్నార్థకం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సాధ్యమైస్తున్న నరేంద్ర మోడీ, అమిత్ షా ల ప్రభుత్వం నేల విడిచి సాము చేసినట్లుగా ప్రజలను విడిచి, వారి సంక్షమాన్ని మరచి, పిడికెడు మంది గా ఉన్న బడా కార్పోరేట్ సంస్థలకు, సామ్రాజ్యవాదులకు తొత్తుగా మారి, కోట్లాది రూపాయల దేశ ఖనిజ సంపదను కొల్లగొట్టడానికి గేట్లు తెరిచారని ఆరోపించారు. వెనిజులాపై అమెరికా సామ్రాజ్యవాదం అక్రమంగా దాడులు చేస్తూ, ఆ దేశ అధ్యక్షుడు నికోలాస్ మధురో, ఆయన సతీమణి చెరిలిన్ ఫోర్ లెస్ లను తన సైనిక చర్య ద్వారా పట్టుకొని న్యూయార్కు తరలించి, బంధించడం అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఒక దేశ సర్వభూమాధికారాన్ని విచ్చిన్నం చేస్తూ, ఆ దేశంలో జోక్యం చేసుకోవడం, ఆ దేశం న్యాయ, చట్టాలకు విరుద్ధంగా ఆ దేశంలోకి చొరబడడం, ఆ దేశ న్యాయ చట్టాలకు విరుద్ధంగా దేశ అధ్యక్షుని బంధించడాన్ని ప్రపంచ దేశాలు ఖండిస్తుంటే, భారతదేశం మాత్రం మౌనంగా ఉండడం అంటే ఇలాంటి దురాక్రమ దారులకు మద్దతు తెలపడమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆర్ సీత, ఐఎఫ్టి జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, జిల్లా నాయకులు మామిడాల బాల మల్లేష్, చీరబోయిన కొమురయ్య, కొత్తపేట వీరమల్లు, మారుజోడు కుమార్, కళ్లెపు మధు, ఇక్కిరిసిద్దులు, వడ్డేపల్లి బాలరాజు, నల్ల నరసింహారావు, కల్లెపు నరసింహులు, ఎలగందుల సిద్ధులు, కళ్లెపు చంద్రయ్య, వడ్డేపల్లి సాయి, కళ్లెపు ప్రణయ్ కుమార్, తమ్మడి అంజయ్య, కర్రె స్వామి, సుంచు రాములు, కుర్రి మార్కండేయ, తమ్మడి రమేష్, తదితరులు పాల్గొన్నారు....

# కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఉప జిల్లా పాలనాధికారికి వినతి



**బెల్లంపల్లి జనవరి 05(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ విషయమై సోమవారం ఉప జిల్లా పాలనాధికారి (ఏ డీ ఓ) కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బెల్లంపల్లి పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ స్కూలుకు అన్నిటికీ అనుకూలంగా నాలుగు వరుసల జాతీయ రహదారిని ఆనుకొని,కన్నాల గ్రామపంచాయతీ సమీపంలో ఉన్న సర్వే నంబర్ 60,112,142,143,144 లలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు కలవు,రియల్ ఎస్టేట్ భూమాఫియా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆయా పార్టీలలో చేరి,కబ్జాలు చేసే దళారులు,బడా వ్యాపారస్తులు,ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారన్నారు.పైన పేర్కొన్న స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఏర్పాటు చేయాకుండా శాంతి ఖని 85,డీప్,65, డీప్,సింగరేణి భూమిని కేటాయించారన్నారు.శాంతిఖని గని లాంగ్ వాల్ మైన్,ఓపెన్ కాస్ట్ విస్తీర్ణ కోసం ప్రయత్నిస్తున్నదన్నారు.ప్రజాభిప్రాయ సేకరణ కూడా చేసింది.ఈ లీజు భూమిని బెల్లంపల్లిలోని లీజు భూములతో పాటు ప్రభుత్వానికి అప్పగించలేదన్నారు. ఇక్కడ నిర్మించడం ద్వారా భవిష్యత్తులో కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతాయని,ఈ వార్త విని ఇక్కడ కూడా చోటమోట నాయకులు భూములు కబ్జా చేస్తూ చిన్నచిన్న గదులు నిర్మించి మున్సిపల్ నెంబర్లు కూడా తీసుకొని విక్రయిస్తున్నారన్నారు.ఈ భూముల కబ్జాను సింగరేణి యాజమాన్యం కానీ, ప్రభుత్వ రెవెన్యూ యంత్రాంగం కానీ, మున్సిపల్ అధికారులు గాని పట్టించుకోవడం లేదన్నారు.కోట్లాది రూపాలు విలువ చేసే భూములు కబ్జా అవుతున్న మూగ,చెవిటి,గుడ్డి వాళ్ళలా ప్రభుత్వ అధికారుల పనితీరు ఉండగా, మరోవైపు అభివృద్ధి పేరుతో రోడ్ల విస్తీర్ణ పేరుతో చిరు వ్యాపారస్తులు రోజు రూపాయి,రూపాయి కూడా గట్టి కుటుంబాలు అతి కష్టం తమ కుటుంబాలను పోషించుకుంటున్నాయన్నారు. అటువంటి వారి చిరు వ్యాపారులను విధ్వంసం చేసి,అభివృద్ధి అంటున్నారు. సింగరేణి లక్షల కోట్లు లాభాలు అర్జించింది కానీ ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదు అటువంటిది అభివృద్ధి పేరుతో రోడ్ల విస్తీరించి ఉన్న ఉపాధి కూడగొట్టి అభివృద్ధి అంటే ఎలా, అభివృద్ధి అంటే పదిమందికి ఉపాధి కల్పించాలి విధ్వంసం అభివృద్ధి కాదు.అందువల్ల పైన పేర్కొన్న అన్ని విషయాలలో పట్ల కులకుశంగా పరిశీలించి,విచారించి తగు చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని కబ్జాదారుల పాట్ల కఠినంగా వ్యవహరించాలని ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని 363, జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిలో కేటాయించి నిర్మించాలని అలాగే ఎర్రకుంట చెరువు పునరుద్ధరణ పనులను పర్యవేక్షించి చర్యలు తీసుకోవాల్సిందిగా కార్మిక సంఘాల ఐక్యవేదిక సంబంధిత అధికారులను అలాగే నియోజకవర్గ శాసనసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నదన్నారు.ఈ కార్యక్రమంలో టీ.మణి రామ్ సింగ్ (టీఎస్టీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఎండీ.చాంద్ పాషా ఐఎఫ్టీయూ రాష్ట్ర కార్యదర్శి, అంబాల మహేందర్ రాష్ట్ర నాయకులు(ఎస్జీకేఎస్)సింగరేణి గని కార్మిక సంఘం,బొల్లు మల్లయ్య టీఎస్టీయూసీ పట్టణ అధ్యక్షులు,గైన తిరుపతి,అసంఘటిత కార్మిక సంఘం బెల్లంపల్లి ఏరియా అధ్యక్షులు కే.శంకర్, సునీత తదితరులు పాల్గొన్నారు...

# వృద్ధులకు న్యాయం చేయాలి...

జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన సీనియర్ సిటిజన్స్....





**రామన్నపేట జనవరి 5. (అఖండభూమి న్యూస్):** కాటికి దూరమై, కాటికి దగ్గరవుతున్న పండు టాకులైన వాయ్యో వృద్ధులకు న్యాయం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సీనియర్ సిటిజన్స్ చేతులెత్తి వేడుకున్నారు. సోమవారం నాడు రామన్నపేట మండలంలోని ముత్తటూరు గ్రామానికి చెందిన మల్లెబోయిన మీనమ్మ నడవలేని స్థితిలో కలెక్టరేట్కు వచ్చి న్యాయం చేయాలని కలెక్టర్ ను వేడుకుంది. మీనమ్మకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు అందరినీ పెంచి పెద్ద చేసింది. తన భర్త మల్లెబోయిన లచ్చయ్య మరణం తర్వాత కష్టాలు ఆమెకు ప్రారంభం అయ్యాయి. తాను, తన భర్త కష్టపడి సంపాదించడం భూమిని సర్వే నెంబర్ 331 లోని తన భూమిని తన కుమారులు ఇద్దరికీ సమానంగా పంచుకొని, వారి భార్యల పేర్ల మీదకి మార్చుకున్నారని మీనమ్మ తెలిపారు. మేనమ్మ తల్లిదండ్రులు పసుపు కుంకుమ కింద ఇచ్చిన భూమి సర్వే నెంబర్ 261 లోని భూమిని, తనకు బ్యాంకు రుణం ఇప్పిస్తానని చెప్పి, కుమారులు సంతకం చేయించుకుని వేరే వారికి అమ్ముతున్నారని తెలిపింది. భూమిని కోల్పోయిన మేనమ్మను కుమారులు నిర్లక్ష్యం చేయడంతో చిన్న కూతురు కత్తుల యాక లక్ష్మ వద్దనే గత కొన్ని సంవత్సరాలుగా ఉంటుంది. ఇటీవల మేనమ్మ ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో పెద్ద మనుషులు కుమారులను పిలిపించి అడుగగా మా అమ్మతో సంబంధం లేదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని తెలిసింది. మీనమ్మ గత అరుణ జిల్లా కలెక్టర్ ను కలవగా చౌటుప్పల్ ఆర్డీవో దగ్గరికి పంపించారు. ఆర్డీవో విచారణ చేసి దీనమ్మ పోషణ, వైద్య ఖర్చుల నిమిత్తం వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం కొడుకులు మీనమ్మకు పోషణకు, వైద్య ఖర్చుల కోసం కొంత నగదు ఇవ్వాలని ఆదేశించారు. కానీ కొడుకులు ఇద్దరు ఆర్డీవో ఆదేశాలను బేకత చేయడంతో ఆర్డీవో రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లుకు కేసు నమోదు చేయాలని ఆదేశించారు. మీనమ్మ రామన్నపేట పోలీసులను కలవగా వారు కేసు నమోదు చేయలేదని, జిల్లా కలెక్టర్ ను కలవాలని చెప్పడంతో సోమవారం నాడు నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ ను కలిసేందుకు ఆమె కార్యాలయానికి వచ్చి, కలెక్టర్కు జరిగిన విషయాన్ని వివరించి, విలపించింది. తనకు ఆరోగ్యం సహకరించడం లేదని, ఎడమ కాలు వేలు తీసివేయాలని డాక్టర్లు చెప్పారని తెలిసింది. తన పోషణకు, వైద్య ఖర్చులకు చాలా ఇబ్బందిగా ఉందని తనకు న్యాయం చేయాలని కలెక్టర్ ను వేడుకుంది. తన కుమారులైన మల్లెబోయిన లింగయ్య, కోడలు మల్లెబోయిన ముత్తమ్మ, మనువలు మల్లె పోయిన లక్ష్మణ్, మహేంద్ర, గణేష్ లపై చర్యలు తీసుకొని, తనకు న్యాయం చేయాలని కలెక్టర్ ను వేడుకుంది. స్పందించిన ఆయన సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు....

అఖండ భూమి

మంగళవారం 06-01-2026

# మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలి

## మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పద్మ పిలుపు....

**భువనగిరి జనవరి 5. (అఖండభూమి న్యూస్):** రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ శ్రేణులు పనిచేయాలని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి మహిళ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మహిళా కాంగ్రెస్ జిల్లా కమిటీ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి, రేష్మ బేగం, మౌనికలతో కలిసి ఆమె మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా మహిళా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద పాత్ర పోషించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షమ పథకాలను రాష్ట్రంలోని ప్రతి గడపకు చేరే విధంగా మహిళా కాంగ్రెస్ శ్రేణులు పనిచేస్తూ, బిజెపి, టిఆర్ఎస్ పార్టీలో అరాచకాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. దేశంలోనే కోట్లాదిమంది నిరుపేదల జీవితాలను నిధీవీధి ఏం చేసే దిశగా నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న జి రాంజీ బిల్లు మారుతుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించకుండానే నలభై శాతం భారం వేసే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరించడం రాజ్యాంగ ఉల్లంగనే అవుతుందని అన్నారు. జి రాంజీ బిల్లు తీసుకురావడం ప్రజల ప్రాథమిక హక్కులను హరించి వేయడమేనని చెప్పారు. ఎన్నో సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా




ప్రజలకు ఎంజిఎన్ఆర్ఈజిఏ పథకం ప్రజల ఉద్యమాల ఫలితంగా రూప్ తీసుకుందని తెలిపారు. ప్రతి చేతికి పని, పనికి పూర్తి వేతనం అందించే హామీని నాటి యూపీఏ ప్రభుత్వం తీసుకు వచ్చిందని గుర్తు చేశారు. గ్రామీణ భారతదేశంలో పని కోరుకునే వారికి చట్టబద్ధమైన హక్కును కల్పించి, వందరోజుల గ్యారంటీ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసిన ఘనత నాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు. విచ్చేయుకుత పాలలను బలోపేతం చేసేందుకు, మహిళలకు, భూమిలేని పేదలను శక్తివంతం చేసేందుకు జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ఎంతగానో దోహద పడిందని వివరించారు. అమలు కాగల హక్కుల ద్వారా తమ శ్రమ, గౌరవాన్ని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిలబెట్టిందని అన్నారు. అంతటి గొప్ప పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించాలని నిర్ణయం తీసుకోవడం బిజెపి నియంతృత్వ పోకడలకు నిదర్శనమని మండిపడ్డారు. గాంధీజీ విలువల పట్ల ఉన్న విలువల నుండి ప్రజలను దూరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న చర్యలను తప్పు పట్టారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని





హెచ్చరించారు. ముందుగా నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# వెనిజులా దేశ చమురును దోపిడీ చేసేందుకే అమెరికా దుర్మార్గ చర్యలు




## వెనిజులాపై అమెరికా దాడిని వ్యతిరేకించండి....

## సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు....

**భూదాన్ పోచంపల్లి జనవరి 5. (అఖండభూమి న్యూస్):** వెనిజులా దేశంలోని చమురును దోపిడీ చేసేందుకే అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ దుర్మార్గపు చర్యలకు దిగుతున్నారని సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ ఆరోపించారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి పట్టణ, మండల సిపిఎం కమిటీల ఆధ్వర్యంలో చౌటుప్పల్ రోడ్డులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వెనిజులా అధ్యక్షులు నికోలాస్ మధురో, ఆయన సతీమణిని ట్రంప్ ఆదేశాలతో అరెస్టు చేసి, ఆ దేశం పై అక్రమంగా దాడి చేయడానికి సిపిఎం పార్టీ పడుతుందని అన్నారు. వెనిజులా దేశంలోని చమూరు నిక్షపాలను దోపిడీ చేసే నికే అమెరికా ఈ దుర్మార్గానికి పాల్పడిందని ఆరోపించారు. అమెరికా సామ్రాజ్య వాద ధోరణి ఈ చర్య ద్వారా బయటపడిందని అన్నారు. వెనిజులా దేశం మీద దాడి తర్వాత ట్రంప్ కు ముకుతాడు వేయకుంటే ప్రపంచానికే ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక దేశ అధ్యక్షుడిని అరెస్టు చేయడం అమెరికా సామ్రాజ్యవాద వైఖరికి నిదర్శనమని అన్నారు. అమెరికా బరితెగింపు, బడా కార్పొరేట్ గుత్తాధిపత్యాన్ని ప్రపంచమంతా వ్యతిరేకించాలని కోరారు. వెంటనే అరెస్టు చేసిన వెనిజులా అధ్యక్షులు మధురో ఆయన సతీమణిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అమెరికా దుశ్చర్యలపై ఐక్య సమితి వెంటనే కలుగజేసుకోవాలని కోరారు. అమెరికా సంరాజ్యవాద చర్యలు ప్రపంచ, ప్రజాస్వామ్యానికి నష్టదాయకమని ఆందోళన వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం వెంటనే ఈ చర్యను ఖండించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మాజీ జిల్లా నాయకులు పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, అతను నాయకులు వడ్డేపల్లి యాదగిరి, గూడూరు రామిరెడ్డి, పొన్నమోని కృష్ణ, మండల నాయకులు కట్కూరి బిక్షపతి, సీనియర్ నాయకులు సిలివేరు లాలయ్య, కోట భూపాల్ రెడ్డి, రజనీకాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు....

# కట్ట నరసింహారెడ్డి చూపిన దారిలో పయనిద్దాం

## సిపిఐ ఎంఎల్ ఎన్ డి ఆర్ పిలుపు....

**ఆలేరు జనవరి 5. (అఖండభూమి న్యూస్):** ప్రజా పోరాటాలే ఊపిరిగా, దోపిడి రహిత సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తూ, ప్రజా ఉద్యమాలలో భాగంగా అసువులు బాసిన కట్టా నరసింహారెడ్డి ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు జన్నే మల్లేష్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ ఎన్డీఆర్ కార్యాలయంలో టంగుటూరు మాజీ సర్పంచ్, విప్లవోద్యమ కొదమ సింహం, రైతు కూడి సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు కట్టా నరసింహారెడ్డి 37వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ కార్యదర్శి ఆయన రాములు అధ్యక్షత వహించగా ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వస్పరి బాల మల్లేష్ పార్టీ జెండాను ఎగురవేశారు. కోశాధికారి కొత్తపేట చంద్రయ్య నాయకులతో కలిసి కట్ట నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఎన్నివాలు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన రైతాంగ పోరాటంలో కట్టా నరసింహారెడ్డి క్రియేషన్ పాత్ర పోషించాలని గుర్తు చేశారు. ఆ పోరాటపటి మన గుర్తించిన ప్రజలు ఆయనను రెండుసార్లు గ్రామ సర్పంచ్గా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చెప్పారు. ఆయన



నాయకత్వంలో పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేని భూస్వామ్య గుండాలు, అతివాదం తలకెక్కిన అరాచకరాడికల్స్ ను చేరదీసి, కట్ట నరసింహారెడ్డిపై తప్పుడు ప్రచారం చేసి, భౌతికంగా నిర్మూలించడానికి అనేక కుట్రలు చేశారని వివరించారు. అక్రమ కేసుల్లో నిర్బంధాలు, జైలు జీవితం అనుభవించినప్పటికీ ఆయన ప్రజా పోరాటాలనే జీవిత లక్ష్యంగా ఎన్నుకొని ప్రజలతో మమేకం అయ్యారని చెప్పారు. పోలీసు దాడులకు వెనుకాడకుండా, భూస్వామ్య గుండాల దాడులకు బెదరకుండా, కుల, మత రహిత సమాజం కోసం నిరంతరం పనిచేశారని తెలిపారు. కట్టా నరసింహారెడ్డిని జనవరి 5 1989న కాపు కాసి, తుపాకులతో కాల్చి, గుడ్డనులతో అతి కిరాతకంగా నరికి చంపారని గుర్తు చేశారు. కట్టా నరసింహారెడ్డిని భౌతికంగా నిర్మూలించాలి తప్ప, ఆయన పోరాటపాటి మను, ప్రజా యుద్ధపండ మార్గాన్ని, ఉద్యమ తీరును ప్రజల నుండి దూరం చేయలేకపోయారని అన్నారు. నాడు ప్రజలు దేశంలో, రాష్ట్రంలో ఎదుర్కొన్న ప్రజా సమస్య పరిష్కారం కోసం కట్ట నరసింహారెడ్డి చూపిన ప్రజాయుద్ధ పందా మార్గంలో విప్లవోద్యమం నిర్మించేందుకు పార్టీ శ్రేణులు కంకణ బద్ధులై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు పంగ అంజయ్య, పిఓడబ్ల్యూ రాష్ట్ర కన్వీనర్ పి వరలక్ష్మి, పి వై ఎల్ రాష్ట్ర నాయకులు నాగరాజు, పిడిఎస్యు జిల్లా కోశాధికారి టి శ్రావణ్, ప్రజా సంఘాల నాయకులు బి మల్లేష్, పి సునీల్, బి యాదగిరి, జె అంజయ్య, స్వామి, బి అయోధ్య, జె స్వామి, పి నాగరాజు, కే లక్ష్మయ్య, ఎం గణేష్, బి ఎర్రప్ప, జి సత్తయ్య, పి శ్రీనివాస్, ప్రశాంత్, ఎం నరసింహులు, కే రామ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు...

# తప్పుల తడకగా మున్సిపల్ వార్డుల ముసాయిదా ఓటర్ లిస్టులు



## సరిచేసి వెంటనే ఫోటో ముద్రలతో ఉన్న ఓటర్ లిస్ట్ లను అట్లపక్ష పార్టీలకు అందించాలి....

## సిపిఎం డిమాండ్...

**జనగామ జనవరి 5. (అఖండభూమి న్యూస్):** జనగామ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల ప్రకటించిన ముసాయిదా ఓటర్ లిస్టులో అనేక తప్పులు ఉన్నాయని సిపిఎం జిల్లా నాయకులు బూడిద గోపి అన్నారు. సోమవారం నాడు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాయిదాను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టంగా అర్థం అవుతుందని చెప్పారు. ఇంకా పూర్తిగా వివరణ ఆత్మకంగా గుర్తించాలంటే తక్షణం రాజకీయ పార్టీలకు ఫోటో ప్రింట్ ఉన్న ఓటర్ లిస్టులను అందించాలని డిమాండ్ చేశారు. ఓటర్ లిస్టు రాజకీయ పార్టీలకు ముందస్తుగా ఇవ్వాలని నిబంధనలను ఉన్నప్పటికీ అధికారులు ఇవ్వకుండా జాప్యం చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. చనిపోయిన వారి పేర్లను ఓటర్ లిస్టులో అలాగే ఉన్నాయని గుర్తు చేశారు. డబుల్ ఓట్ ఎంట్రీలు కూడా ఉన్నాయని అన్నారు. గతంలో జనగామ మున్సిపాలిటీలో విలీనమైన శామీర్పేట, వికాస్ నగర్, అరవింద్ నగర్ సంబంధించిన ఓట్లు గతంలో ఉన్న ఎనిమిది వార్డులో కాకుండా వాటిని ఐదో వార్డులో అశాస్త్రీయంగా చేర్చాలని ఆరోపించారు. మూడో వార్డులో ఒకటో వార్డు, రెండో వార్డుకు సంబంధించిన శ్రీరామ్ నగర్, సాయి నగర్, కురుమ వాడ ఓట్లు చేర్చారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారి ఓట్లు కూడా కొన్ని వార్డులలో ఆ ఊరు పేరు మీద వచ్చాయని గుర్తు చేశారు. ఓటర్ల సంఖ్య ఒక్కొక్క వార్డులో అమాంతంగా పెరిగిపోయి, కొన్ని వాటిలో ఉన్న ఓట్లనే తక్కువగా చూపించాలని ఆరోపించారు. ఓటర్ లిస్ట్ మొత్తం అసంపూర్తిగా, అసంబద్ధంగా ఉన్నదని అన్నారు. ఈ విధానాల వలన ఆయా వార్డులలో రిజర్వేషన్లు తీవ్రమైన తప్పులు దొరలే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే సరిచేసి ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగే విధంగా చూడాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, సిపిఎం జిల్లా నాయకులు ఎండి అజహారుద్దీన్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు....



# లేకుంటే పెట్రోల్ బంకుల్లో నో పెట్రోల్...!

## చండూరు ఎస్.ఐ ఎన్. వెంకన్న

మునుగోడు నియోజకవర్గ ప్రతినిధి కురుపాటి గణేష్

**చండూరు మండలం జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కఠిన నిబంధనలు అమలు చేస్తున్నట్లు చండూరు ఎస్. ఎన్. వెంకన్న తెలిపారు. నేషనల్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్-2026లో భాగంగా రాబోయే జనవరి 7, 2026 నుండి హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ పోయకూడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్. ఐ ఎన్. వెంకన్న మాట్లాడుతూ... నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. పెట్రోల్ బంక్ యజమానులకు కూడా ఈ విషయమై స్ట్రిక్ట్ ఆర్డర్స్ జారీ చేశామన్నారు.ఎన్. సి.ఆర్.బి రికార్డుల ప్రకారం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 31.5 శాతం మరణాలు కేవలం హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరుగుతున్నవేనని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న చిన్న ప్రమాదాల్లో కూడా తలకు గాయాలై ప్రాణాలు పోతున్నాయన్నారు. నూతన నిబంధన జనవరి 7వ తేదీ నుండి ఎవరైనా హెల్మెట్ లేకుండా పెట్రోల్ కోసం బంకులకు వస్తే, వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ పెట్రోల్ పోయబడదు,ప్రజలందరూ ఇళ్ళ నుండి బయటకు వచ్చేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. రైతులు పొలం పనులకు వెళ్ళేటప్పుడు కూడా నిర్లక్ష్యం చేయకుండా హెల్మెట్ ధరించాలని, తద్వారా తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. మీ అజాగ్రత్త వల్ల మీ కుటుంబాలు రోడ్డున పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీదే అని ఎస్. ఐ వెంకన్న హితవు పలికారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, సురక్షత ప్రయాణాన్ని అలవర్చుకోవాలని కోరారు.

# నిజాంసాగర్ ఆధునికరణకు 1500 కోట్లు మంజూరు ఇవ్వండి

## -ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి వినతి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి: 05 (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, నిజాంసాగర్ కాలువల ఆధునీకరణ కోసం 1500 కోట్లు మంజూరు ఇవ్వాలని కోరుతూ సోమవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. నిజామాబాద్ రైతుల జీవన విధానంలో నిజాంసాగర్ కాలువలు అతి ముఖ్యమైనవని, కాల్వలు కబ్జాలకు గురయ్యాయని, నీటిపారుదల శాఖ అధికారులు లేక కాలువల్లో చెట్లు పెరిగి నీటి పారుదలకు ఇబ్బందులు అవుతున్నాయని, వాటి మరమ్మత్తుల కోసం 35 కిలోమీటర్ల మేర కాలువల ఆధునీకరణ, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ కోసం 1500 కోట్లు మంజూరు చేయాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని కలిసి కోరడం జరిగిందని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి తెలిపారు.

# అనుభవం లేని కమిషనర్ తో ఇక్కట్లు

## -బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పూజ నరేందర్ ఆరోపణ..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపల్ ఓటర్ జాబితా సవరణపై అనుభవం లేని మున్సిపల్ కమిషనర్ తో ఇబ్బందులు ఎదురవుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పూజా నరేందర్ ఆరోపించారు. సోమవారం ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో ఓటర్ జాబితా సవరణపై ఆల్ పార్టీస్ సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ జాబితా లో ఉన్నతప్పులను సవరించాలని ఆల్ పార్టీస్ కమిషనర్ శ్రావణి కి కోరితే అది తన పరిధిలో లేదని, జిల్లా కలెక్టర్కు చెప్పడం జరుగుతుందని సమాధానం ఇవ్వడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. ఏమి అనుభవం లేని కమిషనర్ ఆల్ పార్టీస్ సమావేశానికి ఎందుకు పిలవడమని వారు ప్రశ్నించారు. ఓటర్ల ఫోటోలు లేని ఓటర్ల జాబితాలో బోగస్ ఓట్లను ఎలా గుర్తిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఓటర్ జాబితాలో ఉన్న తప్పులను సరిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రతి సమావేశాన్ని బహిష్కరిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోల సుధాకర్, సుంకరి రవి, మాలిక్ బాబా, లతీఫ్ తదితరులు ఉన్నారు.

# నూతన సర్పంచులకు సన్మానం...!



**చండూరు మండలం జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** చండూరు ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో యాదగిరి ఆధ్వర్యంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్పంచులు తమ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల విషయంలో తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు..

# కలెక్టర్ కార్యాలయంలో లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు



**భువనగిరి జనవరి 5. (అఖండభూమి న్యూస్):** లూయిస్ బ్రెయిలీ 217వ జన్మదిన వేడుకలను సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వికలాంగుల హక్కుల పోరాట పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి మిఠాయి పంచిపెట్టారు. అనంతరం మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ ఓ నరసింహారావు, సూపర్డెంట్ శశికళ, వికలాంగుల బోర్డు కమిటీ డైరెక్టర్ ధరణికోట నరసింహ, నాయకులు జాగిలాపురం ఐలయ్య, మచ్చ ఉపేందర్, సురుపంగా ప్రకాష్, మురళి నాయక్, సింగారం రమేష్, వికలాంగుల హక్కుల పోరాట సమితి తి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే షబ్బీర్, ఎర్ర వీరయ్య, రజిత, లలిత, హెల్పింగ్ సొసైటీ అధ్యక్షుడు సింగారం రమేష్, తదితరులు పాల్గొన్నారు....

# వసతి గృహాలకు -పాఠశాల భవనాలను మంజూరు ఇవ్వండి

## -నందిపేట్ బస్ డిపో ను ఏర్పాటు చేయాలి..

## -అసెంబ్లీ సమావేశం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి డిమాండ్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గంలోని నందిపేట్ మండల కేంద్రంలో ఆర్టీసీ డిపో ను ఏర్పాటుచేసి, కుద్వాన్పూర్ లో వసతి గృహం, ఆర్మూర్ లోని జిరాయత్ నగర్ చిప్ప స్కూల్ పాఠశాల శిథిలావస్థలో ఉందని నూతన భవన మంజూరు, కంఠం పాఠశాలకు ఐదు లక్షలు మంజూరు చేయాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సోమవారం అసెంబ్లీ సమావేశం జీరో అవర్లో డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భూమిని ఇతర అవసరాలకు వాడుకునే విధంగా ఇవ్వాలని కోరారు. కుద్వాన్పూర్ వసతి గృహ నిర్మాణానికి సరిపడా భూమి ఉందని, నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే పైడి కోరిన వాటికి మంత్రి శ్రీధర్ బాబు సమాధానం ఇస్తూ ఆర్టీసీ డిపో ఏర్పాటుపై అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కంఠం పాఠశాల మరమత్తుల కోసం అడగగానే ఐదు లక్షలు మంజూరు చేసిన మంత్రికి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# 8న జరిగే వేలంపాటలో ఆశావాహులకు పాల్గొనాలి



## సర్పంచ్ స్వరూప పిలుపు...

**రాజపేట జనవరి 5. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని చెల్లూరు గ్రామంలోని యాదాద్రి మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం జాతరకు సంబంధించిన వేలం పాటలను జనవరి 8న నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు సోమవారం నాడు తెలిపారు. గ్రామపంచాయతీ ఆవరణలో ఉదయం పదిన్నర గంటలకు కొబ్బరికాయలు, బెల్లం, టెంకాయలు, కోళ్లు, మేకలు అమ్ముటకు, కోళ్లు, మేకలు కోయుటకు, ఓడి బియ్యం, ప్రత్యేక దర్శనం, కొట్టిన టెంకాయ చిప్పలు, లడ్డూలకు ఒక్కొక్క దానికి పదివేల రూపాయలు చొప్పున డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొనాలని ఆశావాహులకు సూచించారు. వ్యాపారులు ఈ టెండర్ల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ భీమ గాని రూప పాలనసయ్య కోరారు....

# టిపిసిసి అధ్యక్షులుని కలిసిన : డిసిసి పున్న కైలాష్ నేత...!



**హైదరాబాద్ న్యూస్ జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర(టిపిసిసి)అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి,పలు నల్గొండ జిల్లా అభివృద్ధికి కొరకు చర్చించిన కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు(డిసిసి)పున్న కైలాష్ నేత...ఈ కార్యక్రమంలో వారితో పాటు పలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

అఖండ భూమి

మంగళవారం 06-01-2026

## ప్రత్తిపాడులో డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్ ఐ లక్ష్మకాంతం





**ప్రత్తిపాడు( అఖండ భూమిన్యూస్ జనవరి 4):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో రెడ్నం రామ్మూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సై లక్ష్మకాంతం ఆధ్వర్యంలో, పెద్దాపురం డివిజన్ శక్తి టీమ్, మాదకద్రవ్యాలు, ఫోక్సో చట్టం,మిస్సింగ్, ,తదితర అంశాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ లక్ష్మకాంతం మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులంతా నిషేధిత మత్తు పదార్థాల, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాలో పరిచయాల పై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్ డి పి ఎస్, చట్టం ప్రాముఖ్యత విద్యార్థులకు తెలిపారు. ఈగల్ క్లబ్బుల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 1972 టోల్ ఫ్రీ నెంబర్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థి దశ నుండే మంచి లక్షణాలను అలవర్చుకొని దేశం మెచ్చే పౌరులుగా ఎదగాలని ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మకాంతం విద్యార్థులకు సూచించారు..

## బనగానపల్లి సిఐ మంజునాథరెడ్డి కి నందివర్గం ఎస్ఐ భూపాలుడు కు ఘనంగా సన్మానం




**బనగానపల్లె బ్యూరో అఖండ భూమి న్యూస్:** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం పలుకూరు గ్రామం వడ్డెర సంఘం పెద్దమనుషులు వడ్డెర యూత్ బనగానపల్లె సిఐ మంజునాథ్ రెడ్డికి నందివర్గం ఎస్ఐ భూపాలుడుకు ఘనంగా సన్మానం చేశారు.... నూతన సంవత్సర మరియుసంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు బనగానపల్లె రూరల్ సిఐ మంజునాథరెడ్డి. మాట్లాడుతూ తప్పు చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షంచే ప్రసక్తే లేదని...మీకేమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తేవాలని. వాటిని వెంటనే పరిష్కరిస్తానని. గొడవలకు దూరంగా ఉండాలని. గొడవల వలన కేసులు నమోదు అయితే మీ పిల్లల జీవితం నాశనం అవుతుందని. గొడవలకు దూరంగా ఉండటం వలన మీ పిల్లల భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని. మీ పిల్లలను మంచిగా చదివించుకొని మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఆయన సూచనలు ఇచ్చారు. నందివర్గం ఎస్ఐ మాట్లాడుతూ.. తాగుడుకు దూరంగా ఉండాలని. సాయంత్రం ఆరు అయిన తర్వాత పిల్లలు ఎక్కడ ఉన్నారు. ఏం చేస్తున్నారు పిల్లలు.. పిల్లలపైన ప్రత్యేక శ్రద్ధ వహించి వారిపైన తగు జాగ్రత్తలు తీసుకోవాలని. మనము సంపాదించిన సంపాదనలో 50 రూపాయలు ఖర్చు చేసి 50 రూపాయలు పొదుపు చేసి పిల్లల భవిష్యత్తుకు ఖర్చు పెట్టాలని ఆయన సూచనలు ఇచ్చారు..

## గంగవరంలో స్వచ్ఛ సంక్రాంతి, వికసిత్ భారత్ జి రామ్ జి పై గ్రామసభ




**రౌతులపూడి (అఖండభూమి న్యూస్ జనవరి 5):** కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం గంగవరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛ సంక్రాంతి పై గ్రామసభ చేపట్టారు. గ్రామ సర్పంచ్ సైపురెడ్డి కనకలక్ష్మ రమణ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం పై మార్పులను అధికారులు గ్రామ ప్రజలకుఅవగాహన కల్పించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును వికసిత్ భారత్ జి రామ్ జి గా మార్చారని తెలిపారు. ఇప్పటి వరకూ 100 రోజుల పని దినాలను 125 రోజులు పెంచారని అన్నారు. వికసిత్ భారత్ జి రామ్ జి కొత్త చట్టం ప్రకారం ఉపాధి కార్మికులకు సకాలంలో వేతనాలు అదేవిధంగా ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టిందని అన్నారు. శక్తి వంతమైన నిరుద్యోగ భృతి ఏర్పాటు, గ్రామ సభ ద్వారా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్ నాయకులు మాజీ సర్పంచ్ పాశాల సూర్యనారాయణమూర్తి ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## అమెరికా మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ సమావేశానికి గాదె శ్రీ హర్ష ఎంపిక




**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 5 (అఖండ భూమి న్యూస్):** భారత జీవిత భీమా సంస్థ బాపట్ల శాఖ నుండి ఇన్విటేడ్ స్టేట్ ఆఫ్ అమెరికా లో జరిగే అత్యంత ప్రతిష్టాత్మకమైన మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ సమావేశానికి బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని అల్లూరు గ్రామానికి చెందిన గాదె శ్రీ హర్ష జి. శ్రీనివాస్ లు అర్హత సాధించటం చాలా గొప్ప విషయమనిభారత జీవిత భీమా సంస్థ బాపట్ల శాఖమేనేజర్లు సత్యనారాయణ మురళీకృష్ణ రమేష్ సన్మాన సభలో ప్రశంసించి సత్కరించారు ఇందుకు తోడ్పాటును అందించిన డెవలప్మంట్ ఆఫీసర్ అఖిల్ బాబు ను ఈ సందర్భంగా వారు సన్మానించారువీరు ముమ్మందు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సన్మాన సభలో పాల్గొన్న సీనియర్ ఏజెంట్ మిత్రులు వరబాబు సాంబయ్య రాజేష్ గౌరీ శంకర్ జయ క్రిష్ణ తదితరులు ఆకాంక్షంచారు

## రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకం పంపిణీ చేసిన కూటమి నాయకులు సూర్యచంద్ర కరక సత్యనారాయణ నందిపల్లి వెంకటరమణ



**అనకాపల్లి జిల్లా నాతూరు మండలం జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల మర్రిపాలెం గ్రామంలో సోమవారం గ్రామసభలో రాజముద్రతో భూమి యాజమాన్యపు హక్కు పత్రములతో కూడిన రైతులకు పట్టాదార పాసు పుస్తకములు రైతు పేరిట రాజముద్రతో పంపిణీ చేసి గతంలో రిస్ సర్వే పేరిట సర్వే చేసి వైయస్సార్ భూమి యాజమాన్పు హక్కు పత్రముల పేరిట జగన్మోహన్ రెడ్డి ఫోటో పెట్టి ఇచ్చినటువంటి పట్టాదార్ పాస్ పుస్తకాలు రద్దుచేసి నేరుగా రైతుకు సంబంధించిన సర్వే నంబర్లు తాలూకు విస్తీర్ణములను పొందుపరిచి రాజముద్రతో ఎటువంటి ప్రమేయం లేకుండా భూమి యజమానికి పట్టాదారు పాసుపుస్తకాల మంజూరు చేయడం జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజన్న వీర సూర్యచంద్ర తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ నాతవరం మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ సంబంధిత మండల పరిషత్ రెవిన్యూ అధికారులు గ్రామ ప్రజలు రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్లో సందర్శించి, పనుల పురోగతిపై సమావేశం నిర్వహించిన బోర్డు సభ్యురాలు, మహబూబ్నగర్ ఎంపీ అరుణ





**బీబీనగర్ జనవరి 5. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ లోని ఎయిమ్స్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్లో ఎయిమ్స్ బోర్డు సభ్యురాలు, మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ సోమవారం నాడు ఎయిన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత అగర్వాల్, ఎయిమ్స్ అకాడమిక్ డిన్ నితిన్ అశోక్ జాన్, ఎయిమ్స్ మెడికల్ సూపర్నెంట్ మహేశ్వర్ లక్కిరెడ్డిలతో సమావేశం నిర్వహించారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బీబీనగర్ ఎయిమ్స్ లో జరుగుతున్న పనుల పురోగతి, అందిస్తున్న సేవలను బోర్డు సభ్యురాలు డీకే అరుణకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత అగర్వాల్ వివరించారు. ఎయిమ్స్ లో అందిస్తున్న ఓపి సేవలు, ట్రస్టుల ప్రోగ్రెస్, పిజీ, యూజీ వైద్య విద్యార్థుల హాస్టల్ టవర్స్ నిర్మాణం, ఆడిటోరియం, వివిధ విభాగాల ల్యాబ్స్, ఎమర్జెన్సీ బిల్డింగుల పనుల ప్రణాళిక బద్ధంగా టైం డేట్ లైన్ పెట్టుకొని పూర్తిచేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ఎయిమ్స్ లో కొనసాగుతున్న నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రస్తుతం హాస్పిటల్లో అందిస్తున్న వైద్య సేవలు మెరుగుపరచడంతో పాటు పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా చేస్తున్న కృషికి ఎయిమ్స్ బోర్డు సభ్యురాలు డీకే అరుణ కృతజ్ఞతలు తెలిపారు. ఎయిడ్స్ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆశ భావం వ్యక్తం చేశారు. ఎయిమ్స్ లో అత్యధికవై వైద్య పరిజ్ఞానంతో సేవలు అందిస్తూ తక్కువ ఖర్చుతో పేద, మధ్యతరగతి ప్రజలకు అందుతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం తో పాటు ఆరోగ్యశ్రీ సేవలు సైతం ఎయిమ్స్ లో అందుబాటులో ఉంటాయని చెప్పారు. త్వరలోనే అన్ని రకాల వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆశ భావం వ్యక్తం చేశారు. సమావేశం అనంతరం ఎయిమ్స్ బోర్డు సభ్యురాలు అరుణ ను బీబీనగర్ ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నమిత అగర్వాల్ మర్యాదపూర్వకంగా శాలువాలకు సన్మానించి, ఇది నగర్ ఎయిమ్స్ మెమెంటోను బహుకరించారు. బీబీనగర్ ఎయిమ్స్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ఆవరణలో ఆమె మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అధికారులు, వైద్య విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి అంటే మన సంస్కృతి : బిసి రాజారెడ్డి





**నంద్యాల బ్యూరో ఇన్చార్జి మధు అఖండ భూమి న్యూస్:** ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ఆధ్వర్యంలో నంద్యాలలో ముత్యాల ముగ్గుల పోటీ ముఖ్యఅతిథిగా హాజరైన బిసి రాజారెడ్డి తల్లిదండ్రులు కీ.శే. బిసి గుర్రెడ్డి , లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం సొంత డబ్బులతో విజేతలకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేసిన బిసి రాజారెడ్డి సంక్రాంతి అంటే మన సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేసే గొప్ప పండుగ అని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని టెక్కే మార్కెట్ యార్డ్ ఆవరణలో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తల్లిదండ్రులు కీ.శే. బిసి గుర్రెడ్డి, లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం బిసి రాజారెడ్డి సొంత డబ్బులతో విజేతలకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. వందమందికి పైగా మహిళలు ఈ ముగ్గుల పోటీలో పాల్గొని ఎంతో ఉత్సాహంగా రంగవల్లులను తీర్చిదిద్దారు. ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ లక్ష్మణ్ , ఎడిషన్ ఇంచార్జి నవీన్ కుమార్ , నంద్యాల స్టాఫ్ రిపోర్టర్ గోపాలకృష్ణతో కలిసి బిసి రాజారెడ్డి ముగ్గులను పరిశీలించారు. నంద్యాలకు చెందిన రంగనాథ్, లావణ్య, మణి మంజరి లు జడ్జిలుగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బిసి రాజారెడ్డి మాట్లాడుతూ... మన తెలుగు పండుగలను ఒకప్పుడు ఎంతో ఘనంగా జరుపుకునే వారన్నారు. పండగ వచ్చిందంటే బంధుమిత్రులతో ఆడపిల్లలతో ఊరువాడ ఎంతో సందడిగా ఉండేది అన్నారు. రాయలసీమ అంటే కళలు , సాహిత్యానికి పుట్టినిల్లు లాంటిదన్నారు. అలాంటి చోట ప్రస్తుతం కళలు , సాహిత్యానికి ఆదరణ తగ్గడంతో పాటు పండుగలను కూడా ఏదో నామమాత్రంగా జరుపుకుంటుండడం బాధ కలిగిస్తుందన్నారు. కోస్తా ప్రాంతంలో సంక్రాంతి పండుగ వచ్చిందంటే ఎంతో సందడి వాతావరణం ఉంటుందన్నారు. వారు ఈ పండుగను చాలా ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ముఖ్యంగా ఆంధ్రజ్యోతి ఎండి వేమూరి రాధాకృష్ణ గారి ఆధ్వర్యంలో ప్రతియేటా ఈ ముగ్గుల పోటీలు నిర్వహిస్తూ మహిళలను ప్రోత్సహిస్తుండడం అభినందనీయం అన్నారు. ఈ పోటీల్లో తనను భాగస్వామ్యం చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ముగ్గుల పోటీలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలందరినీ ప్రత్యేకంగా అభినందించారు. మహిళలు ఎంతో చాకచక్యంగా రంగవల్లులను తీర్చిదిద్దారని కొనియాడారు. మహిళలు ఎంతో సున్నిత మనస్కులని విజేతలుగా నిలవని వారు నిరుత్సాహపడకుండా ప్రయత్నిస్తూనే ఉండాలన్నారు. అనంతరం మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన విజేతలకు మొదటి బహుమతి రూ.6 వేలు, రెండో బహుమతి రూ. 4 వేలు, మూడో బహుమతి రూ.3 వేలు, నాలుగో బహుమతి రూ. 2 వేలు, 5వ బహుమతి రూ.2 వేల చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు, విలేకరులు, మహిళలు పాల్గొన్నారు.

## పాయకరావుపేటలో మంత్రులు,ఎంపీ పర్యటనకు ఘన స్వాగతం

అడ్డురోడ్డు రెవెన్యూ డివిజన్ కేంద్రాన్ని మంత్రులతో కలిసి పరిశీలించిన అనకాపల్లి ఎం.పీ

రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు మంత్రులకు, ఎంపీకి స్థానికుల కృతజ్ఞతలు

రూ.3.44 కోట్లతో నిర్మించిన నక్కపల్లి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం టైప్-4 హాస్టల్ ప్రారంభం

ఉపమాక గ్రామ సచివాలయం ప్రారంభం

పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం లో అనకాపల్లి ఎంపీ కీలక వ్యాఖ్యలు

అనకాపల్లి జిల్లాకు లక్షల కోట్ల పెట్టుబడులు

పారిశ్రామిక విప్లవానికి బాట

అనకాపల్లి జిల్లా యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా మరిన్ని పరిశ్రమలు త్వరలో జిల్లాకు అల్యూమినియం పరిశ్రమ రాక

రెండు లేదా మూడు నెలల్లో ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఫౌండేషన్

భోగాపురం ఎయిర్పోర్ట్పై వైసీపీ నాయకుల వ్యాఖ్యలపై తీవ్ర హెచ్చరిక



**జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్,కొల్లు రవీంద్ర,హోం మంత్రి వంగలపూడి అనితలతో కలిసి రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ పర్యటన ఘనంగా జరిగింది. అడ్డురోడ్డు జంక్షన్ వద్ద ఎన్డీఏ కూటమి నాయకులు మంత్రులకు,ఎంపీ గార్లకు ఘన స్వాగతం పలికారు.గజమాలలు,పూలమాలలతో నేతలు ఆహ్వానించగా వేలాది మంది మహిళలు అడుగడుగునా పూల వర్షం కురిపించారు.వేల మంది స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని పండుగ వాతావరణంగా మార్చారు.అడ్డరోడ్డులో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంతో ప్రజలు మంత్రులకు,ఎంపీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మంత్రులు,ఎంపీ అడ్డురోడ్డు రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని సందర్శించి అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

### కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం హాస్టల్ ప్రారంభం

=మీూా నిధులతో రూ.3 కోట్ల 44 లక్షల వ్యయంతో నిర్మించిన నక్కపల్లి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం టైప్-4 హాస్టల్ను మంత్రులు,ఎంపీ ప్రారంభించారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు.హాస్టల్లోని గదులను పరిశీలించిన మంత్రులు విద్యార్థులతో కలిసి దింసా నృత్యంలో పాల్గొని,వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

### గ్రామ సచివాలయం ప్రారంభం

వీ+చీ=జు+ూ నిధులు రూ.35 లక్షలతో నిర్మించిన ఉపమాక గ్రామ సచివాలయాన్ని మంత్రులు,ఎంపీ గారు ఘనముగా ప్రారంభించారు.అనంతరం ఉపమాక ఆర్చ్ నుంచి నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో మంత్రులు స్వయంగా బైకులు నడిపారు.ఈ ర్యాలీలో నాయకులు,యువకులు భారీగా పాల్గొన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం లో అనకాపల్లి ఎం.పీ సి.ఎం రమేష్ గారి కీలక ప్రసంగం నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు,ఎంపీ ముఖ్య అతిథులుగా పాల్గొని అర్హులకు రాజముద్రతో కూడిన,క్యూఆర్ కోడ్ ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ సి.ఎం. రమేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాట ఇచ్చింది.అమలు చేసి చూపించిందని,ప్రజలు ప్రభుత్వ పాలనపై అత్యంత సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ను రద్దు చేసి ఇచ్చిన మాటను వెంటనే నిలబెట్టుకున్నామని స్పష్టం చేశారు.లక్షల కోట్ల పెట్టుబడులు మన అనకాపల్లి జిల్లాలో పారిశ్రామిక విప్లవం గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా మన ప్రాంతానికి వచ్చి రెండు లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు.ఇప్పటికే బల్క్ డ్రగ్ పరిశ్రమల పనులు ప్రారంభమయ్యాయని మరియు రూ.1.5 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్ రానుందని తెలిపారు.రెండు లేదా మూడు నెలల్లోనే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఫౌండేషన్ కార్యక్రమానికి ప్రధాని మళ్లీ మన ప్రాంతానికి రానున్నారని వెల్లడించారు.అల్యూమినియం పరిశ్రమలు సహా మరిన్ని భారీ పరిశ్రమలను అనకాపల్లి జిల్లాకు తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని చెప్పారు.అదేవిధంగా అనకాపల్లి నుంచి రాజమండ్రి వరకు అభివృద్ధికి కేబినెట్ ఆమోదం లభించిందని జిల్లాలో మరో రెండు లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశముందని పేర్కొన్నారు.మొత్తం మూడు నుంచి నాలుగు లక్షల కోట్ల పెట్టుబడులతో అనకాపల్లి జిల్లా దేశంలోనే అగ్రగామిగా అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.యువతకు ఉద్యోగాలే లక్ష్యం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక యువతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.పరిశ్రమల ద్వారా నేరుగా పరోక్షంగా వేలాది ఉద్యోగాలు సృష్టించబడతాయని పేర్కొన్నారు.

### భోగాపురం ఎయిర్పోర్ట్పై వాస్తవాలు

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండ్ కావడం చారిత్రాత్మక ఘట్టమని దీనిపై అనవసర రాజకీయ వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమన్నారు.2014ఉ19 మధ్య కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు,అప్పటి కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు గారి చొరవతోనే భోగాపురం ఎయిర్పోర్ట్ సాధ్యమైందని గుర్తు చేశారు.అభివృద్ధిని వక్రీకరించి చెప్పడంలో వైసీపీ నాయకులు కొంచమైనా బాధ్యత చూపాలని హెచ్చరించారు.గూగుల్ రావడానికి భోగాపురం ఎయిర్పోర్ట్ రావడానికి మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి కారణమని చెబుతున్న వైసిపికి నాయకులకు కొంచమైన సిగ్గు ఉందా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు.అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం పర్యటనలో జరిగిన ప్రతి కార్యక్రమం కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంకల్పానికి నిదర్శనమని రానున్న రోజుల్లో అనకాపల్లి జిల్లా దేశానికే అభివృద్ధి మోడల్గా నిలుస్తుందని స్పష్టం చేశారు.కార్యక్రమం లో కూటమి నాయకులు,ప్రభుత్వ అధికారులు,స్థానిక ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## వికసిప్ భారత్ - జి రామ్ జి కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో సుభాని ,

**( రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్ సిహెచ్ రాంబాబు, జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** గ్రామాలలో ఉపాధి హామీ పని దినాలను సకాలంలో కార్మికులకు కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికసిత్ భారత్ - జి రామ్ జి పథకాన్ని ప్రవేశపెట్టేయని ఎంపీడీవో షేక్ మహబూబ్ సభాని అన్నారు. సోమవారం మండలంలోని గూడవల్లి గ్రామపంచాయతీ వద్ద నిర్వహించిన వికసిత్ భారత్ - జి రామ్ జి కార్యక్రమంలో ఆయన పాల్గొని పథకం యొక్క ఉద్దేశం కార్మికులకు కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. అదేవిధంగా చెరుకుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో డిసి చైర్మన్ ఎం ఆర్ పాల్గొన్నారు. సమావేశానికి డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. సమావేశంలో ఎమ్మార్కె మాట్లాడుతూ గ్రామపంచాయతీకి సంబంధించిన స్థిరస్తులను అభివృద్ధి చేయటం ద్వారా గ్రామ పంచాయతీలకు ఆర్థిక వనరులు పుష్కలంగా లభించినట్లు అవుతుందని అన్నారు. చెరువులు కాలువల ద్వారా భూగర్భ నీటి జలాలను పెంపొందించుకోవచ్చు అన్నారు. అంతేగాక వీటి తవ్వకాల ద్వారా కూలీలకు ఉపాధిని కూడా కల్పించవచ్చని ఫలసాయం మొక్కలు నాటడం ద్వారా పంచాయతీకి ఆర్థిక వనరులను సమకూర్చుకోవచ్చు అన్నారు. ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని ప్రజలందరూ అవగాహన కలిగి సద్వినియోగం చేసుకోవడం ద్వారా మాత్రమే గ్రామాలను ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుకోవచ్చు అని ,అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వామ్యులైనప్పుడే అభివృద్ధిని వేగవంతంగా సాధించుకోగలుగుతామని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసన్ సూచించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ దేవరకొండ వాణి, పట్టణ అధ్యక్షుడు సొంటి సుబ్బయ్య ఆయా పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు,పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయుర్వేద వైద్యుడు ఎండి జమాల్ ఖాన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అరుదైన అవార్డు సన్మానం

చింతూరు డివిజన్ రిపోర్టర్ యర్రం కాశి జనవరి 05 (అఖండ భూమి న్యూస్): గవర్నమెంట్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వం తరపున విశాఖపట్నంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో గీతం యూనివర్సిటీలో 17వ ట్రైబల్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం గత నెల డిసెంబర్ 30 తేదీ నుండి ప్రారంభమైది .1/1/2026 సోమవారం ముగిసింది. సంయుక్తంగా ఏర్పాటు చేసిన సభలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జైసి ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ ముఖ్యఅతిథిగా ఆహ్వానించి అరుదైన అవార్డు మెమెంటో అందజేసి శాలువాతో సన్మానించడం జరిగింది. మినిస్ట్రీ ఆఫ్ స్పోర్ట్స్ అఫేర్నెస్ ద్వారా జరిగిన సభలో ఫార్మర్స్ వైస్ ఛాన్సర్ ఆదికవి నన్నయ యూనివర్సిటీ డాక్టర్ ముర్రి ముత్యాల నాయుడు. అండర్ సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సెక్రటరీ రాజకుమార్ డిప్యూటీ డైరెక్టర్ మై భారత్ విశాఖపట్నం మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జి మహేశ్వరరావు చేతులమీదుగా జమాల్ ఖాన్ కు మెమెంటోను అందజేసి శాలువాతో సన్మానించారు. విశాఖపట్నంలో మై భారత్ విశాఖపట్నం పేరుతో ఏర్పాటైన ఈ సభకు చత్తీస్గడ్ జార?ండ్ ఒరిస్సా రాష్ట్రాల నుండి స్పోర్ట్స్ అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మొహమ్మద్ జమాల్ ఖాన్ సభను ఉద్దేశించి మాట్లాడారు. యువకులు దేశానికి వెన్నెముకగా ఉంటారని యువశక్తి దేశానికి దిశ నిర్దేశం గా ఉంటూ బలీయంగా ఉండేటట్లు తోడ్పాటుగా ఉంటుందని అన్నారు. దేశ భవిత దేశ పురోభివృద్ధి, ప్రపంచ దేశాల్లో గుర్తింపు తేవాలన్న యువశక్తి పైనే ఆధారపడి ఉందన్నారు. దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలు గుర్తు చేశారు. ప్రతి ఒక్క యువకుడు శారీరక దారుఢ్యం కలిగి ఉండాలని క్రమశిక్షణ దేశభక్తి




మంచి ఆహారం అలవాట్లు అలవర్చుకోవాలన్నారు. నేడు దేశవ్యాప్తంగా ప్రజలను కలవర పెడుతున్న భయంకర వ్యాధులు వాటి నుండి జాగ్రత్తలు పాటించాలని ఆహార అలవాట్లను ఆరోగ్యానికి మేలు చేకూరేలా చేసుకోవాలని అప్పుడే మంచి ఆరోగ్యంతో పాటు భవిష్యత్తు కూడా సిద్ధిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. నేటి ఆధునిక కాలంలో యువత అన్ని రకాల రంగాలలో రాణిస్తుందని ప్రపంచ దేశాలకు తీసిపోని విధంగా ఎదగాలని మన భారత దేశంలో భారతీయుడుగా పుట్టి దేశ విదేశాల్లో సాంకేతికా రంగంలో దూసుకుపోతున్నారని తెలిపారు...

### విజ్ఞానం వికాసమే భారత దేశ భవితవ్యం..

విజ్ఞానంతో పాటు వికాసమే భారత దేశ సౌభాగ్యత్వానికి భవితవ్యం అని ప్రతి ఒక్కరు గెలుపుని స్ఫూర్తిగా తీసుకొని దేశ భవిష్యత్తును ప్రపంచ దేశాల మూలలకు చాటేలా పాటుపడాలన్నారు. మేధావులు విద్యావంతులు గొప్ప సైంటిస్టులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని యువత దృష్టి తన ఎదుగుదలతో పాటు దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చేలా ఆలోచనలో ఉండాలని ఒక్క ఆలోచన 100 మందిని కదిలించేలా






ఉండాలన్నారు. భారతదేశంలో విద్యావంతులు మేధావులకు కరువు లేదని వారే మనకి ఆదర్శమని వారు చూపిన మార్గంలో నడిచినట్లయితే విజయం సిద్ధిస్తుందన్నారు. అనంతరం పలువురిని శాలువాలు మెమొంటోళ్లు అందించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అండర్ సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జీ మహేశ్వర రావు డిప్యూటీ డైరెక్టర్ మై భారత విశాఖపట్నం మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ సెక్షన్ ఆఫీసర్ నాగేశ్వరరావు స్కూల్ ఆఫ్ జర్నలిజం న్యూఢిల్లీ నుండి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లీజ్ నన్ను క్షమించండి అనసూయ




బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 05 (అఖండ భూమి న్యూస్): సీనియర్ హీరోయిన్ రాశి విషయంలో క్షమాపణలు చెప్పారు అనసూయ భరద్వాజ్. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. మూడేళ్ల క్రితం ఓ షోలో నటి రాశిపై అనసూయ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఆ స్కిట్ లో తనతో డబుల్ మీనింగ్ డైలాగ్ చెప్పించారని తాజాగా ఎక్స్ లో పోస్ట్ చేశారు అనసూయ. ఆ వ్యాఖ్యలు రాయించి, డైరెక్ట్ చేసిన వ్యక్తిని ఆ రోజునే నిలదీయాల్సి ఉండగా అప్పుడు తనకు అంత శక్తి లేక సైలెంట్ గా ఉన్నానని అన్నారు. మనుషులు మారుతారని.. ఆ షో విడిచి పెట్టాక తనలో మార్పును గమనించాలని కోరారు. ఈ మేరకు అనసూయ పోస్టు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది సీనియర్ నటి రాశికి క్షమాపణలు చెప్పారు అనసూయ. ఈమేరకు తన అధికారిక ఎక్స్ ఖాతా వేదికగా పోస్టు పెట్టారు. c డియర్ రాశి గారు.. మీకు నా క్షమాపణలు.. మూడేళ్ల క్రితం నేను చేసిన ఓ షోలో తెలుగు సరిగ్గా రానితనంపై చేసిన స్కిట్ లో మీ పేరును ఉపయోగించి నా నోటి నుంచి డబుల్ మీనింగ్ డైలాగ్ చెప్పించారు. ఇది రాయించి డైరెక్ట్ చేసిన వ్యక్తుల్ని నేను ఆ రోజే నిలదీసి అడిగి ఉండాల్సింది. కానీ నాకు అప్పుడు ఉన్నటువంటి శక్తి సరిపోలేదు. అది పొరపాటే.. ప్లీజ్ నా క్షమాపణలను స్వీకరించండి. వెనక్కు వెళ్లి ఇప్పుడు నేను దాన్ని సరిదిద్దలేను. పీపుల్ చేంజ్ అండ్ ఎవాల్వ్. ఆ షో లో ద్వంద్వార్థపు మాటలని ఖండించడం దగ్గరి నుంచి ఆ షో విడిచి పెట్టడం వరకు నా లోని ఆ మార్పు మీరు గమనించవచ్చు. ఈరోజు మహిళలందరి భద్రత గురించి గట్టిగా మాట్లాడుతున్న నాకు వ్యతిరేకంగా అప్పటి ఆ మాటలు తీసి హేట్ క్యాంపెయిన్ నడిపిస్తున్నారు. నన్ను షేమ్ చేయడానికి చేస్తున్న ఈ కథనాలు మీకు ఎంత ఇబ్బందికరంగా ఉన్నాయో ఊహించగలను. ఆ కార్యక్రమం దర్శక రచయిత నిర్మాతలు మీకు క్షమాపణ చెప్పినా చెప్పకపోయినా నా బాధ్యతగా నా తప్పును అంగీకరిస్తూ మీకు క్షమాపణ చెబుతున్నా..c అంటూ అనసూయ ఎమోషనల్ పోస్టు పెట్టారు. ఈ విషయాన్ని అర్థం చేసుకుని తనకు మద్దతుగా ఉంటారని ఆశిస్తూ ఆమె తన పోస్టులో పేర్కొన్నారు.

# లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు

**శ్రీశైలం జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణార్థం పంచమఠాలలో విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్నిపఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి. కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం,







రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి. కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి



చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది.

# పోలవరం ప్రాజెక్టును పూర్తి త్వరితగతిన చేయాలి




**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ జనవరి 5):** పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ తీసుకున్న నిర్ణయంలో భాగంగా, భారతీయ కిసాన్ సంఘ్ కాకినాడ జిల్లా శాఖ తరపున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి దశాబ్దానికి పైగా జరిగిందన్నారు.మద్యలో తాళ్ళపూడి వద్ద కుడి కాలువ ఎత్తిపోతల పథకం నిర్మాణం చేసి గోదావరి జలాలను కృష్ణా నదికి మళ్లించారన్నారు.పోలవరం ప్రాజెక్టుకు తూర్పు గోదావరి జిల్లా నుండి ఉత్తరాంధ్ర జిల్లాల వరకు ఎడమ కలువగ కూడా నిర్మాణం చేశారు.కానీ ప్రాజెక్ట్ పూర్తి కాక కాలువ తవ్వి నిరుపయోగంగా వదిలేయడం కారణంగా ఆ కాలువలో ప్రతి ఏటా కొంతమంది మనుషులు,మరికొన్ని ప్రాణులు పడి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు.ఈ ప్రాజెక్టుకు రాజకీయ గ్రహణం పట్టి



పీడిస్తోందని, ప్రాజెక్టుకు ఆ గ్రహణం నుండి విముక్తి కల్పించి త్వరగా 2029 నాటికి పూర్తి చేసి ఇంతవరకు ఖర్చు చేసిన వేలాది కోట్ల రూపాయలకు సార్ధకత కలిగించి ,లక్షలాది ఎకరాలకు మెట్ట, మాగాణి భూముల సస్యశ్యామలం చేయడమే కాకుండా, పరిశ్రమల అభివృద్ధికి, జల విద్యుత్ ఉత్పాదనకు ఉపయోగపడేలా చేయవలసినదిగా కోరారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలో కిత్తమూరుపేట వద్ద నిర్మించిన చంద్రబాబు సాగర్ కు కాలువలు నిర్మాణం చేయక నిరుపయోగంగా మారింది.కావున ఈ ప్రాజెక్టుకు కాలువలు నిర్మాణం చేపట్టి ఉపయోగంలోకి తేవాలని కోరుతున్నాము.అలాగే ఇదే మండలంలో ఇ గోకవరం వద్ద ఉన్న మద్యతరహా ప్రాజెక్ట అయిన సుబ్బారెడ్డి సాగర్ క్రింద గల కాలువలు గతంలో వచ్చిన తుఫాన్ లు వరదలు కారణంగా దెబ్బ తినడం జరిగింది. తూములు కూడ సరిగా పని చేయడం లేదు.అక్కడక్కడా అసంపూర్తి పనులు తప్ప శాశ్వత పనులు జరగలేదు.కాబట్టి పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నాము.జిల్లాలో తాళ్ళూరు వద్ద ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకం మూతపడి మూడేళ్లకు పైగా గడుస్తున్న ఇప్పటికీ దాన్ని పునర్మిర్మాణం చేయలేదు.ఈ పరిణామంతో దీని క్రింద ఆయకట్టు ఒక పంట పండుటయే కష్టంగా మారింది.కాబట్టి దీన్ని పునర్మిర్మాణం చేపట్టి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని కోరుతున్నాము.అలాగే జిల్లాలో ఏలేరు ప్రాజెక్టుకు వరదలు వచ్చినప్పుడు ప్రాజెక్ట దిగువన ఉన్న కొన్ని ప్రాంతాల్లో పంటపొలాలు ముంపునకు గురై రైతులు నష్టపోతున్నారు.కావున కాలువలకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కౌలూరి పతిరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్లపు సూర్యనారాయణ, అధ్యక్షుడు రాసంశెట్టి రాజా, కార్యదర్శి ఆకుల హరిబాబు,ఉపాధ్యక్షుడు నీలగిరి చిట్టిబాబు, కోసాధికారి కంపరపు నాగేశ్వరావు, ఆకేటి భద్రరావు, చిక్కాల పద్దరాజు, దాడిశెట్టి శేషగిరి రైతులు పాల్గొన్నారు

## బెస్తల అభివృద్ధికి సంక్షమానికి ప్రాధాన్యం.. రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ ప్రజా వైద్యశాల బెస్త మల్లికార్జున







**డోన్ ప్రతినిధి గణేష్ జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** (విజయవాడ) గతంలో ఎన్నడు లేని విధంగా బెస్తల సంక్షమం అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ బెస్త ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జున తెలిపారు.... ఈ మేరకు గొల్లపూడి లోని బీసీ భవన్ లో సోమవారం నాడు బెస్త ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం ఆంధ్రప్రదేశ్ బీసీ ఈడబ్ల్యూఎస్ శాఖ మాత్యుల శ్రీమతి ఎస్. సబితమ్మ గారి సమక్షంలో ఆంధ్రప్రదేశ్ బెస్త ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గ ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జున గారు పదవి బాధ్యతలు స్వీకరించారు.. అనంతరం బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ గతంలో బెస్త కార్పొరేషన్ ను వైసీపీ పార్టీ చేసిందని అలా నిర్వీర్యం చేసిన బెస్త ఫైనాన్స్ కార్పొరేషన్ ను తిరిగి అన్ని పథకాలతో పునరుద్ధరిస్తామని గతంలో ఎన్నడూ బెస్త ఫైనాన్స్ కార్పొరేషన్ పట్టించుకున్న వారు లేరని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు బెస్తల అభివృద్ధికి సంక్షమానికి దృష్టిలో ఉంచుకొని దేశంలో ఎక్కడా లేనివిధంగ బెస్తల కోసం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఘనత ప్రియతమ నాయకులు చంద్రబాబు నాయుడు గారికి దక్కిందని ఆయన కొనియాడారు రాష్ట్రంలోని బెస్తల సంక్షమానికి అంకితభావంతో పని చేస్తానని ఆయన తెలిపారు.. రాష్ట్రంలో బెస్తల అభివృద్ధికి సంక్షమానికి వేసేందుకే రాష్ట్రంలో బెస్త ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని బెస్తల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూత ఇవ్వడం జరుగుతుందని అన్నారు.. బెస్త ఫైనాన్స్ కార్పొరేషన్ కు రాష్ట్రంలోని మత్స్య శాఖ కూడ చేయూతనిస్తుందని ఆయన తెలిపారు..

## ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక నిఘా

**జి.మాడుగుల, జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించిన సహాయ గిరిజన సంక్షమ అధికారి నాగ శిరీష బంధవీధి ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. తనిఖీల్లో 19 మంది విద్యార్థినుల్లో రక్తంలో హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. వారిని వెంటనే పాడేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పాఠశాలల్లో మెనూ ప్రకారం భోజనాలు, పోషకాహారం సక్రమంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

## ఉపాధ్యాయనిలకు ఆదర్శం సావిత్రిబాయి పూలే,ఏజిపి మరియు ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ విద్యా ప్రసన్న

**ఆలమూరు, జనవరి 5(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చెముడులంక జెడ్పీ హై స్కూల్ నందు ఆలమూరు మండల యుటిఎఫ్ సంఘం ఆధ్వర్యంలో భారతదేశ మొట్టమొదటి అబశ్రీశ్రీ ఉపాధ్యాయురాలు అయిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండలం ఎంఈఓ 2 ఎస్. రాజు ముఖ్యఅతిథిగా, విశిష్ట అతిథిగా బూసి విద్యా ప్రసన్న హాజరైనారు మరియు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శివరామకుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి బూసి విద్యా ప్రసన్న మాట్లాడుతూ ఈనాటి మహిళా ఉపాధ్యాయునిలకు సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శమని మరియు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని నేటి తరం ఉపాధ్యాయులు పనిచేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలమూరు మండల స్థాయి ఉత్తమ మహిళ ఉపాధ్యాయురాలిగా చెముడులంక హై స్కూల్ నుంచి సీనియర్ ఉపాధ్యాయురాలు అయినటువంటి అవసరాల శేషు లక్ష్మకాంతం మరియు ప్రాథమిక పాఠశాల నుండి జీ.వాణి ని ఈ సందర్భంగా సత్కరించడం అయింది.




## జాతీయ రహదారి భద్రతా మహోత్సవంలో భాగంగా గోకవరంలో అవగాహన ర్యాలీ




**గోకవరం, జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం లో జాతీయ రహదారి భద్రతా మహోత్సవంలో భాగంగా సోమవారం గోకవరం మండలంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్త్ జోన్ డీఎస్పీ వై. శ్రీకాంత్, కోరుకొండ సీఐ, ఎస్సైలు పాల్గొని వాహనదారులకు రహదారిపై ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కోరుకొండ మండలం నుంచి ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ ప్రధాన రహదారి మీదుగా గోకవరం స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా వాహనదారులు, గ్రామ ప్రజలకు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలను ఎలా నివారించవచ్చో, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యత ఏమిటో పోలీస్ అధికారులు వివరించారు. వేగ నియంత్రణ, సురక్షిత దూరం పాటించడం, మద్యం సేవించి వాహనం నడపరాదని వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నార్త్ జోన్ డీఎస్పీ వై. శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ, రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంచడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, హెల్మెట్, సీట్‌బెల్ట్‌ల వినియోగంతో తమ ప్రాణాలను కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో చురుకుగా పాల్గొన్నారు.

## పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించేందుకు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ







**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తోంది. ఈ ఏడాది సంక్రాంతి వేడుకలను జగ్గంపేట నియోజకవర్గం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అధికారులతో రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంబరాలు జనవరి 12వ తేదీ సోమవారం స్థానిక సెంటర్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించడానికి నిశ్చయించారు. ఈ వేడుకలలో తెలుగుతనం ఉట్టిపడేలా సంక్రాంతి ముగ్గులు గొబ్బెమ్మలు, భోగిమంట, హరిదాసులు, గంగిరెద్దు, బుడబుక్కలాట, తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సంక్రాంతి సంబంధించిన పిండి వంటలు కూడా ఇక్కడ ప్రదర్శింపబడతాయని ఎమ్మెల్యే నెహ్రూ తెలియజేశారు. ఈ మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కే శ్రీనివాస్, ఎస్సై రఘునాథరావు, నాలుగు మండలాల ఎంపీడీవోలు, ఏపీవోలు, స్వర్ణాంధ్ర టీం సభ్యులు, ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# పల్లె పండగను ప్రారంభించిన ఎంపీడీవో

ఎస్ఎస్ శ్రీనివాసరావు




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల మర్రిపాలెం గ్రామంలో సోమవారం పల్లె పండగ కార్యక్రమాన్ని నాతవరం మండలం ఎంపీడీవో ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా గత కొన్ని నెలలుగా ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బందితో పరిశుభ్రత చేస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతూ డిసెంబర్ 26 నుంచి 2026 జనవరి 4వ తేదీ వరకు ప్రతి గ్రామంలో చెత్తను పూడ్చి గ్రామ అభివృద్ధికి పాటుపడినటువంటి దిశలో ముందుకు నడిపించినటువంటి కార్యక్రమం ఈరోజు పల్లె పండగను ప్రతి గ్రామంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి రాజన్న వీర సూరి చంద్ర తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ నాతోరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షలు వెంకటరమణ వివిధ శాఖల అధికారులు మహిళలు రైతులు

# స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ గ్రామల సురక్ష ఉపాధి పై అవగాహన




**పుల్లల చెరువు జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయంల నందు సోమవారం స్వచ్ఛ సంక్రాంతి – స్వచ్ఛ గ్రామం జల సురక్ష ఉపాధి హామీ చట్టం– పై ప్రత్యేక గ్రామసభ లు సర్పంచ్ అధ్యక్షతన జరపడం జరిగినది , ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీయుత మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారు వీ. మరియదాస్ , పాల్గొనినారు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు మరియు నాయకులు పాల్గొన్నారు.గ్రామ సభలో చర్చించిన అంశాలు :మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారు మాట్లాడుతూ.... గ్రామాన్ని ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత మరియు ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు ప్రతి కుటుంబం కనీసం ఒక్క మొక్కనైనా నాటాలి అని మరియు తాగునీటిని వృధా చేయకూడదు అని ఇది ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేయడం జరిగింది .వికసిత్ భారత్ గ్యారెంటీ రోజ్గార్ ఆజీవికా మిషన్ లో భాగంగా ఉపాధి హామీ పథకంలోని పని రోజులను 100 నుంచి 125 రోజులకి పెంచడం జరిగినది తద్వారా ప్రతి కుటుంబానికి ఉద్యోగ అవకాశాలు స్వయం ఉపాధి స్థిర ఆదాయం కల్పించి 2047 నాటికి భారత్ ను వికసిత దేశంగా తీర్చిదిద్దడం దీని యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ఇందులో భాగంగా యువతకు నైపుణ్య అభివృద్ధి కోసం శిక్షణ ,ప్రైవేట్ –ప్రభుత్వ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి అని తెలియజేశారు . గ్రామాన్ని ఆరోగ్యవంతమైన మరియు పచ్చని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే ఈ గ్రామ సభ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలియజేశారు.

# కోరుప్రోలు ఆదినారాయణ కుటుంబాన్ని పరామర్శించిన మురళిరాజు



**ప్రత్తిపాడు జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం బావురువక గ్రామంలో కోరుప్రోలు ఆదినారాయణ ఇటీవల కాలంలో అకాల మరణం చెందినారు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి చిత్రపటానికి పువ్వులతో నివాళు లర్పించి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి ఆ నిరుపేద కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈకార్యక్రమంలో పత్తిపాడు మండలం ఉపాధ్యక్షలు కిల్లాడి బాబ్జి కోన బాబ్జి జువ్వల దొరబాబు గోనగాని రామకృష్ణ ,నానిపల్లి వెంకన్న నానిపల్లి నాని కోరుప్రోలు బాబ్జి ,రవి కోరుప్రోలు వారి కుటుంబ సభ్యులు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైల దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు







**(శ్రీశైలం జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా జి. రేవతి మరియు వారి బృందం, వినుకొండ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది.ఈ కార్యక్రమములో మూషికవాహన, శివతాండవం, శివ శివ శంకరా, అయిగిరినందిని తదితర గీతాలకు వైష్ణవి, అశ్వితా, రాజు, మోక్షత, మనస్విని, సుభాషిణి, హేమవర్షిణి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# జీ రామ్ జీ పథకంతో ఉపాధికి గ్యారంటీ

ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వెలుగుల నాని

ప్రత్తిపాడులో స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభ




**ప్రత్తిపాడు, జనవరి 05 (అఖండ భూమి న్యూస్):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొత్త రూపును తీసుకువచ్చి నేటి పరిస్థితులకు అనుగుణంగా అందరికీ మేలు కలిగే విధంగా వికసిత్ భారత్ జిరామ్ జీ పథకంగా రూపుదిద్దుకుందని టీడీపీ నాయకుడు,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వెలుగుల నాని అన్నారు. సోమవారం ప్రత్తిపాడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఎంపీడీవో ఎంవిఆర్ కుమార్ బాబు ఆధ్వర్యంలో స్వచ్ఛ సంక్రాంతి, జీ రామ్ జీ పథకంపై గ్రామ సభ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ గుడాల విజయలక్ష్మి వెంకటరత్నం అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో వెలుగుల నాని మాట్లాడుతూ ఉపాధికి మరింత గ్యారంటీ రాబోతోందని 125 రోజుల ఉపాధి హామీ తో పాటు నీటి భద్రత రైతాంగానికి మేలు చేసేవిధంగా వికసిత్ భారత్ జీరామ్ జీ ఉండబోతుందని అన్నారు. గతంలో 100 రోజులు ఉన్న పనిదినాల సంఖ్య నేడు 125 రోజులకు పెరగడం వ్యవసాయ పనులకు ఆటంకం లేకుండా 60 రోజులు వ్యవసాయ పనుల సమయంలో విరామం ఉంటుందన్నారు. మిగిలిన రోజుల్లో 125 రోజులు ఉపాధిహామీ గ్యారంటీ లభించడం పేదప్రజలకు మేలు చేసేవిధంగా ఉంటుందన్నారు. జీవనోపాధి పెంచడం కూడా ఈ పథకంలో భాగమన్నారు.పంచాయతీ అభివృద్ధి అధికారి జ్యోతుల పద్మరాజు మాట్లాడుతూ పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.అనంతరం పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సొసైటీ డైరెక్టర్ మదినే వెంకన్న దొర, పత్రి రమణ, ముత్యాల రాంబాబు, లాజర్ తదితరులు పాల్గొన్నారు

# చలికాలంలో మీ ఇమ్యూనిటీ పవర్‌ను ఇలా పెంచుకోండి ఇంట్లోనే చ్యవన్ ప్రాశ్‌ను ఇలా తయారు చేయండి



చిన్నతనంలో చాలా మంది చ్యవన్‌ప్రాశ్ లేహ్యాన్ని తినే ఉంటారు. ఈ రోజుల్లో చాలా మంది దీన్ని తినడం లేదు కానీ ఇమ్యూనిటీని పెంచడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. మార్కెట్‌లో మనకు పలు రకాల కంపెనీలకు చెందిన చ్యవన్ ప్రాశ్‌లు అందుబాటులో ఉన్నాయి. అయితే మార్కెట్‌లో ఉన్న చ్యవన్ ప్రాశ్‌లు వద్దనుకుంటే మీరు ఇంట్లోనే సులభంగా దీన్ని తయారు చేసుకోవచ్చు. ఇందులో అనేక రకాల ఆయుర్వేద మూలికలు కలుస్తాయి. దీన్ని రోజూ తింటే శరీర రోగ నిరోధక శక్తి పెరగడంతోపాటు అనేక లాభాలు కలుగుతాయి. ఇక చ్యవన్ ప్రాశ్ లేహ్యాన్ని ఎలా తయారు చేయాలి, దీని తయారీకి కావల్సిన పదార్థాలు ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

చ్యవన్ ప్రాశ్ ప్రధాన ఉద్దేశం ఇదే..

అనేక రకల ఆయుర్వేద మూలికలను వేసి తయారు చేసే చ్యవన్ ప్రాశ్ అనేక బ్యాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. చ్యవన్ అంటే ఒక ముని పేరు. ప్రాశ్ అంటే ప్రత్యేకమైన ఆహారం అని అర్థం. చ్యవన్ అనే ముని దీన్ని తయారు చేసినందున దీనికి చ్యవన్ ప్రాశ్ అనే పేరు వచ్చింది. చ్యవన్ ప్రాశ్‌ను చలికాలంలో కచ్చితంగా తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో అనేక ఆరోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు చ్యవన్ ప్రాశ్‌ను ఎవరైనా సరే తినవచ్చు. చ్యవన్ ప్రాశ్ ప్రధాన ఉద్దేశం రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేయడమే. దీంతో శరీర సహజసిద్ధమైన శక్తి ఉత్తేజితం అవుతుంది. శరీరం ఎర్ర రక్త, తెల్ల రక్త కణాలను మరింత సమర్థవంతంగా ఉత్పత్తి చేసుకుంటుంది. అలాగే చ్యవన్ ప్రాశ్‌ను తినడం వల్ల గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే శ్లేష్మం పోతుంది. దీంతో శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. కనుక చలికాలంలో చ్యవన్ ప్రాశ్‌ను తప్పనిసరిగా తినాల్సి ఉంటుంది.

కావల్సిన పదార్థాలు..

చ్యవన్ ప్రాశ్ లేహ్యం తయారీకి గాను కంపెనీలు పొటాషియం సార్బేట్‌ను ఉపయోగిస్తాయి. ఇది ఒక ప్రిజర్వేటివ్. కానీ మనం ఇంట్లో తయారు చేసే చ్యవన్‌ప్రాశ్‌కు ఇది అవసరం లేదు. మనకు కావల్సినప్పుడు చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసుకుని వాడవచ్చు. చ్యవన్ ప్రాశ్ తయారీకి గాను తురమిన బెల్లం వాడాల్సి ఉంటుంది. అలాగే తేనె, ఇతర ఆయుర్వేద మూలికలు కూడా ఇందుకు అవసరం అవుతాయి. చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసేందుకు ఉసిరికాయలు 750 గ్రాములు, చక్కెర 750 గ్రాములు, తేనె 85 గ్రాములు, వెన్న పావు కిలో, నువ్వుల నూనె 75 ఎంఎల్, యాలకులు 25 గ్రాములు, త్రిఫల చూర్ణం 12 గ్రాములు, గుడుచి సత్వ 12 గ్రాములు, వంశలోచన్ 12 గ్రాములు, చందనం 10 గ్రాములు, పిప్పళ్లు 10 గ్రాములు, అల్లం (పొడి) 10 గ్రాములు, దశమూలం 5 గ్రాములు, బిర్యానీ ఆకులు 5 గ్రాములు, జాజికాయ 5 గ్రాములు, లవంగాలు 5 గ్రాములు, చైనీస్ దాల్చిన చెక్క 5 గ్రాములు, మిరియాలు 5 గ్రాములు, ప్రవాల భస్మం 2.5 గ్రాములు, మృగశృగ భస్మం 2.5 గ్రాములు, నాగకేసరం 2.5 గ్రాములు కావల్సి ఉంటుంది.

ఎలా తయారు చేయాలి..?

అన్ని పదార్థాలకు చెందిన పొడులను కలిపి ఒక గాజు పాత్రలో వేసి పక్కన పెట్టాలి. ఉసిరికాయలను బాగా కడిగి పొడిగా అయ్యే వరకు ఉంచాలి. ఉసిరికాయల్లోంచి గింజలను తీసేయాలి. ఉసిరికాయలను కుక్కర్‌లో వేసి 2 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. తరువాత వాటిని పేస్ట్‌లా చేసి పక్కన పెట్టాలి. అనంతరం నాన్‌స్టిక్ పాన్ తీసుకుని అందులో వెన్న, నూనె, చక్కెర వేయాలి. అందులో ముందు సిద్ధం చేసుకున్న ఉసిరికాయ పేస్ట్‌ను వేసి బాగా కలపాలి. తరువాత స్టవ్‌ను చిన్న మంటపై పెట్టి ఉడికించాలి. దీంతో అందులో ఉన్న తేమ అంతా బయటకు పోతుంది. తరువాత ముందుగా సిద్ధం చేసి పెట్టుకున్న పొడులను వేసి బాగా కలపాలి. తరువాత స్టవ్ ఆఫ్ చేసి మిశ్రమం బాగా చల్లగా అయ్యే వరకు ఉంచాలి. అనంతరం ఆర్గానిక్ తేనె వేసి బాగా కలపాలి. తరువాత ఈ మిశ్రమాన్ని పొడిగా ఉండే గ్లాస్ బాటిల్‌లోకి తీసుకోవాలి. దీంతో చ్యవన్ ప్రాశ్ రెడీ అయినట్లే. దీన్ని మీరు కావల్సినప్పుడు తినవచ్చు. పెద్దలు దీన్ని రోజుకు ఒక టీస్పూన్ తినవచ్చు. పిల్లలకు అర టీస్పూన్ నుంచి పావు టీస్పూన్ సరిపోతుంది. ఎక్కువగా తింటే వేడి చేస్తుంది. ఇక చ్యవన్ ప్రాశ్‌ను తినడం వల్ల శరీరంలో వేడి పుడుతుంది కనుక దీన్ని కేవలం చలికాలంలోనే తినాలి. ఎండాకాలంలో తినకూడదు. ఇలా ఇంట్లోనే మీరు చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసి వాడవచ్చు.

# నంద్యాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి ఎన్ఎండి ఫరూక్



పట్టణంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన రాష్ట్ర మంత్రి ఫరూక్



**అఖండ భూమి న్యూస్:** నంద్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మైనారిటీ సంక్షమ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం నాడు నంద్యాల పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించిన ఆయన, సుమారు లక్షలాది రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు భూమి పూజలు నిర్వహించారు.

**అభివృద్ధి పనుల వివరాలు:** మల్దర్ పేట: ఇక్కడ ఉన్న లేడీస్ కమ్యూనిటీ టాయిలెట్స్ వద్ద మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు గాను నూతనంగా నిర్మించనున్న ఆర్.సీసీ అవుట్‌ఫాల్ డ్రెయిన్ పనులకు మంత్రి ఫరూక్ భూమి పూజ చేశారు.

**పద్మావతి నగర్ (13వ వార్డు):** పట్టణ సుందరీకరణలో భాగంగా అలైన్ సోలి నుంచి పద్మావతి నగర్ ఆర్చ్ వరకు నూతనంగా నిర్మించనున్న డివైడర్ పనులకు శ్రీకారం చుట్టారు.

నందమూరి నగర్ (37వ వార్డు): ఈ ప్రాంతంలో పారిశుద్ధ్య మెరుగుదల కోసం కొత్తగా నిర్మించనున్న సీసీ డ్రెయిన్స్ (సిమెంట్ కాలువలు) నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. పనుల్లో నాణ్యత పాటించాలని, నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న మరియు వార్డు ఇన్చార్జిలు, వార్డు ముఖ్య నాయకులు, క్లస్టర్లు, బూతు ఇన్చార్జిలు, స్థానిక మున్సిపల్ అధికారులు మరియు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మన వంటింట్లో ఉండే ఈ పదార్థాలతోనే కొలెస్ట్రాల్‌ను కడిగేసినట్లు క్లీన్ చేసుకోవచ్చు



రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ ఎక్కువగా ఉంటే గుండెకు ఎంతో కీడు చేస్తాయి. మనం తినే ఆహారాల వల్లే చాలా వరకు రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ పేరుకుపోతుంటాయి. ముఖ్యంగా ప్రాసెస్ చేయబడిన ఆహారాలు, నూనె పదార్థాలు, జంక్ ఫుడ్స్, శాచురేటెడ్ కొవ్వులను అధికంగా తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ పేరుకుపోయి దాంతో గుండె జబ్బులు వస్తాయి. ముఖ్యంగా హార్ట్ ఎటాక్ బారిన పడతారు. అలాగే ఫైబర్ తక్కువగా తిన్నా కూడా కొలెస్ట్రాల్ లెవల్స్ పెరిగిపోతాయి. అయితే కొన్ని రకాల ఆహారాలను రోజువారి దినచర్యలో భాగంగా తీసుకుంటే అధిక కొలెస్ట్రాల్ సమస్య నుంచి బయట పడవచ్చు. పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల అవి గుండెకు ఎంతో మేలు చేస్తాయి. దీంతోపాటు ఇతర ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

**వెల్లుల్లి**

మనం ఆహారంలో భాగంగా వెల్లుల్లిని అప్పుడప్పుడు తింటుంటాం. అయితే శరీరంలోని కొలెస్ట్రాల్, ట్రై గ్లిజరైడ్ లెవల్స్‌ను తగ్గించడంలో వెల్లుల్లి ఎంతగానో ఉపయోగపడుతుంది. వెల్లుల్లిని రోజూ ఉదయం పరగడుపునే 2 రెబ్బలను తింటుంటే కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం వెల్లుల్లి మన శరీరంలో ఎల్‌డీఎల్ అంటే చెడు కొలెస్ట్రాల్‌ను, ట్రై గ్లిజరైడ్స్‌ను తగ్గించగలదు. కనుక దీన్ని ఆహారంలో భాగం చేసుకోవాలి. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తుంది. ఆయుర్వేద ప్రకారం వెల్లుల్లి మన శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయి. కనుక రోజూ పరగడుపునే 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను తినడం అలవాటు చేసుకోవాలని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

**అల్లం**

మనం తరచూ అల్లాన్ని కూడా వంటల్లో ఉపయోగిస్తుంటాం. దీన్ని పలు రకాల కూరలు, సూప్స్‌తోపాటు టీలోనూ వేస్తుంటాం. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అల్లం గుండె సంబంధిత వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం అల్లం శరీరంలోని ఎల్‌డీఎల్‌ను తగ్గిస్తుంది. ఓవరాల్‌గా లిపిడ్ ప్రొఫైల్స్‌ను మెరుగు పరుస్తుంది. కరెంట్ ఫార్మాసూటికల్ డిజైన్ అనే జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం రోజూ అల్లాన్ని ఏదో ఒక విధంగా తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

**పసుపు..**

పసుపును కూడా మనం వంటల్లో ఉపయోగిస్తుంటాం. ఇది కూడా కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించగలదు. పసుపులో ఉండే కర్క్యుమిన్ అనే సమ్మేళనం మనకు ఎంతో మేలు చేస్తుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల పసుపును తింటే గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇది కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది. రోజూ రాత్రి పాలలో పసుపు కలుపుకుని తాగితే ఎంతో మేలు జరుగుతుంది. అలాగే శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్‌ను కరిగించడంలో మెంతులు కూడా ఎంతో పనిచేస్తాయి. మెంతులను రాత్రి నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం తింటే మేలు జరుగుతుంది. అదేవిధంగా దాల్చినచెక్క నీళ్లను తాగుతున్నా కూడా కొలెస్ట్రాల్ లెవల్స్ ను తగ్గించుకోవచ్చు. దీంతో గుండె సైతం ఆరోగ్యంగా ఉంటుంది.